
RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక





ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 08, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, గురువారం - 09 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-

## పరారీలో ఖేడా : హైదరాబాద్‌లో పవన్ ఇంటి వద్ద బారికేడ్లతో భద్రత



2లో

హైదరాబాద్‌లోని పవన్ ఖేడా నివాసం వద్ద భద్రత సీఎం హిమంత బిశ్వ శర్మపై ఆరోపణల కేసులో దర్యాప్తు ఢిల్లీలోనూ సోదాలు చేపట్టిన అస్సాం పోలీసులు

## స్టాలిన్‌కు అధికారం ఉంటే.. నా సభ జరిగేది కాదు



2లో

తిరునల్వేలి: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. తిరునల్వేలిలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో టీవీకే చీఫ్ విజయ్ పాల్గొన్నారు. అధికార డీఎంకేపై విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌కు 'పూర్తి అధికారాలు' ఉంటే తిరునల్వేలిలో ఈ సభ జరిగి ఉండేది కాదని అన్నారు. 'సీఎం ఏదో రకమైన అడ్డంకులు సృష్టించి మేము ఇక్కడకు రాకుండా నిరోధించే వారు. కానీ, ఇప్పుడున్నది ఆపద్ధర్మ ప్రభుత్వం.

## ఇరాన్ ఒప్పందం ఉల్లంఘిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి



2లో

### : జేడీ వాన్స్ హెచ్చరిక

న్యూఢిల్లీ: అమెరికా, ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతల తర్వాత కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం గంటల వ్యవధిలోనే ఒత్తిడికి గురవుతోందని అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది చాలా 'బలహీనమైన ఒప్పందం' అని, టెహ్రాన్‌లోని అంతర్గత విభేదాల కారణంగా ఇది ఏ క్షణంలోనైనా విఫలం కావచ్చని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## కేంద్ర జల సంఘానికి ఘాటుగా లేఖ రాసిన తెలంగాణ

- మీ మినట్స్‌తో మాకు తీవ్ర నష్టం
- జల వివాదాల కమిటీ సమావేశ మినట్స్‌ను రికార్డు చేసి పంపిన సీడబ్ల్యూసీ
- మినట్స్‌లోని 8 (1), (2) పేరాలు మినహా మిగిలిన అంశాలను అంగీకరించమన్న తెలంగాణ
- అవాస్తవాలను సరిచేయాలని సీడబ్ల్యూసీని కోరిన రాష్ట్రం
- టెలిమెట్రీ కేంద్రాలపై కృష్ణాబోర్డు తీరును సైతం తప్పుబట్టిన రాష్ట్రం
- తెలంగాణ లేఖపై ఏపీ అభిప్రాయం కోరిన సీడబ్ల్యూసీ




2

హైదరాబాద్: ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారానికి కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) చైర్మన్ అధ్యక్షతన ఇరు రాష్ట్రాల అధికారులతో కేంద్రం ఏర్పాటు చేసిన కమిటీ గత జనవరి 30న ఢిల్లీలో తొలిసారిగా సమావేశమై చర్చించిన అంశాలతో సీడబ్ల్యూసీ రూపొందించిన మినట్స్‌లో అవాస్తవాలు, సత్యదూరమైన అంశాలున్నాయని తెలంగాణ ఆగ్రహం వ్యక్తం

## రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోంది: కవిత

- ★ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోంది: కవిత
- ★ కొత్త నెత్తురు, కొత్త రాజకీయాలను ఈ గడ్డకు పరిచయం చేస్తా
- ★ రాష్ట్రంలో అధికార పక్షం కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రజల సమస్యలను ఎందుకు పట్టించుకోవటం లేదు



2లో

హైదరాబాద్, : దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చిన సరే కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేస్తే ఫోన్‌లో మాట్లాడేటప్పుడు కూడా రేవంత్‌రెడ్డి నిలబడే మాట్లాడుతున్నారని.. లేదంటే తన కుర్చీకి ఎక్కడ ఎసరు వస్తుందోనని భయపడుతున్నారని సెటైర్లు గుప్పించారు. తెలంగాణ జాగృతిలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు చేరారు. కండువా కప్పి జాగృతిలోకి కవిత ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. రాసి పెట్టుకోండి.. తెలంగాణ భవిష్యత్, చరిత్రను మార్చే రోజు ఏప్రిల్ 25 అవుతోందని కవిత ఉద్ఘాటించారు. కొత్త నెత్తురు, కొత్త రాజకీయాలను ఈ గడ్డకు పరిచయం చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం, పోరాడుతాం, పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు. పప్పన్నం తింటాం, ప్రజల మధ్యలో ఉంటామని.. వారితోనే కలిసి పనిచేస్తామని మాటిచ్చారు. సామాన్యులతో, సామాన్యుల కోసం, సామాన్యులే ఉండేలా రాజకీయం తెస్తామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికార పక్షం కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రజల సమస్యలను ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ప్రజల సమస్యల గురించి ప్రశ్నించేదెవరు అంటే ప్రతినోట జాగృతియే అనే మాట వస్తోందని చెప్పారు. ప్రజల సమస్యల గురించి కాంగ్రెస్ హై కమాండ్‌ని పైసలు అడిగితే నో రాహుల్ జీ అని రేవంత్‌రెడ్డికి సమాధానం చెబుతున్నారని అన్నారు. కానీ కేరళ ఎన్నికల కోసం ఎంత ఖర్చయినా పెడుతున్నారని విమర్శించారు. అప్పర్ తుంగభద్రకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇస్తే రేవంత్‌రెడ్డి ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. జాతీయ హోదా కారణంగా తుంగభద్రకు నీళ్లు రాక నష్టపోయేది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాయేనని.. కానీ ఈ విషయంలో రేవంత్‌రెడ్డి ఎందుకు మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని నిలదీశారు. అటు కాంగ్రెస్‌ను, ఇటు బీజేపీని మెయింటెయిన్ చేస్తూ ప్రజలను మాత్రం మోసం చేస్తున్నారని ఆగ్రహించారు. తెలంగాణ జాగృతి తరఫున వచ్చే పార్టీ.. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని భరోసా కల్పించారు. అంతర్జాతీయ స్థాయిలో నిపుణులతో సమావేశమై ప్రజల కోసం అద్భుతమైన అజెండా రూపొందిస్తున్నానని చెప్పుకొచ్చారు. కొత్త తరహా రాజకీయాలు, ప్రజల కోసం మంచి చేసే రాజకీయాలు ఎలా ఉంటాయో చూపిస్తామని కవిత పేర్కొన్నారు.

## ఖరీఫ్ సీజన్‌లో న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,534 కోట్లు.. కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం

కేంద్ర క్యాబినెట్ సమావేశంలో 5 కీలక నిర్ణయాలు

జైపూర్ మెట్రో ఫేజ్-2కు కేంద్ర క్యాబినెట్ తాజాగా ఆమోదం



2

## కాళేశ్వరం కమిషన్‌పై తెలంగాణ హైకోర్టు తీర్పు వాయిదా



2

## నాదర్‌గూల్ భూముల వ్యవహారంపై హరీశ్ రావుకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కౌంటర్



2లో

హరీశ్ రావు చెబుతోన్న భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభమయ్యాయి

నాటి కేసీఆర్ ప్రభుత్వం కనీసం కౌంటర్ దాఖలు చేయలేదని ఆరోపించారు

## తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన..




2లో

హైదరాబాద్/అమరావతి,: తెలుగు రాష్ట్రాల్లోని వాతావరణ పరిస్థితులపై కీలక అప్‌డేట్ వచ్చింది. రెండు రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములు, మెరుపులతోపాటు ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఛత్తీస్‌గఢ్‌లో ఉన్న ఉపరితల ఆవర్తనం నుంచి తెలంగాణ, రాయలసీమతోపాటు తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు

# నా పాదయాత్రలో బాబుకి రోజుకో సినిమా

## మావిగన్‌పై మరోసారి వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు

- చంద్రబాబు తెచ్చిన అప్పులన్నీ ఎవరి జేబుల్లోకి పోయాయి?
- వచ్చే ఏడాది నా పాదయాత్ర ప్రారంభం
- పాదయాత్రలో ప్రజలతో మమేకం అవుతాను
- మావిగన్ ప్రతిపాదనపై మరోసారి కీలక వ్యాఖ్యలు
- ఎప్పటిలాగే చంద్రబాబు తెచ్చిన ఎన్నికల మేనిఫెస్టో చెత్త బుట్టలోకి వెళ్లిపోయింది
- చంద్రబాబు తెచ్చిన అప్పులన్నీ ఎవరి జేబుల్లోకి పోయాయి?



2లో

తాడేపల్లి: దోచుకో.. పంచుకో.. తినుకో.. అనే కాన్సెప్ట్‌తోనే రాష్ట్రంలో చంద్రబాబు పాలన కొనసాగుతోందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం తాడేపల్లిగూడెం నియోజకవర్గ పార్టీ కేడర్‌తో జరిగిన భేటీలో ఆయన కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. వచ్చే ఏడాది నా పాదయాత్ర ఉంటుంది. పాదయాత్రలో ప్రజలతో మమేకం అవుతాను. నా పాదయాత్ర ప్రారంభమైన తర్వాత వైఎస్సార్‌సీపీ శ్రేణులు చంద్రబాబుకు ప్రతిరోజూ సినిమా చూపించడం ఖాయం అని వైఎస్ జగన్ అన్నారు. ఎప్పటిలాగే చంద్రబాబు తెచ్చిన ఎన్నికల మేనిఫెస్టో చెత్త బుట్టలోకి వెళ్లిపోయింది. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ మోసాలుగా తేలిపోయాయి. మన ప్రభుత్వంలో తీసుకొచ్చిన పథకాలన్నీ చంద్రబాబు రద్దు చేశారు

## రోడ్ల నిర్మాణంతోనే జాతి నిర్మాణం, ఆర్థిక ప్రగతి




2లో

- జాతీయ, రాష్ట్ర రహదారుల నిర్మాణం జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం

అమరావతి: రాష్ట్రంలో కేవలం ప్రయాణ సౌకర్యాల కోసమే కాకుండా, విస్తృతమైన ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చేలా జాతీయ, రాష్ట్ర రహదారుల నిర్మాణం జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని పోర్టులను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానించేలా పటిష్ఠమైన కనెక్టివిటీ వ్యవస్థను నిర్మించాలని దిశానిర్దేశం చేశారు. సచివాలయంలో రహదారులు-భవనాలు, రవాణా, జాతీయ రహదారి ప్రాజెక్టులపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రహదారుల నిర్వహణ, గుంతలు లేని రోడ్లు, ఈవీ బస్సుల వినియోగం, పోర్టు కారిడార్ల అభివృద్ధి వంటి కీలక అంశాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

వివిధ నగరాలకు ఔటర్ కారిడార్లు

రాష్ట్రంలోని ప్రధాన నగరాలైన రాజమండ్రి, కాకినాడ, తిరుపతి, కర్నూలు, నెల్లూరు వంటి ప్రాంతాల్లో ఔటర్ కారిడార్ మోడల్స్‌ను అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించారు. నగరాలకు రింగ్ రోడ్లు నిర్మించడం వల్ల ఆయా ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు విస్తృతం అవుతాయని, ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. పొరుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రధాన నగరాలను ఏపీతో అనుసంధానించేలా రహదారుల నిర్మాణం జరగాలని స్పష్టం చేశారు.

## మావిగన్ పంచ్‌తో రాధాకృష్ణకు భయం పట్టుకుంది



2లో

### అమరావతి పేరుతో దోపిడి ఆపాలి వైఎస్ జగన్ నుంచి మావిగన్ ప్రతిపాదన రాగానే మీకు భయం పట్టుకుందా?'

కృష్ణా: ఏబీఎన్ రాధాకృష్ణ అభ్యంతరకర వ్యాఖ్యలపై ఏపీవ్యాప్తంగాఆందోళనకార్యక్రమాలు కొనసాగుతున్నాయి. పోలీసు యంత్రాంగం అడ్డుకునే ప్రయత్నాలు కొనసాగుతున్నప్పటికీ.. వైఎస్సార్‌సీపీ శ్రేణులు మాత్రం నిరసనలు కొనసాగిస్తున్నాయి. ఈ క్రమంలో బుధవారం ముస్తాబాద్‌లోని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్ద జరిగిన నిరసనల్లో మాజీ మంత్రి పేర్ని నాని పాల్గొని మాట్లాడారు. "రాధాకృష్ణ బరితెగించాడు. కాంట్రాక్టర్లకు బిల్లులు ఇప్పించి డబ్బులు దండుకుంటున్నాడు. నీది(రాధాకృష్ణను ఉద్దేశించి..) దమ్మున్న చానెల్ అయితే వాస్తవాలు ఒప్పుకో.

## స్టాలిన్‌కు అధికారం ఉంటే.. నా సభ జరిగేది కాదు

మొదటి పేజీ తరువాయి

కానీ, ఇప్పుడున్నది ఆపద్ధర్మ ప్రభుత్వం. ఆయన ఎలాంటి అధికారులు లేని సీఎం’ అని విజయ్ అన్నారు. డీఎంకే కూటమిని ‘క్యాష్-బాక్స్ అలయెన్స్’గా ఆయన అభివర్ణించారు. భాగస్వామ్య పార్టీల్లో ఐక్యత లేదని, కనీసం ఒకరికొకరు ఓటు కూడా వేసుకోరని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీపై కూడా ఆయన విమర్శలు ఎక్కుపెట్టారు. తమిళనాడు కాంగ్రెస్‌కు డీఎంకే కోట్లాది రూపాయలు ఇస్తోందని ఆరోపించారు. అయితే నిజమైన కాంగ్రెస్ మాత్రం టీవీకే వైపే ఉందని చెప్పారు. ఈ ఎన్నికల ప్రాధాన్యతను వివరిస్తూ, ఇతర పార్టీలకు ఇవి కేవలం ఎన్నికలే కావచ్చని, టీవీకేకు మాత్రం ఈ ఎన్నికలు ఒక ఎమోషన్ అని తెలిపారు. కాగా, తమిళనాడులో ప్రధాన పోటీ డీఎంకే సారథ్యంలోని సెక్యులర్ ప్రొగ్రెసివ్ అలయెన్స్‌కూ, అన్నాడీఎంకే సారథ్యంలోని ఎన్డీయే కూటమికి మధ్య ఉండగా, టీవీకేతో విజయ్ తొలిసారి ఎన్నికల్లో దిగడంతో త్రిముఖ పోటీ నెలకొంది. ఈనెల 23న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనుంది. మే 4న ఫలితాలు వెలువడతాయి.

## ఇరాన్ ఒప్పందం ఉల్లంఘిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి : జేడీ వాన్స్ హెచ్చరిక

మొదటి పేజీ తరువాయి

ఇది చాలా ‘బలహీనమైన ఒప్పందం’ అని, టెహ్రాన్‌లోని అంతర్గత విభేదాల కారణంగా ఇది ఏ క్షణంలోనైనా విఫలం కావచ్చని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవేళ ఇరాన్ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. బుడాపెస్ట్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ వాన్స్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. అధ్యక్షుడు ట్రంప్ తమను నిజాయతీగా చర్చలు జరపమని ఆదేశించారని, అయితే తమ సహనానికి కూడా ఒక హద్దు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. “వారు నిజాయతీగా చర్చలు జరిపితే, మేం కచ్చితంగా ఒక విస్తృత ఒప్పందాన్ని కుదుర్చుకోగలుగుతాం. కానీ, వారు అబద్ధాలు చెప్పినా, మోసం చేసినా.. దాని పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయి” అని వాన్స్ హెచ్చరించారు. అవసరమైతే తమ వద్ద స్పష్టమైన సైనిక, దౌత్య, అసాధారణ ఆర్థిక పరపతి ఉందని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుతానికి ఈ సంధి ఒక స్వల్పమైన దౌత్యపరమైన అవకాశాన్ని మాత్రమే కల్పించిందని, చర్చల్లో ఇరాన్ ఎలా వ్యవహరిస్తుందనే దానిపైనే తదుపరి దశ ఆధారపడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కొన్ని గంటల క్రితమే కుదిరిన ఈ ఒప్పందం కేవలం ఘర్షణలకు తాత్కాలిక విరామం మాత్రమేనని, దీని భవిష్యత్తుపై అనిశ్చితి కొనసాగుతోందని ఆయన అన్నారు. “ఈ ఒప్పందం కుదిరి కేవలం 8 నుంచి 12 గంటలు మాత్రమే అయింది. అందుకే ఇది బలహీనమైన సంధి అని నేను చెబుతున్నాను” అని వాన్స్ వివరించారు. ప్రపంచ వాణిజ్యానికి ఆటంకం కలిగిస్తున్న కీలకమైన నౌకా మార్గాలను తిరిగి తెరవాలని, ఘర్షణ పూరిత చర్యలను నిలిపివేయాలని అమెరికా ఇచ్చిన అల్టిమేటం తర్వాతే ఈ ఒప్పందం కుదిరింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాల మేరకు చర్చలు జరిపినట్లు వాన్స్ తెలిపారు. “కీలక జలమార్గాలను తెరవండి, మేం కాల్పుల విరమణకు సిద్ధమవుతాం అని అధ్యక్షుడు స్పష్టంగా చెప్పారు” అని ఆయన పేర్కొన్నారు. ఈ ఒప్పందం ప్రకారం, వ్యూహాత్మక జలమార్గాల గుండా నౌకల రాకపోకలను పునరుద్ధరించడానికి ఇరాన్ అంగీకరించింది. దీనికి బదులుగా, అమెరికా, దాని మిత్రదేశాలు సైనిక దాడులను నిలిపివేశాయి. అయితే, కాల్పుల విరమణకు ముందే అమెరికా తన సైనిక లక్ష్యాన్ని సాధించిందని వాన్స్ స్పష్టం చేశారు. “ఇరాన్ సైనిక శక్తిని నిర్వీర్యం చేయడమే మా అధ్యక్షుడి లక్ష్యం. ఆ లక్ష్యం ఇప్పటికే నెరవేరింది” అని అన్నారు. ఒప్పందం కుదిరినప్పటికీ, ఇరాన్ నాయకత్వంలోని భిన్నాభిప్రాయాలు పరిస్థితిని క్లిష్టతరం చేస్తున్నాయని వాన్స్ ఆందోళన వ్యక్తం చేశారు. “ఇరాన్‌లో కొందరు ఈ ఒప్పందాన్ని సానుకూలంగా స్వాగతిస్తుంటే, మరికొందరు మాత్రం మేం సాధించిన దాని గురించి, ఒప్పందం స్వభావం గురించి పూర్తిగా అబద్ధాలు చెబుతున్నారు. కాల్పుల విరమణపైనా తప్పుడు ప్రచారం చేస్తున్నారు” అని ఆరోపించారు. ఈ అంతర్గత వైరుధ్యాలే సంధి బలహీనంగా ఉండటానికి ప్రధాన కారణమని, జాగ్రత్తగా వ్యవహరించకపోతే అది విఫలమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

## కాళేశ్వరం కమిషన్‌పై తెలంగాణ హైకోర్టు తీర్పు వాయిదా

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో విచారణ జరిపిన జస్టిస్ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్‌లపై తుది తీర్పు వాయిదా పడింది. మెగా ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణల్లో అవకతవకలపై విచారణ నిమిత్తం తెలంగాణ ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. దీన్ని సవాలు చేస్తూ బీఆర్ఎస్ అధినేత.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్, ఐఏఎస్ మాజీ అధికారి ఎస్.కె.జోషిలు విడివిడిగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం సుదీర్ఘ విచారణ చేపట్టి మార్చి 12న తీర్పు వాయిదా వేసింది. ఇవాళ తుది తీర్పు వెల్లడించాల్సి ఉంది. అయితే.. ఇవాళ విచారణ జరగ్గా తీర్పును ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది ధర్మాసనం. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో అవకతవకలు జరిగాయంటూ.. జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం 2024 మార్చి 14న జీవో 6ను జారీ చేసింది. కమిషన్ చేపట్టిన విచారణ ప్రక్రియలో ఉల్లంఘనలు జరిగాయని, అభియోగాలు మోపే ముందు తమ వాదనను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషనర్లు పేర్కొన్నారు. విస్తృత ప్రజాప్రయోజనాల దృష్ట్యా కమిషన్ వేశామంటూ మరొకరి పరువు ప్రతిష్ఠలు దెబ్బతీయడం సరికాదన్నారు. మరోవైపు ప్రభుత్వం తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ... ప్రజాప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని కమిషన్ వేసినట్లు తెలిపారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక రికార్డుల ఆధారంగానే ఇచ్చిందన్నారు. ఇందులో భాగంగా పిటిషనర్లతోపాటు పలువురికి నోటీసులు ఇచ్చి విచారణ చేపట్టిందని.. కాబట్టి పిటిషన్‌లను కొట్టివేయాలని కోరారు.

## ఖరీఫ్ సీజన్‌లో న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,534 కోట్లు.. కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం



న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో 5 కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఖరీఫ్ సీజన్ కోసం న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,533.81 కోట్లు కేటాయించారు. ఇది 2025 ఖరీఫ్ సీజన్‌లో బడ్జెటరీ కేటాయింపుల కంటే రూ.4,313 కోట్ల రూపాయలు అధికం. 2025 ఖరీఫ్ బడ్జెట్ రూ.37,216.15 కోట్లుగా ఉంది. కాగా, జైపూర్ మెట్రో ఫేజ్-2కు కేంద్ర క్యాబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. రూ.13,038 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపడతారు. ప్రహ్లాద్‌పుర నుంచి తోడి-మోడ్ వరకూ 36 స్టేషన్లను కలుపుతూ 41 కిలోమీటర్ల పొడవైన నార్త్-సౌత్ కారిడార్‌గా దీన్ని నిర్మించనున్నారు. కేంద్ర, రాజస్థాన్ ప్రభుత్వం జాయింట్ వెంచర్‌గా రాజస్థాన్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ దీనిని చేపడుతుంది. రాజస్థాన్‌లో హెచ్‌పీసీఎల్ రిఫైనర్ కోసం రూ.79,459 కోట్లను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని కమ్లే, క్రా దాది-కురుంగ్ కుమే జిల్లాల్లో రూ.26,069.50 కోట్లతో 1720 మెగావాట్ల ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు 96 నెలల్లో పూర్తవుతుందని అంచనా వేశారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్‌లోని అంజావ్ జిల్లాలో 1200 మెగావాట్ల కళాయి-2 హైడ్రో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.14,105.83 కోట్లు కేటాయిస్తూ కేంద్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది.

## నాదర్‌గూల్ భూముల వ్యవహారంపై హరీశ్ రావుకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కౌంటర్



హైదరాబాద్ : నాదర్‌గుల్‌లో భూములను 2014లోనే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మూడు సంస్థలకు అప్పగించిందని, వారి హయాంలోనే ఆ సంస్థల పేరిట రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ కూడా జరిగిందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. నాడు జరిగిన రిజిస్ట్రేషన్‌తో తమ ప్రభుత్వానికేం సంబంధమని మండిపడ్డారు. నాదర్‌గుల్ భూములను తమ ప్రభుత్వం హయాంలో కట్టబెట్టినట్లు ఆరోపణలు చేయడాన్ని ఆయన ఖండించారు. హరీశ్ రావు చెబుతోన్న భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని అన్నారు. ఆ సమయంలో బీఆర్ఎస్ అధికారంలో ఉందని గుర్తు చేశారు. తమకు నాలా కన్వర్షన్ ఇవ్వలేదని భూములు పొందినవారు 2022లో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తే, నాటి కేసీఆర్ ప్రభుత్వం కనీసం కౌంటర్ దాఖలు చేయలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చాక ఆ భూములు ప్రభుత్వానివేనని కౌంటర్ దాఖలు చేశామని వెల్లడించారు. నాడు వాటాల కోసం భూములు కట్టబెట్టిన వారు ఇప్పుడు తమపై నిందలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్ రావు చెబుతున్న కంపెనీల్లో తన కుటుంబ సభ్యులు ఎవరూ లేరని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. నాదర్‌గుల్ భూముల వ్యవహారానికి సంబంధించిన కంపెనీల్లో తన కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే నిరూపించాలని సవాల్ చేశారు. కాగా, నాదర్‌గూల్ భూముల వ్యవహారంపై ఇటీవల రాజకీయ దుమారం చెలరేగుతోంది. రూ.7 వేల కోట్ల విలువైన 373 ఎకరాల ప్రభుత్వ భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టిందని హరీశ్ రావు ఆరోపిస్తున్నారు. అయితే ఈ భూమి యజమాని ఏక్యూ రియాల్టర్ అని చెబుతున్నారు. ఇది ప్రైవేటు భూమి అని హైకోర్టు, సుప్రీంకోర్టు గుర్తించాయని ఏక్యూ రియాల్టర్ అడ్వకేట్ ఇటీవల తెలిపారు.

## కేంద్ర జల సంఘానికి ఘాటుగా లేఖ రాసిన తెలంగాణ

మొదటి పేజీ తరువాయి

సత్యదూరమైన అంశాలున్నాయని తెలంగాణ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ సమావేశంలో సీడబ్ల్యూసీ సభ్యకార్యదర్శి, కృష్ణాబోర్డు సభ్యులు ఇచ్చిన ప్రజెంటేషన్లలో వెల్లడించిన పలు అభిప్రాయాలు అవాస్తవమని..న్యాయస్థానాలు, ట్రిబ్యునళ్లు వాటిని పరిగణనలోకి తీసుకుంటే తమ రాష్ట్ర వాదనలకు తీవ్ర నష్టం కలిగిస్తాయని పెదవి విరిచింది. కేంద్రం/ ఏ రాష్ట్రం/ఇతర ఏ సంస్థ కూడా మినట్స్‌లో పేర్కొన్న అసంపూర్ణ చర్చలను ఏ న్యాయస్థానంలో చర్చ, ఉత్తర ప్రత్యుత్తరాల కోసం వాడకూడదని తేల్చి చెప్పింది. మినట్స్‌లోని పేరా 8 (1), (2)తో మినహా ఇతర అంశాలతో అంగీకరించడం లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ నీటిపారుదల శాఖ కార్యదర్శి ఇ.శ్రీధర్ తాజాగా సీడబ్ల్యూసీలోని ప్రాజెక్టు అప్రైజల్ అథారిటీ (పీఏఓ)కి లేఖ రాశారు. ఈ లేఖపై ఏపీ అభిప్రాయాన్ని సీడబ్ల్యూసీ కోరింది. తెలంగాణ లేఖలోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి..

గోదావరి జలాల కేటాయింపులు జరగలేదనడం తప్పు

గోదావరి జలాలను రాష్ట్రాలకు నిర్దిష్ట పరిమాణంలో కేటాయింపులు జరపలేదని మినట్స్‌లో సీడబ్ల్యూసీ పేర్కొనడం అసంపూర్ణ వ్యాఖ్య. ఇది తెలంగాణ వాదనలకు నష్టం కలిగిస్తుంది. రాష్ట్రాల మధ్య జరిగిన వివిధ అంతర్రాష్ట్ర ఒప్పందాల ఆధారంగా గోదావరి ట్రిబ్యునల్ పరీవాహక ప్రాంత రాష్ట్రాలకు నిర్దేశిత ప్రాంతాల వద్ద నీటి లభ్యత ఆధారంగా సరైన నాణ్యత, పరిమాణంతో కూడిన నిబంధనల రూపంలో కేటాయింపులు జరిపింది. గోదావరి ట్రిబ్యునల్ తీర్పునకు జత చేసిన అనుబంధం--బీలో వివిధ సబ్ బేసిన్లలోని నీటి





వినియోగాన్ని స్పష్టీకరించింది. ‘ తెలంగాణలోని కాళేశ్వరం, సీతమ్మసాగర్, సీతారామ ఎత్తిపోతల వంటి ఎన్నో ప్రాజెక్టులతో పాటు ఇతర రాష్ట్రాల్లోని ప్రాజెక్టులకు..75 శాతం లభ్యత ఆధారంగా ట్రిబ్యునల్ నిర్దేశించిన నీటి పరిమాణాల ఆధారంగా సీడబ్ల్యూసీ అనుమతులిచ్చింది. మినట్స్‌లో నమోదు చేసిన అంశాల్లో వాస్తవికత లోపించిందని ఈ అంశాలు పేర్కొంటున్నాయి. వాటిని సరిచేయాలి.

కృష్ణా బోర్డు ప్రాథమిక బాధ్యతను మరిచింది...

మిగులు జలాలపై హక్కులను కోరకుండా వాటిని వాడుకునే స్వేచ్ఛను ఉమ్మడి ఏపీకి కృష్ణా ట్రిబ్యునల్--1 కేటాయించింది. దీని ఆధారంగా ఉమ్మడి ఏపీలో ఎన్నో ప్రాజెక్టులు చేపట్టారు. ప్రస్తుత ఏపీలో అలాంటి ప్రాజెక్టులు ఇప్పటికే పూర్తయ్యాయి. లేదా చివరి దశలో ఉన్నాయి. మరోవైపు ఉమ్మడి ఏపీ ప్రభుత్వం తెలంగాణలో చేపట్టిన పాలమూరు--రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకం వంటి బేసిన్ లోపలి ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉండిపోగా, వాటిని ప్రస్తుత ఏపీ అడ్డుకుంటోంది. కృష్ణా ట్రిబ్యునల్--1 ఉమ్మడి ఏపీకి కేటాయించిన 811 టీఎంసీల నుంచి ఎస్ఆర్‌బీసీ, భీమా తదితర ప్రాజెక్టులకు పునఃకేటాయింపులు చేస్తూ సీడబ్ల్యూసీ అనుమతులిచ్చింది. ఈ ప్రాతిపదికనే పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టును చేపట్టి అనుమతుల కోసం సీడబ్ల్యూసీకి డీపీఆర్ సమర్పించాం. ఈ పరిస్థితుల నేపథ్యంలో అనుమతులు లేని ప్రాజెక్టులకు అనుమతుల జారీకి విరుద్ధంగా కృష్ణా బోర్డు చేసిన వ్యాఖ్య ఏమాత్రం సరికాదు.

మినట్స్ నుంచి తొలగించాలి

టెలిమెట్రీ కేంద్రాల నిర్వహణను చేపట్టేందుకు నిరాకరిస్తూ కృష్ణాబోర్డు మినట్స్‌లో పేర్కొన్న కారణాలు ఏమాత్రం సరికాదు. కృష్ణా ట్రిబ్యునల్--1 తీర్పు, రాష్ట్ర పునర్విభజన చట్టం--2014తో పాటు అపెక్స్ కౌన్సిల్, కృష్ణా బోర్డుల నిర్ణయాలకు విరుద్ధమని కృష్ణాబోర్డు పేర్కొంది. నీటి వినియోగాన్ని నియంత్రించడమే ప్రాథమిక బాధ్యత కలిగిన చట్టబద్ధ సంస్థ అయిన కృష్ణాబోర్డు ఇలాంటివి చెప్పకూడదు.

తెలంగాణ వాదనలకు మినట్స్‌లో చోటు ఇవ్వలేదు

గోదావరి జలాలను కృష్ణా బేసిన్‌కు తరలించి అక్కడి నుంచి పెన్నా బేసిన్‌కు తరలించుకోవడానికి ఏపీ చేసిన ప్రతిపాదనలు జాతీయ, అంతర్జాతీయ న్యాయసూత్రాలతో పాటు సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని సమావేశంలో తెలంగాణ నొక్కి చెప్పింది. ఏపీ ప్రతిపాదించిన పోలవరం--బనకచర్ల ప్రాజెక్టు తరహా వరద జలాల ఆధారిత ప్రాజెక్టులను మధించి అనుమతులు జారీ చేసేందుకు ఎలాంటి నిబంధనలు లేవని పేర్కొంది. ఈ విషయాన్ని మినట్స్‌లో సీడబ్ల్యూసీ నమోదు చేయలేదు.

## పరారీలో ఖేడా : హైదరాబాద్‌లో పవన్ ఇంటి వద్ద బారికేడ్లతో భద్రత

హైదరాబాద్ అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ భార్య రినికీ భూయాన్ శర్మపై ఆరోపణల కేసులో అస్సాం పోలీసులు ఆ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేడా నివాసంలో సోదాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని బంజారా హిల్స్‌లో ఉన్న పవన్ ఖేరా, ఆయన భార్య నీలిమ ఇంటి బయట పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి, భారీ భద్రతను ఏర్పాటు చేశారు. తమను అస్సాం పోలీసులు ఇంకా సంప్రదించలేదని నగర పోలీసు వర్గాలు చెబుతున్నాయి. ఒకవేళ అస్సాం పోలీసులు వచ్చి నోటీసు ఇస్తే తాము సహకరిస్తామని వారు తెలిపారు. మరోవైపు పవన్ ఖేడా ఆచూకీ కోసం తాము ఇంకా ప్రయత్నిస్తున్నామని అస్సాం పోలీసులు బుధవారం తెలిపారు. ఢిల్లీలోని ఖేడా నివాసంలో నిజాముద్దీన్ ఈస్ట్‌లో ఉన్న కాంగ్రెస్ నాయకుడి ఇంటికి అస్సాం పోలీసుల బృందం దాదాపు రెండు గంటల పాటు సోదాలు జరిపిన అనంతరం, పోలీసులు “కొన్ని నేరారోపణ సాక్ష్యాలు” ఎలక్ట్రానిక్ పరికరాలతో వెనుదిరిగారు. హిమంత భార్యకు మూడు పాస్‌పోర్టులు ఉన్నాయని, విదేశాల్లో అక్రమంగా ఆస్తులు కూడబెట్టారని, ఆ సమాచారాన్ని ఎన్నికల అఫిడవిట్‌లో ప్రస్తావించలేదని ఖేడా తీవ్ర ఆరోపణలు గుప్పించిన సంగతి తెలిసిందే. దీనిపై సీఎం భార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఖేడాపై గువాహటిలోని క్రైమ్ బ్రాంచ్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. దర్యాప్తులో భాగంగా అస్సాం పోలీసులు





మంగళవారం ఢిల్లీలో పవన్ ఖేడా నివాసానికి చేరుకొని సోదాలు చేశారు. అయితే, ఆ సమయంలో ఇంట్లో పవన్ ఖేడా లేరని, ప్రస్తుతం ఎక్కడున్నారో తెలియదని అస్సాం డీజీపీ దేబజిత్ నాథ్ చెప్పారు. ఎక్కడున్నా అరెస్టు చేస్తామని పేర్కొన్నారు. సోదాల్లో కొన్ని ఎలక్ట్రానిక్ పరికరాలు, ఖేడాపై నేరారోపణలకు దారితీసే కొన్ని పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆ వివరాలు ఇప్పుడే వెల్లడించలేమని పేర్కొన్నారు. అస్సాం పోలీసులు ఉదయం 11 గంటలకు పవన్ ఖేడా నివాసానికి చేరుకున్నారు. రెండు గంటల తర్వాత వెళ్లిపోయారు. ఈ సోదాల పట్ల కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ నెల 9న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తప్పదని తెలిపోవడంతో హిమంత ఉక్కిరిబిక్కిరవుతున్నారని, అందుకే ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నారని మండిపడింది. హిమంత భార్యపై ఖేడా చేసిన ఆరోపణలను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమర్థించారు. సీఎం భార్యపై ఈడీ లేదా సీబీఐతో దర్యాప్తు జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖేడాపై కేసును చట్టపరంగా ఎదుర్కొంటామని చెప్పారు. హిమంత, ఆయన కుటుంబ తప్పిదాలను బయటపెడతామన్నారు.

పరారైన ఖేడా: హిమంత

తనపై, తన కుటుంబంపై ఆరోపణలకు ఆధారమైన పత్రాలను కాంగ్రెస్ సరిచూసుకోలేదని హిమంత ఎద్దేవా చేశారు. కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలన్న ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే వ్యాఖ్యలను ఖండించారు. వృద్ధాప్యంతో ఆయన పిచ్చి?చగా మాట్లాడుతున్నారన్నారు. “మాపై ఆరోపణలు చేసిన పవన్ ఖేడా హైదరాబాద్ పారిపోయారు. ఆయన పాతాళంలో దాక్కున్నా పట్టుకోవడం తథ్యం” అని అన్నారు. నిజాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం, వాటిని కాంగ్రెస్ నాయకత్వం సమర్థించడం ఏమిటని సీఎం నిలదీశారు. “ఆరోపణల డాక్యుమెంట్లను ఖేడాకు రాహుల్ గాంధీ ఇచ్చి ఉంటారు. కనుక ఈ కేసులో రాహుల్ గాంధీని చేర్చాల్సి ఉంటుంది” అని పేర్కొన్నారు.

## నా పాదయాత్రలో బాబుకి రోజుకో సినిమా

మొదటి పేజీ తరువాయి

మన ప్రభుత్వంలో తీసుకొచ్చిన పథకాలన్నీ చంద్రబాబు రద్దు చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు. రాష్ట్రంలో అన్ని రంగాల్లో తిరోగమనం కనిపిస్తోంది. మన పాలనలో రూ.3.31 లక్షల కోట్ల అప్పు చేస్తే.. అందులో డీబీటీ(సంక్షేమం పేరిట నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ) ద్వారా రూ.2.73 లక్షల కోట్లు ఇచ్చాం. కానీ చంద్రబాబు ఈ రెండేళ్లలోనే రూ.3.52 లక్షల కోట్లు చేశారు. చంద్రబాబు తెచ్చిన అప్పులన్నీ ఎవరి జేబుల్లోకి పోయాయి? అని వైఎస్ జగన్ నిలదీశారు.

మావిగన్‌పై మరోసారి వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు

తాడేపల్లి: రాజధాని విషయంలో తాము ఆచరణాత్మక పరిష్కారం చూపామని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఉద్ఘాటించారు. బుధవారం తాడేపల్లిగూడెం



నియోజకవర్గ పార్టీ కేడర్ భేటీలో మావిగన్ ప్రతిపాదనపై మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారాయన. చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రానికి రాజధాని ఎప్పటికీ లేకుండా చేస్తోంది. అమరావతి పేరుతో రైతులను, ప్రజలను మోసం చేస్తోంది. కాంట్రాక్టులతో కమీషన్లు దండుకోవడానికే ఈ అమరావతి. అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే మేం రాజధాని వస్తుందని చెప్పాం. రాజధాని బెస్ట్ ఆప్షన్‌గా ప్లాన్ ఏ కింద.. విశాఖపట్నంను చెప్పాం. న్యాయ రాజధానిగా కర్నూల్‌ను చెప్పాం. అమరావతిని శాసన రాజధానిగా చెప్పాం. అదీ వద్దనుకుంటే ప్లాన్ బీగా మచిలీపట్నం, విజయవాడ, గుంటూరులతో కూడిన 110 కి.మీ కారిడార్‌ను మావిగన్ ను సూచించాం. అమరావతి పేరుతో రూ.2 లక్షల కోట్ల భారం వేసే బదులులో అందులో 10 శాతం పెట్టుబడి పెడితే మావిగన్‌లో అద్భుతాలు సౌకర్యాలు కల్పించొచ్చు. కానీ, చంద్రబాబు మావిగన్‌ను వద్దంటున్నారు. ఎందుకంటే చంద్రబాబు చెప్పే ఆ అమరావతి.. అతిపెద్ద దోపిడీ గని కాబట్టి. హైదరాబాద్, చెన్నై, బెంగళూరులో ఫైవ్‌స్టార్ చదరపు అడుగుకు రూ.4,500 మాత్రమే. కానీ, అమరావతిలో మాత్రం రూ.14,000 కట్టబెడుతున్నారు. దీనిని దోపిడీ కాక మరేమంటారు? అని వైఎస్ జగన్ అన్నారు.

## రోడ్ల నిర్మాణంతోనే జాతి నిర్మాణం, ఆర్థిక ప్రగతి

మొదటి పేజీ తరువాయి

రహదారుల పటిష్ఠ నిర్వహణపై సీఎం దృష్టి

రాష్ట్రంలో రహదారుల నిర్వహణ అత్యంత పటిష్టంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 45,433 కిలోమీటర్ల రోడ్లలో, ఏటా 10,238 కిలోమీటర్ల మేర నిరంతర నిర్వహణ చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. రోడ్లపై గుంతలు పడిన వెంటనే మరమ్మతులు చేపడితే సమస్యలు ఉండవని, ఇది నిరంతర ప్రక్రియగా సాగాలని సూచించారు. రోడ్ల నిర్వహణలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవలంబిస్తున్న ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఆర్ అండ్ బీ రహదారుల నిర్వహణకు నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉభయ గోదావరి జిల్లాలతో పాటు నల్లరేగడి నేలలున్న ప్రాంతాల్లో హైబ్రీడ్ మోడల్‌లో బీటీ లేదా వైట్ ట్యాప్ రోడ్లు నిర్మించాలని, కాలువ గట్ల వెంబడి తరచూ దెబ్బతింటున్న 570 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి కొత్త సాంకేతికతపై యూనివర్సిటీలతో అధ్యయనం చేయించాలని సూచించారు.

గోదావరి పుష్కరాలకు ప్రత్యేక కార్యాచరణ

రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ముఖ్యంగా గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని 471 గ్రామాల్లో రోడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలన్నారు. గ్రేటర్ రాజమహేంద్రవరం పరిధిలో చేపట్టే రహదారుల అభివృద్ధి పనులు రాష్ట్రానికే రోల్ మోడల్‌గా నిలవాలని ఆకాంక్షించారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పుష్కరాల కోసం రూ.400 కోట్ల ‘సాస్కీ’ నిధులతో 531 కిలోమీటర్ల పొడవైన రహదారులను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. కుంభమేళా తరహాలో పుష్కరాలకు నిధులు కేటాయించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని అధికారులకు సూచించారు.

పోర్టుల అనుసంధానమే లక్ష్యం

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పోర్టులు గుండెకాయ వంటివని, వాటిని కలుపుతూ జాతీయ రహదారుల నిర్మాణం జరగాలని చంద్రబాబు అన్నారు. పశ్చిమ భారతంలో గుజరాత్ మోడల్ తరహాలో, తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్‌ను పోర్టుల హబ్‌గా తీర్చిదిద్దాలని చెప్పారు. ఈస్ట్-వెస్ట్ కారిడార్ల నిర్మాణంతో లాజిస్టిక్స్ వ్యయాన్ని గణనీయంగా తగ్గించడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. మూలపేట, విశాఖ, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నం పోర్టులను అనుసంధానిస్తూ, పొరుగు రాష్ట్రాల సరిహద్దుల వరకు ప్రత్యామ్నాయ మార్గాలను కూడా నిర్మించాలని చెప్పారు. దీనికి అవసరమైన ఆర్థిక వనరులను ‘ఏపీ లింక్’ ద్వారా సమకూర్చుకోవాలని సూచించారు.

ఆర్థిక ప్రగతికి జాతీయ రహదారుల కీలకం

“జాతీయ రహదారుల నిర్మాణంతోనే జాతి నిర్మాణం జరుగుతుంది” అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. రహదారుల నిర్మాణం ద్వారా సమీప ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరగాలన్నారు. పారిశ్రామిక, ఉద్యాన ఉత్పత్తులకు కేంద్రంగా మారుతున్న ఏపీ నుంచి జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు సరుకు రవాణా సులభతరం కావాలని చెప్పారు. ఖరగ్ పూర్-అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే, హైదరాబాద్-శ్రీశైలం-డోర్నాల, కల్వకుర్తి-నంద్యాల వంటి జాతీయ రహదారులతో కనెక్టివిటీ మరింత పెరుగుతుందని తెలిపారు. రాబోయే రెండేళ్లలో 1335 కిలోమీటర్ల జాతీయ రహదారులు అందుబాటులోకి వస్తాయని, ఈ ఏడాదిలోనే రూ.24,502 కోట్ల విలువైన ప్రాజెక్టులు పూర్తి కావాలని లక్ష్యంగా నిర్దేశించారు.

తక్కువ వ్యయంతో ఈవీ బస్సులు

ప్రజా రవాణాను అతి తక్కువ వ్యయంతో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, దీనికి ఎలక్ట్రిక్ బస్సుల వినియోగమే సరైన మార్గమని చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం కిలోమీటరుకు రూ.72గా ఉన్న ఈవీ బస్సు నిర్వహణ వ్యయాన్ని తగ్గించేందుకు వివిధ మోడళ్లను అధ్యయనం చేయాలని సూచించారు. ఛార్జింగ్ స్టేషన్లు, బ్యాటరీ స్టాండర్డైజేషన్ వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. అన్ని కేటగిరీల్లోనూ ఏసీ ఈవీ బస్సులనే నడపాలని, ప్రజల్లో ఈ-సైకిళ్ల వినియోగాన్ని ప్రోత్సహించి దానిని ఒక మాస్ ట్రాన్స్‌పోర్ట్‌గా మార్చాలని సీఎం స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆర్టీసీ ఎండీ బాలసుబ్రహ్మణ్యం, జాతీయ రహదారుల సంస్థ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన..

రాయలసీమతోపాటు తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉత్తర, దక్షిణ ద్రోణి ఏర్పడిందని పేర్కొంది. దీని ప్రభావంతో ఏపీలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు చేసింది. బుధవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి రెండు ప్రాంతాల్లో కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురు గాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు వేగంతో వీస్తాయని చెప్పింది. ఇక గురు, శుక్రవారాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి, రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈదురు గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని వివరించింది. బుధ, గురు వారాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందంది. ఉరుములతో కూడిన మెరుపులు సంభవించే అవకాశం ఉందని తెలిపింది. ఈదురు గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయంది. శుక్రవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందంది. బుధవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురు గాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని తెలిపింది. గురు, శుక్ర వారాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈదురు గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని పేర్కొంది. ఛత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లో ఉపరితల చక్రవాత ఆవర్తనం సముద్ర మట్టం నుంచి 0.9 కిలోమీటర్ల ఎత్తులో బుధవారం ఏర్పడిందని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో ఈ రోజు (బుధవారం) తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు ఒకటి రెండు జిల్లాల్లో కురిసే అవకాశం ఉంది. రానున్న మూడు రోజులు రెండు నుంచి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉంది. ఈ రోజు రాష్ట్రంలోని ఒకటి.. రెండు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈదురుగాలులు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని తెలిపింది.

## మావిగన్ పంచ్‌తో రాధాకృష్ణకు భయం పట్టుకుంది

నీది(రాధాకృష్ణను ఉద్దేశించి..) దమ్మున్న చానెల్ అయితే వాస్తవాలు ఒప్పుకో. చంద్రబాబుకు వంత పాడడమే నీకు తెలుసు. అమరావతిలో నీ బ్యాచ్ ఎంత డబ్బు పెట్టారు?. వైఎస్ జగన్ నుంచి మావిగన్ ప్రతిపాదన రాగానే మీకు భయం పట్టుకుందా?” అని అన్నారు. రాష్ట్ర ప్రజలు అప్పుల పాలు అవ్వకూడదు. అమరావతి పేరుతో దోపిడి ఆపాలి. వందేళ్లైనా అమరావతి పూర్తి కాదు. ఆ అవినీతిని అడ్డుకోవాలని జగన్ కోరారు. అందుకే మావిగన్ పెట్టమని జగన్ చెప్పారు. జగన్ చెప్పింది తప్పు అయితే అది తప్పని నిరూపించు. అంతేగానీ ఏబీఎన్‌ను అడ్డం పెట్టుకొని రోత రాతలు రాస్తున్నారు. అసలు ఏబీఎన్ రాధా కృష్ణది కానే కాదు. ఎవరో యావడో పెట్టిన ఛానల్ దోచుకొన్నాడు కదా. రాధాకృష్ణా.. కాశీ వెళ్లి సిగ్గుశరం వదిలేసి వచ్చావా?. దమ్మున్న చానల్ అయితే.. వలంటీర్ల విషయంలో కూటమి పార్టీల నేతలను ఎందుకు నిలదీయలేదు?. ఈ రెండేళ్లలో చంద్రబాబు 4లక్షల కోట్లు అప్పు చేస్తే ఏమైపోయావ్?. నీతులు చెప్పగానే సరిపోదు.. అమలు చేయాలి. ఆడవాళ్లను కించపరిచేలా మాట్లాడినందుకు తక్షణమే క్షమాణలు చెప్పాలి అని పేర్ని నాని డిమాండ్ చేశారు. ఈ నిరసనల్లో పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు.

## మహేశ్వరం గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం కావలి దశరథ


### సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన కావలి దశరథ

### మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి దశరథ



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఏప్రిల్ 08:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి దశరథ.. చేతుల మీదుగా.. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ని చేన్న హరినాథ్ కి మాజీ ఎమ్మెల్యే మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు పెద్దపులి నాగారం గ్రామంలో.. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ని అందజేయడం జరిగిందన్నారు, కావలి దశరథ మాట్లాడుతూ... గ్రామాలలో చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి మాట్లాడుతూ.. మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, లాంటి పథకాలు ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమవుతుందని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో... గణపురం రాజు గ్రామ శాఖ అధ్యక్షులు మరియు ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఎండి అన్వార్ వైస్ ప్రెసిడెంట్,మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి సిద్దులు గౌడ్,షేకర్ ఖాన్ ఎన్ఎస్ యుఐ మహేశ్వరం గాజులపల్లి నర్సింహా

## సీఎం రిలీఫ్ ఫండ్ తో పేదోళ్ల కళ్ళల్లో ఆనందం సామెల్ రాజ్, ఎర్ర వెంకటయ్య



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 08:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని దుబ్బచెర్ల గ్రామంలో.. కళ్లెం చెరువు తండ లో .. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఇచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు దుప్పచర్ల గ్రామంలో..సీఎం రిలీఫ్ ఫండ్ వాంకుడవ వత్ దేవేందర్ కి గత కొన్ని రోజులుగా హాస్పిటల్ లో ఉన్నందున గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ అండతో సీఎం రిలీఫ్ ఫండ్ ఈకార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు నడ్డి సామెల్ రాజ్ ఎర్ర వెంకటయ్య సుధాకర్ సంజీవరెడ్డి కృష్ణ మాజీ వార్డ్ నెంబర్ జాను నాయక్ రమేష్ నాయక్ అంజయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మంగళ్ పాండే వర్ధంతి ఘనంగా నిర్వహించిన కాకి ఈశ్వర్ ముదిరాజ్



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 08:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో భారతమాత వీరపుత్రుడు ప్రథమ స్వాతంత్ర సంగ్రామ సేనాని శ్రీ కీర్తిశేషులు మంగళ్ పాండే గారి 170వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాము కాకి ఈశ్వర్ మాట్లాడుతూ మొదటి స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న... మంగళ్ పాండే అనుచరులు బ్రిటిష్ వారు దాదాపు 700 మంది సైనికులను ఈ విధంగా ఫిరంగి గుల్లు ద్వారా శరీరాన్ని ముక్కలుగా చేసి హింసించి చంపితే....వారి త్యాగాల ప్రతిఫలము మనం అనుభవిస్తున్న స్వాతంత్రం అని అన్నారు స్వతంత్ర సమరయోధుల త్యాగాలను ఎప్పటికీ మరువలేమని వారి ఆశన సాధకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ . మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి. శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్. మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్. ఉప్పుగడ్డ గ్రామ పంచాయతీ సర్పంచ్ రాజు నాయక్ . కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్. మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్. ఆలయ కమిటీ డైరెక్టర్ పేయ్యల దేవేందర్. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడు గదగూటి హరికృష్ణ ముదిరాజ్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా. సేవాదళ్ మహేశ్వరం మండల అధ్యక్షులు శెట్టి అశోక్. మహేశ్వరం గ్రామ 14వ వార్డు ఇన్చార్జి పుట్లగారి చందు. 10 వ వార్డు ఇన్చార్జి కాకి మల్లేష్ ముదిరాజ్. 13 వ వార్డు ఇంచార్జ్ మునావత్ అనిల్ నాయక్. కాంగ్రెస్ పార్టీ నాయకులు గగనం ఆంజనేయులు. పినమోని శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు షేక్ హాజీ బాబా మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన కాకి ఈశ్వర్ ముదిరాజ్



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 08:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మహేశ్వరం గ్రామ కావాలోని బయి తండా కు చెందిన మునావత్ అనిత భర్త మనవత్ చందర్ నాయక్ కి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుని అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ .

మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి. శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్. మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్. ఉప్పుగడ్డ గ్రామ పంచాయతీ సర్పంచ్ రాజు నాయక్ .

కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్. మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్. ఆలయ కమిటీ డైరెక్టర్ పేయ్యల దేవేందర్. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడు గదగూటి హరికృష్ణ ముదిరాజ్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా. సేవాదళ్ మహేశ్వరం మండల అధ్యక్షులు శెట్టి అశోక్. మహేశ్వరం గ్రామ 14వ వార్డు ఇన్చార్జి పుట్లగారి చందు. 10 వ వార్డు ఇన్చార్జి కాకి మల్లేష్ ముదిరాజ్.

13 వ వార్డు ఇంచార్జ్ మునావత్ అనిల్ నాయక్. కాంగ్రెస్ పార్టీ నాయకులు గగనం ఆంజనేయులు. పినమోని శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. షేక్ హాజీ బాబా మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ

## సిపిఐ ఇంటింటి కార్యక్రమం..

## అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఆర్థిక సహాయం

### సిపిఐ ఇంటింటి కార్యక్రమానికి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బూర్గుల నవీన్ కుమార్ ఆర్థిక సహాయం




( నేటి శుభోదయం ఏప్రిల్ 08 ) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో 8వ వార్డు సభ్యులు రాణమ్మ యేసురత్నం కుమారుడు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బూర్గుల నవీన్ కుమార్ మాట్లాడుతూ... భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ మహేశ్వరం మండలంలోని నాగారం గ్రామంలో ఇంటింటికీ తిరిగి సిపిఐ కార్యక్రమాన్ని చేపడుతున్న సందర్భంలో.. సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్నాటి యాదయ్య, సిపిఐ పార్టీకి తమ వంతు సామూహిక విరాళన ఇవ్వాలని కోరాగా... వెంటనే స్పందించి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బూరుగుల నవీన్ కుమార్ ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది అడిగిన వెంటనే స్పందించినందుకు పల్నాటి యాదయ్య ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో యాదయ్య తో పాటు ఆర్ రమేష్, రాములు చంద్రయ్య తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలియజేశారు

## సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్




( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 08:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు (08-04-2026) పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. సెక్టర్ సబ్-ఇన్‌స్పెక్టర్ ( ఎస్సై), జెడ్ సిసి సభ్యులు, సైబర్ సింబా (సైబర్ సింబల్ ) సిబ్బంది మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా శ్రీరామ్ కాలనీ, మామిడిపల్లి మరియు తుక్కుగూడ ప్రాంతాల్లో బృందాలు ఇంటింటికీ వెళ్లి ప్రజలను చైతన్య పరిచారు. అలాగే, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించే అవగాహన కరపత్రాలను (పంపిహలెట్స్ ) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొనగా, పోలీసులు వివిధ రకాల సైబర్ మోసాల గురించి వివరించారు. ప్రధానంగా ఈ క్రింది జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు:నకిలీ లింకులు: గుర్తుతెలియని వ్యక్తులు పంపే నకిలీ లింకులను క్లిక్ చేయవద్దు. బెదిరింపు లేదా మోసపూరిత కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఓటీపీ గోప్యత: మీ ఓటీపీ లు, పాస్‌వర్డ్‌లు లేదా బ్యాంక్ ఖాతా వివరాలను ఎవరితోనూ పంచుకోకూడదు. సోషల్ మీడియా: సోషల్ మీడియాలో తెలియని వ్యక్తులతో పరిచయాల విషయంలో జాగ్రత్త వహించాలి. ముఖ్యంగా 'సెక్స్‌టార్షన్' (సెకతోరషన్ ) కు దారితీసే వీడియో కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. సురక్షిత బ్యాంకింగ్: ఆన్‌లైన్ బ్యాంకింగ్ లావాదేవీల కోసం ఎల్లప్పుడూ నమ్మకమైన మరియు సురక్షితమైన నెట్‌వర్క్‌లను మాత్రమే ఉపయోగించాలి. మోసపూరిత స్కామ్‌లు: ఉద్యోగాల పేరిట జరిగే మోసాలు (జాబ్ ఫ్రాడ్స్ ), లోన్ యాప్ స్కామ్‌లు మరియు ఇటీవల వినబడుతున్న "డిజిటల్ అరెస్ట్" స్కామ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి.మోసగాళ్లు సామాన్యులను ఏ విధంగా లక్ష్యంగా చేసుకుంటారో కొన్ని వాస్తవ ఉదాహరణలతో వివరించడం జరిగింది. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే, వెంటనే "గోల్డెన్ అవర్" (తొలి గంట)లోగా సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం అందించాలని లేదా హెల్ప్‌లైన్ నంబర్ 1930 కి కాల్ చేయాలని సూచించారు.పైన పేర్కొన్న అన్ని ప్రాంతాల్లో ప్రజల నుండి ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి పౌరుడికి అవగాహన కల్పించే వరకు ఈ కార్యక్రమాన్ని దశలవారీగా కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ హైదరాబాద్ సిటీ.

## ఎంపీ వద్దిరాజుకు "అక్షర కానుక"ను బహూకరించిన ప్రముఖ గాయకుడు మధు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి వాస్తవ్యుడు,ప్రముఖ గాయకుడు,చిరకాల అభిమాని ఓరుగంటి మధు (ఇనుగుర్తి)"అక్షర కానుక"ను బహూకరించారు. సుప్రసిద్ధ గాయకురాలు అరుణోదయ విమలక్క, సౌండ్ ఇంజనీర్ రవితో పాటు ఎంపీ రవిచంద్రను శుక్రవారం కలిసి ఈ "అక్షర కానుక"ను బహూకరించారు.వద్దిరాజు రవిచంద్ర (వద్దిరాజు రవిచంద్ర - విఆర్సీ) పేరులో ఉన్న అర్థాన్ని,ఆయన వ్యక్తిత్వాన్ని, గొప్పతనాన్ని వివరిస్తూ ఈ "అక్షర కానుక"ను ఫోటోతో పాటు ఫ్రేం కట్టించి విమలక్క ద్వారా మధు అంద జేశారు. అలాగే, మధు త్వరలో ఎంపీ రవిచంద్ర ఆశీస్సులతో వీఆర్సీ (వీఆర్సీ) పేరుతో హన్మకొండ సుబేదారిలో తాను నెలకొల్పనున్న రికార్డింగ్ స్టూడియో,డీజే సౌండ్స్ బ్రోచర్ ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు.ఈ సందర్భంగా మధును ఎంపీ వద్దిరాజు అభినందించి తన ఆశీస్సులు అందజేశారు.




## వేము అజరయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొన్న దాసరి శ్రీను



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా కల్లూరు మండలం లింగాల గ్రామ వాస్తవ్యులు వేము అజరయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. వారు దశదిన కార్యక్రమంలో భాగంగా బుధవారం ఖమ్మం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు దాసరి శ్రీను పాల్గొని వేము అజరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీను మాట్లాడుతూ వేము అజరయ్య ఒక నిబద్ధత కలిగిన మహా నేత అని , అందరిని కలుపుకునే పోయె మనస్తత్వం కలిగిన మంచి వ్యక్తిత్వం కలిగిన మహా నాయకుడు అని వారి మరణం గ్రామానికి, మండలానికి తీరని లోటు ఈ సందర్భంగా దాసరి శ్రీను తెలిపారు. వారి కుమారుడు వేము కృష్ణ ను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మీడియా ప్రచార కన్వీనర్ పాగ యోనా, బొళ్ళు సైదులు తదితరులు పాల్గొని అజరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## అన్నవరం ఆలయం పాలకమండలి సభ్యురాలుగా గోడేటి భగవత్ కుమారి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 08,( నేటి శుభోదయ),అన్నవరం పాలకమండలి సభ్యురాలుగా ఎటపాక మండలానికి చెందిన, భద్రాచలం మాజీ జెడ్పిటిసి గూడేటి రవి కుమార్, సతీమణి "గోడేటి భగవత్ కుమారి" పేరును ప్రభుత్వం అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి చారిత్రాత్మకమైన అన్నవరం ఆలయానికి పాలకవర్గం సభ్యురాలుగా నియమించిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఐటీ మరియు విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబుకి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి, ప్రధాని నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలిపారు.

## అంపల్లి గ్రామంలో బోర్ వేయించి నీటి సమస్యకు పరిష్కారం గ్రామస్థుల ఆనందం



వికారాబాద్ 08ఏప్రిల్ నేటి శుభోదయ :వికారాబాద్ జిల్లా ధరూర్ మండలం అంపల్లి గ్రామపంచాయతీలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా సర్పంచ్ అనంతయ్య కీలక చర్యలు తీసుకున్నారు. గ్రామంలో కొత్తగా బోర్ వేయించగా పుష్కలంగా నీరు రావడం గ్రామ ప్రజలకు ఎంతో ఆనందాన్ని కలిగించింది.గత కొంతకాలంగా గ్రామంలో తాగునీటి కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ అనంతయ్య వెంటనే స్పందించి బోర్ త్రవ్వింపు పనులను ప్రారంభించారు. ఇటీవల పూర్తి అయిన ఈ బోర్ నుండి సమృద్ధిగా నీరు రావడంతో గ్రామానికి తాగునీటి సమస్య తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకత్వం వల్ల అంపల్లి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.



## ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ వైద్యంపై ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి

### జిల్లా కలెక్టర్ అంకిత్..




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 08,( నేటి శుభోదయ),ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పాల్వంచ వైద్య ఆరోగ్య శాఖ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంగా ఉన్న జిల్లాలో ప్రజలకు నాణ్యమైన మరియు అందుబాటులో ఉన్న వైద్య సేవలను అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడం అత్యంత కీలకమని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఈ నమ్మకాన్ని నిలబెట్టడం ప్రతి అధికారి, సిబ్బందిపై ఉన్న బాధ్యతగా తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 06 నుండి 11వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఇతర జిల్లాలతో పోలిస్తే ఈ జిల్లాలో ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు ఉన్న నమ్మకం విశేషమని తెలిపారు .క్షేత్రస్థాయిలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు రాష్ట్ర స్థాయి అవార్డులను స్వీకరించేందుకు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతికి వెళ్లినట్లు తెలిపారు. రాష్ట్రస్థాయితో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో కూడా అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి తుకారాం రాథోడ్ మాట్లాడుతూ, జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు మరియు ఆరోగ్య పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 43 మంది ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అంకిత్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు దారా ప్రసాద్,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ప్రసాద్ నాయక్, డాక్టర్ స్పందన, డాక్టర్ తేజస్వి, వైద్య శాఖ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.ం

## పార్టీ క్రమశిక్షణ చర్యలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నుండి ముగ్గురు సస్పెన్షన్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 08 నేటి శుభోదయ :ఎన్ ఎస్ యు ఐ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరదబట్టు వేణు రాజ్,48వ డివిజన్ మాజీ ప్రెసిడెంట్ పుండ్ర సాయి కుమార్,ఎన్ ఎస్ యు ఐ మాజీ జిల్లా నాయకులు నరేన్ దీప్ లు పార్టీ క్రమశిక్షణాలను ఉల్లంఘించినందుకు సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు నగేష్ రెడ్డి ఉత్తర్వులు జారిచేశారు.ఏఐసిసి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా కిసాన్ న్యాయ్ సత్యాగ్రహ దీక్ష జరుగుతున్న సమయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి,కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ,రాష్ట్ర విత్తనభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి,రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు జీవి రామకృష్ణ,పీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,నిజామాబాద్ మేయర్ ఉమారాణి రమేష్,కార్పొరేటర్లు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తున్న సమయంలో వరదబట్టు వేణు రాజ్,పుండ్ర సాయికిరణ్,నరేన్ దీప్ ఇంకొంతమంది వారి వ్యక్తిగత కార్యచరణను దృష్టిలో పెట్టుకొని యువజన కాంగ్రెస్ కార్యక్రమానికి అంతరాయం కలిగించే విధంగా అక్కడ ఉన్న నాయకులతో వాగ్వివాదాం పెట్టుకున్న సమయంలో హెచ్చరించిన వినకుండా తాను అనుకున్న కార్యక్రమాన్ని చేసి పార్టీ క్రమశిక్షణాలను ఉల్లంఘించడం జరిగింది.ఇదంతా ఇద్దరు జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర నాయకత్వం ఎదుట ప్రత్యక్షంగా జరగటం వల్ల ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా నేరుగా వారిపై చర్యలు తీసుకోవడం జరిగింది.ఇందుకు గాను పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేస్తూ పార్టీ నుండి బహిష్కరించడం జరిగింది.ఇప్పటినుండి ఈ ముగ్గురితో కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదు అని తెలిపారు.


Residence: 2-12-44 Bobbili Veedhi, Road No-7 Nizamabad - 503001
Cell: 90001 00046 Email: rk.bobbili@gmail.com
Office: Congress Bhavan Near Rly. Station Nizamabad - 503 001

DISTRICT CONGRESS COMMITTEE
NIZAMABAD CORPORATION

BOBBILI RAMAKRISHNA
President

Date:08/04/2026

SUSPENSION ORDER

Subject: Suspension of former State NSUI General Secretary Varadabattu Venu Raju, 48th Division former President Pundra Sai Kiran and former NSUI District General Secretary Narandeep (Chintu) for violating party discipline.

As per the directives of the AICC, a Kisan Nyay Satyagraha was being held at the District Congress Party Office under the auspices of the District Youth Congress to support farmers. During this event, while District Congress Party President K.Nagesh Reddy garu, Myself (Corporation DCC President Bobbili Ramakrishna), Telangana State Seed Development Corporation Chairman S. Anvesh Reddy, State Discipline Action Committee Member GV Ramakrishna garu, TPCC General Secretary Ch.Rambhupal garu, State Urdu Academy Chairman Taher Bin Hamdan garu, Nizamabad Mayor Umarani garu, and various Corporators were participating and addressing the Program, Varadabattu Venu Raj, Pundra Sai Kiran, and Narandeep (Chintu), along with a few others, acted with personal agendas.

During the Youth Congress program, they entered into an argument with the leaders present. Despite being warned, they persisted with their own agenda and violated party discipline. Since this incident took place directly in the presence of both District Presidents and the State leadership, action is being taken against them immediately without prior notice.

Consequently, their Primary membership has been cancelled, and they are hereby expelled from the Congress party. From this moment forward, the Congress Party ceases to have any association with these three individuals.

(Bobbili Ramakrishna)
DCC President,
Nizamabad Corporation Congress Committee.

## దళిత రత్న అవార్డు గ్రహీత కోటపాటి రుక్మారావు కి ఘన సత్కారం



ఖమ్మం, నేటి శుభోదయ ::: షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, మహనీయుల జయంతోత్సవ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఇటివల హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు రాష్ట్రస్థాయి "దళిత రత్న" అవార్డు అందుకొని విశిష్ట గౌరవాన్ని పొందారు. విద్యార్థుల సంక్షేమం, హాస్టల్ వ్యవస్థ బలోపేతం, సమాజ సేవలో ఆయన చేసిన విశేష కృషికి ఈ పురస్కారం లభించడం గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా బుధవారం 2025 హెచ్ డబ్ల్యూ ఓస్ (వసతి గృహ సంక్షేమ అధికారులు) బ్యాచ్ తరపున కోటపాటి రుక్మారావు ని హృదయపూర్వకంగా అభినందిస్తూ, వారిచే కేక్ కట్ చేయించి, ఘనంగా సన్మానించడం జరిగింది. వారి సేవా స్ఫూర్తి, సమర్థ నాయకత్వం, సమాజాభివృద్ధి పట్ల ఉన్న అంకితభావం యువతకు ఆదర్శప్రాయమని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు ఎన్. రమేష్, కే. నరేందర్, కే. నరేష్ , సిహెచ్. హనుమంతరావు, ఈ. కృష్ణంరాజు, ఎస్. రాజేశ్వరరావు, పి.శ్రీను బాబు, కే. వెంకటేశ్వర్లు, కె. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో విజయవంతంగా నిర్వహించబడింది.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నడికుడ శివ

**ఐఎన్టియుసి కార్మిక శాఖ మహేశ్వరం నియోజకవర్గము అధ్యక్షులు నడికుడ శివ**



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 08:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లోని కందుకూర్ మరియు మహేశ్వరం మండల కేంద్రంలోని పలు వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినట్లు మహేశ్వరం నియోజకవర్గ ఐఎన్టియుసి కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ తెలిపారు ఈ యొక్క మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ నాగిరెడ్డిపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తీక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## స్మార్ట్ కిడ్జ్ లో సంబురంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**– ప్రత్యేక ఆకర్షణగా విద్యార్థుల ఫోటోలతో మెమెంటోల బహుకరణ**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల బైపాస్ రోడ్డులో గల స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో బుధవారం ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు సంబరంగా జరిగాయి. గత తొమ్మిది సంవత్సరాలుగా స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకుని చివరి ప్రైమరీ విద్యా సంవత్సరం పూర్తి చేసుకున్న శుభసందర్భంగా ఈ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను పాఠశాలలో ఉత్సాహంగా నిర్వహించారు. ప్రైమరీ విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులు ప్రత్యేక గ్రాడ్యుయేషన్ వస్త్రధారణలో నెత్తిపై గ్రాడ్యుయేషన్ టోపీ ధరించి ఈ వేడుకలలో నేత్రపర్వంగా పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందజేశారు. విద్యార్థుల ఫోటోలతో మెమెంటోలు బహుకరించడంతో వారి ఫోటోలతో ఉన్న మెమెంటోను అందుకున్న విద్యార్థులు మురిసిపోయారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్లే గ్రూపులో చేరిన విద్యార్థులు, గత 9 సంవత్సరాలుగా విద్యార్థులు పాఠశాలలో అన్ని తరగతులను పూర్తి చేసుకుని






ఐదవ తరగతిలో గ్రాడ్యుయేషన్ పట్టాలను అందుకోవడం హర్షనీయమన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులను చదువుతోపాటు క్రీడా,సాంస్కృతిక, ఒలంపియాడ్, ఇన్స్పైర్-సైన్స్ ఎక్స్పో, మహనీయుల జయంతోత్సవాలు, పర్వదినాలు, వార్షికోత్సవాలు నిర్వహించి విద్యార్థులను ఆల్రౌండర్లుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. తమ పాఠశాలకు విద్యార్థుల తల్లిదండ్రులు ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా నిలుస్తూ తమ సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నారని, ఇదేవిధంగా భవిష్యత్తులోనూ తమ పాఠశాలకు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి

**: ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**– నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ :::ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ నెలవారీ తనిఖీ చేశారు. ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సైరన్ మొగుతున్నది పరిశీలించారు. భద్రతా సిబ్బంది షిఫ్ట్ ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. తనిఖీ రిజిస్టర్లలో కలెక్టర్ సంతకం చేశారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు తదితరులు ఉన్నారు.



## పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని షటిల్ బ్యాడ్మింటన్ కోర్ట్ ప్రారంభించిన పోలీసు కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్పోర్ట్స్ కాంప్లెక్స్ను సద్వినియోగం చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ఖమ్మం పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా సిటీ అర్మడ్ పోలీస్ హెడ్ క్వాటర్స్ ఆవరణలోని ఇటీవల ప్రారంభమైన స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో అత్యాధునిక హంగులతో నూతనంగా నిర్మితమైన షటిల్ బ్యాడ్మింటన్ కోర్ట్ ను బుధవారం పోలీస్ కమిషనర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ కుటుంబాల కోసం ఆధునిక సౌకర్యాలు, శిక్షణ, కోచింగ్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మానసిక ఉల్లాసంతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. అదేవిదంగా శారీరక దారుఢ్యం కోసం షటిల్ బ్యాడ్మింటన్ కోర్టును పోలీసు సిబ్బందికి అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది, కుటుంబ సభ్యుల ఆరోగ్యం కోసం ఇటువంటి సౌకర్యాలను కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణంలో అహర్నిశలు కష్టపడి పనిచేసిన పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందిస్తూ ప్రశంస పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు (ఏఆర్) కుమారస్వామి, విజయబాబు, ఏఆర్ ఏసిపి లు సుశీల్ సింగ్, నర్సయ్య, ఎస్బి ఏసిపి మహేష్, సిసిఎస్ ఏసీపీ సర్వర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కామరాజు, శ్రీశైలం,సాంబశివరావు సురేష్, నాగుల్ మీరా, ఇన్స్పెక్టర్లు రాజిరెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్ సాగుతో రైతులకు దీర్ఘకాలిక ఆదాయం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**రైతులకు సాంకేతిక సూచనలు, నాణ్యమైన మొక్కల పంపిణీపై దృష్టి**

**పాలకుర్తి మండలం ఈసాల తక్కలపల్లి గ్రామంలో ఆయిల్ పామ్ పంట సాగు పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్- 08,నేటి శుభోదయ:పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఈసాల తక్కలపల్లి గ్రామంలో ఆయిల్ పామ్ పంట సాగు పై బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.....వచ్చే ఖరీఫ్ నాటికి గ్రామంలో అదనంగా 150 ఎకరాల్లో ఆయిల్ పామ్ నాటడమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆయిల్ పామ్ పంట రైతులకు దీర్ఘకాలికంగా అధిక ఆదాయం అందించే లాభదాయక పంటగా నిలుస్తుందని తెలిపారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలను వినియోగించుకొని రైతులు ఆయిల్ పామ్ సాగును విస్తరించాలని సూచించారు.గ్రామంలో సుమారు 150 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుకు రైతులు సిద్ధంగా ఉన్నప్పటికీ, గత రెండు సంవత్సరాలుగా వివిధ కారణాల వల్ల నాటడం జరగలేదని తెలిపారు. వచ్చే ఖరీఫ్ సీజన్లో ఈ 150 ఎకరాల్లో తప్పనిసరిగా కొత్తగా ఆయిల్ పామ్ నాటేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామంలో ప్రస్తుతం 210 మంది రైతులు 312 ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నారని పేర్కొంటూ, ఆయిల్ పామ్ నాటిన మొదటి మూడు సంవత్సరాల్లో మధ్యంతర పంటగా పత్తిని సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని రైతులకు సూచించారు. రైతులకు తక్కువ ఖర్చుతో డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేయడానికి జిల్లా పరిపాలన ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రైతుల అందరికీ విద్యుత్ సరఫరా కల్పించబడుతుందని, 40 శాతం వ్యయాన్ని భరించే రైతులకు బోర్వెల్లు ఏర్పాటు చేయడానికి కూడా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ పంటకు ఎకరాకు నాలుగు సంవత్సరాలపాటు సుమారు రూ.52 వేల విలువైన సబ్సిడీ ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ పంటకు మొదటి విడతగా లబ్ధి పొందిన రైతులు స్వప్న, చంద్రయ్యలకు రూ.43 వేల విలువైన చెక్కులను జిల్లా కలెక్టర్ అందజేశారు. పంట సాగులో శాస్త్రీయ పద్ధతులు అనుసరించడం, నాణ్యమైన మొక్కలను మాత్రమే నాటడం, నీటి నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు. అలాగే రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలు, అవగాహన కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మండల స్థాయిలో సాగు పురోగతిని నిరంతరం పరిశీలిస్తూ, సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## శామీర్పేట్ పరిధిలో 12 ఏళ్ల బాలుడు అదృశ్యం



శామీర్ పేట, ఏప్రిల్ 8:ఓ బాలుడు అదృశ్యమైన సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. తూముకుంట గ్రామానికి చెందిన దెరుహు నిషాద్ (35), కూలీ, తన కుమారుడు కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసుల వివరాల ప్రకారం, నిషాద్ కుటుంబం గత రెండేళ్లుగా తూముకుంట గ్రామంలో నివసిస్తూ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తోంది.ఈ నెల 5వ తేదీ ఉదయం సుమారు 9 గంటలకు నిషాద్, అతని భార్య పనిమీద ఇంటి నుంచి వెళ్లి, సాయంత్రం 6 గంటలకు తిరిగి వచ్చేసరికి చిన్న కుమారుడు ఇంట్లో ఉండగా, పెద్ద కుమారుడు త్రిమ్యాంక్ నిషాద్ (12) ఇంట్లో లేకపోవడం గమనించారు. అనంతరం కుటుంబ సభ్యులు బాలుడిని చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు.అదృశ్యమైన బాలుడు మధ్యస్థ కాయధారణతో, మాధ్యమ వర్ణం, నల్ల జుట్టు కలిగి ఉన్నాడు. అదృశ్యమైన సమయంలో ఎరుపు రంగు టీ-షర్ట్, నల్ల ప్యాంట్ ధరించి ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ మేరకు పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాలుడు ఎక్కడైనా కనిపించినా లేదా ఎటువంటి సమాచారం తెలిసినా సమీప పోలీస్ స్టేషన్కు లేదా శామీర్పేట్ పోలీస్ స్టేషన్కు తెలియజేయాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 8ఎస్ ఎమ్ పి టి 1 అదృశ్యమైన బాలుడు

## బాలాజీ హోమ్స్ సమస్యల పరిష్కారానికి కృషి

**అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి**



శామీర్ పేట, ఏప్రిల్ 8:అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని మజీద్పూర్ బాలాజీ హోమ్స్ కాలనీలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని మున్సిపల్ చైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం కాలనీలో భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు మున్సిపల్ వైస్ చైర్పర్సన్ హేమలత, కౌన్సిలర్లు సరసం వనజా రెడ్డి, దేశమంత రెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అంచెలంచెలుగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇండ్ల కోసం వచ్చిన ప్రజలు సమస్యలను కూడా ఎదుర్కొంటున్న పరిస్థితి ఏర్పడిందని, వాటిని ఒక్కొక్కటిగా అధిగమించేందుకు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో షామీర్పేట్ మండలం మాజీ రైతు సేవా సహకార సంఘం అధ్యక్షుడు కమతం కృష్ణారెడ్డి, మజీద్పూర్ మాజీ ఎంపీటీసీ సరసం అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లేష్, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తునికి బిక్షపతి, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తునికి రమేష్, నాయకులు భాస్కర్ గౌడ్, నర్సింగరావు, మున్సిపల్ ఇంజనీర్ సనా, మున్సిపల్ అధికారి వేణుగోపాల్, కాలనీ అధ్యక్షుడు కే సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కే దాస్ తదితర కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు. 8ఎస్ ఎమ్ పి టి 2 భూగర్భమైన పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి తోపాటు స్థానిక కౌన్సిలర్లు తదితరులు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**: సిపిఐ నేత మహమ్మద్ సలాం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వం ఇచ్చిన హామీలను 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని పేదలకు సన్నబియం సాకుతో మాయచేస్తున్నారని కేవలం మాయమాటలతో మభ్య పెడుతున్నారని కేవలం వర్గపోరుతో సరిపెట్టుకున్నారని ప్రజలు బలి పశువులు అవుతున్నారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మహమ్మద్ సలాం అన్నారు. బుధవారం ఇంటి, ఇంటికి కార్యక్రమంలో భాగంగా శ్రీరామ్ నగర లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లా మాత్రం అభివృద్ధి నోచుకోవడం లేదు అని అన్నారు. కేవలం ఉన్న వాటిని అభివృధి పేరుతో కూలగొట్టడం అరాచకాలు సృష్టిస్తున్నారని సలాం అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, టూ టౌన్ కార్యదర్శి యానాల సాంబశివరెడ్డి, నాయకులు షేక్ చానా, రాజు, అల్లుడు దుర్గ, లాలూ తదితరులు పాల్గొన్నారు.

## చెలరేగుతున్న వేటగాళ్ల ఆగడాలకు అడ్డే లేదా


**మందు గుండు పేలి అవుకు తీవ్ర గాయాలు**



ఇబ్రాహీంపట్నం(నేటి శుభోదయ) ప్రతినిధి ఏప్రిల్ 8: ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాలలో అడవి పందుల కోసం పెట్టిన మందు గుండు పేలి అవుకు తీవ్ర గాయాలు అయ్యిన సంఘటన ఇబ్రహీం పట్నం మండలంలో షెరిగూడలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే శేరిగూడ చెందిన శ్రీనివాస్ రెడ్డికి నాలుగు ఆవులు ఉన్నాయి నిన్న పశువులు మేస్తుండగా మందు గుండు సామాగ్రి పేలి అవుకు తీవ్ర గాయాలు అయ్యాయి. రైతు వెంటనే ఇబ్రాహీంపట్నం పోలీస్ స్టేషన్ పిర్యాదు చేశాడు.అవును మా సరస్వతి వెటర్నరీ హాస్పిటల్ చారిటీ టబుల్ సొసైటీకి అప్పగించాడు. ఆవు సుమారుగా 60,000 రూపాయల విలువ ఉంటుందని రైతు తెలిపారు. అడవి పందుల కోసం పెట్టిన వేటగాళ్లను పట్టి చట్టాన్ని కప్పచెప్పాలి. అదేవిధంగా నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని రైతు శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు తత్తర పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి రైతులు కూడా ఆందోళనలతో డిమాండ్ చేస్తూ వేటగా లాగడాలను కట్టువేయాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తూ మాకు తగిన న్యాయం చేయాలని రైతు శ్రీనివాసరెడ్డి కోరారు.



## వివిధ వివాహ వేడుకలలో పాల్గొన్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 08:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పలు గ్రామాలలో వివిధ వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి యొక్క కార్యక్రమంలో.. మాణిక్యమ్మ గుడా గ్రామ సర్పంచ్ జెన్నపల్లి పద్మకృష్ణ మరియు గ్రామ పాలకవర్గం సభ్యులు నాయకులు కుటుంబ సభ్యులు మండల నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

## మూడుచింతలపల్లి పీహెచ్సీపై అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



శామీర్ పేట , మూడుచింతలపల్లి, ఏప్రిల్ 8:మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కామిడి వీరారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) ఫైజాన్ అహ్మద్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జాము రవి ఆయనతో కలిసి పీహెచ్సీ కార్యకలాపాలను పరిశీలించారు.కేంద్రంలో నిర్వహిస్తున్న రోజువారీ ఓపీ రికార్డులు, ఇతర పరిపాలనా రికార్డులను ఆయన సవివరంగా తనిఖీ చేశారు. గర్భిణీ స్త్రీలతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం డ్రగ్ స్టోర్ గది, ల్యాబొరేటరీ విభాగాలను పరిశీలించి, ల్యాబ్ టెక్నీషియన్లతో మాట్లాడి సేవల స్థితిగతులపై ఆరా తీశారు.ఆరోగ్య కేంద్రంలో శుభ్రత, సేవల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా. దమయంతి, ఆర్వో హర్షద్, మేనేజర్ ఉష, ఆర్ఐలు రాజేశ్వర్ రెడ్డి, గౌతమి, శానిటేషన్ సూపర్వైజర్ మోహన్ సింగ్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## నేరేడ్మెట్లో అక్రమ పిడిఎస్ బియ్యం పట్టివేత



నేరెడ్ మెట్, ఏప్రిల్ 8:నేరేడ్ మేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఓటీ బృందం మరియు నేరేడ్మెట్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీలలో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నాగాయన్పల్లి తండా (తుర్కపల్లి)కు చెందిన బానోతు ఈశ్వర్ (23), బానోతు కవిత (57) మరియు ఒక మైనర్ బాలుడు గురువారం ఉదయం సుమారు 9.30 గంటల సమయంలో న్యూ విద్యానగర్ ప్రాంతంలో అశోక్ లేలాండ్ గూడ్స్ ఆటోలో 96 బస్తాల పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. సమాచారం మేరకు దాడి నిర్వహించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రజల కోసం ఉద్దేశించిన పిడిఎస్ సరుకులను అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.



## 8 సంవత్సరాల నిరీక్షణ ధర్మం వైపు న్యాయస్థానం

### క్రిస్టియన్ మత మార్పిడిని అడ్డుకున్నందుకు ఏడుగురిపై క్రిస్టియన్ ఎస్సీ అట్రాసిటీ కేసు

### -8 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో హిందూ ధర్మం గెలుపు



నేటిశుభోదయ:తలకొండపల్లి (ఏప్రిల్ 08)ఫ రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పోలీస్ స్టేషన్ లో పరిధిలోని వెల్జాల్ గ్రామంలో 2018 సంవత్సరంలో క్రిస్టియన్, ఎస్సీ, అట్రాసిటీ కేసు (1) తిరుమణి రాఘవేందర్ గౌడ్ (02) రాచమల్ల భాస్కర్ (03) విజయ్ కుమార్ యాదవ్(04) ఆయిల్ శ్రీశైలం గౌడ్(05) రాఘవేందర్ యాదవ్(06) ఆయిల్ నిరంజన్ గౌడ్(07) శేఖర్ రెడ్డి పైన నమోదైన కేసుపై 8 సంవత్సరాలుగా విచారణ జరిపించి సరైన సాక్షాదారాలు లేని కారణంగా అన్యాయంగా కేసు పెట్టడం గ్రహించిన న్యాయస్థానం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును తేదీ-08-04-2026 రోజు కేసును కొట్టివేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ యువకులు మాట్లాడుతూ ధర్మో రక్షతి రక్షితః అధర్మంపై ధర్మం గెలిచింది.అక్రమ క్రిస్టియన్ ఎస్సీ అట్రాక్సిటీ కేసుపై 8 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో విజయం సాధించడం సంతోషంగా ఉంది. గ్రామంలో మతమార్పిడులకు తావు లేకుండా భవిష్యత్తులో మతమార్పిడిలు చేసే వారి పైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నమని తెలిపారు.అనంతరం ఈ కేసు విషయంలో ధర్మం కోసం కేసు వాదించి గెలిపించిన అడ్వకేట్ విజయేందర్ ని సన్మానించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.



## రాష్ట్ర స్థాయి లో అవార్డులు సాధించిన వైద్య బృందానికి అభినందనలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్ , ఏప్రిల్-08, నేటి శుభోదయ:ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వైద్య విధాన పరిషత్ అవార్డుల్లో భాగంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నాలుగు అవార్డులు సాధించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా ఆసుపత్రి వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ అవార్డుల్లో భాగంగా సూపరింటెండెంట్, సివిల్ సర్జన్ (అనస్తీషియా విభాగం) డాక్టర్ కే. శ్రీధర్ గారు ప్రథమ అవార్డు అందుకున్నారు. అలాగే 3 వేలకుపైగా ఆరోగ్యశ్రీ కేసులు నిర్వహించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచినందుకు రెండవ అవార్డు లభించింది. తెలంగాణ డయాగ్నస్టిక్ సేవల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించినందుకు మూడవ అవార్డు అందుకోగా, రేడియాలజీ విభాగం తరపున డాక్టర్ సంధ్యారాణి నాలుగో అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా వైద్య బృందం తమకు లభించిన అవార్డులను జిల్లా కలెక్టర్ కి చూపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తన చాంబర్‌లో సూపరింటెండెంట్‌ను, వైద్యులను, నర్సింగ్ సిబ్బందిని, పారామెడికల్ సిబ్బందిని, సపోర్టింగ్ మరియు సానిటేషన్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ..... పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణమని తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా నాణ్యమైన వైద్య సేవలను అందిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని వైద్య సిబ్బందిని ప్రోత్సహించారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న ఉచిత, నాణ్యమైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## గోదావరి పుష్కరాల నాటికి తొలి దశ ఆలయ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

### ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్...




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 08,( నేటి శుభోదయ), భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆలయ అభివృద్ధి పనుల పురోగతిపై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఆర్కిటెక్ట్ కృష్ణమూర్తి కలిసి బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, దేవస్థానం ఈవో దామోదర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి పనులను చేపడుతోందని తెలిపారు. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చేతుల మీదుగా అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు.మూడు దశలలో చేపట్టనున్న ఈ ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా మొదటి దశ పనులను గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేసే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. ఇందుకోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు తక్షణమే పూర్తి చేసి, వచ్చే వారంలోనే నిర్మాణ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అభివృద్ధి పనుల ప్రారంభానికి ముందు నిత్యకళ్యాణ మండపం, దాసాంజనేయస్వామి మండపం, చిత్రకూట మండపం, దేవస్థానం కార్యాలయం, తూర్పు ప్రసాద కౌంటర్లు, మ్యూజియం, అద్దాల మండపం వంటి నిర్మాణాలను తొలగించాల్సి ఉండటంతో పాటు, ఆలయ నిత్య కార్యక్రమాలకు ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ భవనాల ఏర్పాటును వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. పనులకు అవసరమైన టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, నిర్దేశిత కాలవ్యవధిలో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆలయ అభివృద్ధి పనులతో పాటు గోదావరి పుష్కరాల నిర్వహణకు అవసరమైన అన్ని సదుపాయాలను సమకూర్చుతూ, పుష్కర ఘాట్ల నిర్మాణం వంటి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూలి దేవస్థానం ఆలయ అభివృద్ధి పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తామని, ఇందుకోసం ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమిస్తామని కలెక్టర్ వెల్లడించారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడుతూ పనుల అమలులో ఎటువంటి ఆలస్యానికి తావు లేకుండా వేగవంతంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పనుల పురోగతిలో ఎక్కడైనా ఆలస్యం తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు.అదేవిధంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకొని, పనులను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం లో ఆర్ అండ్ బి ఈ ఈ నాగేశ్వరావు, దేవస్థానం డి ఈ రవీంద్రనాథ్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పాదచారి మార్గాల ఆక్రమణల తొలగింపు




మల్కాజిగిరి, ఏప్రిల్ 8:(నేటి శుభోదయ )ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మల్కాజిగిరి పరిధిలో విస్తృత స్థాయిలో పాదచారి మార్గాలపై ఉన్న ఆక్రమణలను అధికారులు తొలగించారు. మల్కాజిగిరి ఎక్స్ రోడ్ నుంచి ఆనంద్‌బాగ్ వరకు అనుటెక్స్ మార్గం మీద కొనసాగిన ఈ ప్రత్యేక చర్యలో లా అండ్ ఆర్డర్ పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది సమన్వయంతో పాల్గొన్నారు.ప్రధాన రహదారులపై పాదచారి మార్గాలను ఆక్రమిస్తూ ఏర్పాటు చేసిన తాత్కాలిక నిర్మాణాలు, వ్యాపార స్టాళ్లు, అనధికార వస్తువులను తొలగించి మార్గాలను స్వేచ్ఛగా మార్చారు. ఈ చర్యలతో ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు పాదచారులకు సౌకర్యవంతమైన రాకపోకలు సాధ్యమవుతాయని అధికారులు తెలిపారు.ప్రముఖ మార్గాలలో ఆక్రమణలు పెరగడంతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని గుర్తించి ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆక్రమణలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజల సహకారంతో నగరాన్ని శుభ్రంగా, సక్రమంగా నిర్వహించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం కొనసాగుతుందని అధికారులు పేర్కొన్నారు.

# తాగునీరు, వైద్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి

### మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్. దిశా సర్వసభ్య సమావేశంలో అభివృద్ధి పనులపై సమగ్ర సమీక్ష. ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘు రామ్ రెడ్డి.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 08,( నేటి శుభోదయ), దిశా సర్వసభ్య సమావేశం బుధవారం జిల్లా కేంద్ర ఐడీఓసీ కార్యాలయం లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఎంపీ రామ సహాయం రఘు రామ్ రెడ్డి అధ్యక్షత వహించారు, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ కో-చైర్మన్‌గా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆది నారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, కొత్తగూడెం మున్సిపల్ మేయర్ మూడ్ గణేష్, అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, దిశా కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు.సమావేశంలో గత దిశా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు, వివిధ శాఖల అభివృద్ధి పనుల పురోగతి సమగ్రంగా సమీక్షించ బడింది. ఎంపీ రామ సహాయం రఘు రామ్ రెడ్డి జిల్లా అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువుల్లో పూర్తి చేయాలని, ప్రతి శాఖ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పనుల పురోగతిని నివేదికల రూపంలో ఎప్పటికప్పుడు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ పనులను వేగవంతం చేసి, గత నిర్ణయాలను తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టంగా సూచించారు. ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి మాట్లాడుతూలి ఉపాధి హామీ పథకం లో భాగంగా గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇస్తుందని, ఇప్పుడు కేవలం 60 శాతం మాత్రమే ఇచ్చే విధంగా మార్పు వచ్చి, మిగిలిన 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. అదేవిధంగా గృహ నిర్మాణ శాఖలో అనేక మార్పులు రావడం వలన పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో సమస్యలు తలెత్తుతున్నాయని, ఈ సమస్యల పరిష్కారం కోసం సమగ్ర చర్చ జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కీలకమని, ప్రతి పథకం లక్ష్యాలకు అనుగుణంగా లబ్ధిదారులకు సమయానికి ప్రయోజనాలు చేరేలా పర్యవేక్షణ పెంచాలని సూచించారు. వేసవి కాలంలో తాగునీటి సరఫరా, వైద్య సేవలు, విద్యుత్ వంటి ప్రాథమిక సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.మణుగూరు, ఇల్లందు, భద్రాచలం, కొత్తగూడెం తదితర ప్రాంతాల ప్రభుత్వ ఆసుపత్రుల పరిశుభ్రత, ఆహార నాణ్యత, మరుగుదొడ్ల నిర్వహణ, అంబులెన్స్, డయాలసిస్ సేవల విస్తరణ, సికిల్ సెల్ అనీమియా, హెచ్పీవీ వ్యాక్సిన్ అవగాహన కార్యక్రమాల పై అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలి అని సూచించారు. మిషన్ భగీరథ, అమృత్ పథకాల కింద తాగునీటి సరఫరా మరియు పైప్‌లైన్‌లీకేజీలను తొలగించడానికి ముందస్తు చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీలలో త్రాగునీటి సరఫరా పనులను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు.జాతీయ రహదారులు, ఆర్ & బి, విద్యుత్ శాఖల పనుల ఆలస్యంపై ఆగ్రహం వ్యక్తం చేసి, ఐటీడీఏ నిధులతో చేపట్టిన పనులలో ఆలస్యానికి కారణాలను వివరించాలని అధికారులు నివేదికలు సమర్పించాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కేంద్ర నిధులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ , కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమగ్రంగా చర్చించి, అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, మారుమూల ప్రాంతాల వరకు త్రాగునీటి సరఫరా కల్పించాలని, ఆసుపత్రుల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువుల్లో పూర్తి చేయడం కోసం సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. దిశా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ప్రాధాన్యతగా తీసుకుని వాటి అమలును వేగవంతం చేయాలని, ప్రతి శాఖ తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు లబ్ధిదారుల కు సకాలంలో చేరేలా పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని, పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సరఫరా, వైద్య సేవలు, విద్యుత్ వంటి ప్రాథమిక సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.శాసన సభ్యులు తమ నియోజకవర్గ పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల పురోగతిపై అధికారులు సమగ్ర వివరణ ఇవ్వాలని కోరారు. అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు తదితరులు తమ నియోజకవర్గాల్లో పథకాల అమలు స్థితిగతులపై అధికారుల నుంచి సవివర నివేదికలు కోరారు. ఈ సమావేశంలో ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, అశ్వరావుపేట మున్సిపల్ చైర్ పర్సన్ శశికళ, డి ఆర్ డి ఓ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు, దిశా కమిటీ సభ్యులు బుర్ర సురేష్, యేసుమని, స్వర్ణ జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో ఆరోగ్య అవగాహన వారోత్సవాలను ప్రారంభించిన కలెక్టర్ సి నారాయణరెడ్డి




రంగారెడ్డి,ఏప్రిల్08(నేటి శుభోదయ):గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సరైన వైద్య సేవలు పొందాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మార్చి 6 నుండి11వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన వారోత్సవాలలో భాగంగా బుధవారం ఆరోగ్య శాఖ,మహిళా,శిశు సంక్షేమ శాఖల అధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం ఎలిమి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో ఏర్పాటు చేసిన సురక్షిత మాతృత్వ దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..పూర్వకాలంలో శారీరక వ్యాయామం ఉండేదని,కానీ మారుతున్న అలవాట్లకు అనుగుణంగా శారీరక వ్యాయామం తగ్గిందని,దీనికి తోడు మానసిక ఒత్తిడి ప్రతి ఒక్కరిలో పెరగడంతో చిన్న వయస్సులోనే వాధ్యులబారిన పడటం జరుగుచున్నదని అన్నారు.నేటి సమాజంలో సంపద కన్నా ఆరోగ్యమే ముఖ్యమని,ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు.గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు,సరైన పోషకాహారం తీసుకుంటూ ఆశ వర్కర్ల సహాయంతో మెరుగైన వైద్య సేవలు పొందాలని,ప్రభుత్వ ఆసుపత్రిలలో జరుగుతున్న ప్రసవాలు రంగారెడ్డి జిల్లాలో 57శాతం ఉందని తెలిపారు.ఎక్కువ మొత్తంలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని,శిశు మరణాల రేటును పూర్తిగా తగ్గించాలని వైద్య అధికారులకు సిబ్బందికి సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రులలో ఒక మహిళకు గర్భ నిర్ధారణ అయిన నాటి నుండి ప్రసవం అయ్యే వరకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి,మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు.అదేవిధంగా రాష్ట్ర,జిల్లాలోనే కాకుండా గ్రామీణ ప్రాంతాలతో కూడా ప్రబలుతున్న డ్రగ్స్ సంస్కృతిని గురించి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలకు,ఏఎన్ఎంలకు సూచించారు.అనంతరం ఎలిమి ప్రాథమిక కేంద్రంలో హెచ్ పి వి వ్యాక్సిన్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి వాక్సిన్ వేసుకున్న వారికి సర్టిఫికేట్ అందచేశారు.ఈ వ్యాక్సిన్ వల్ల మహిళల్లో సాధారణంగా వచ్చే గర్భాశయ ముఖ క్యాన్సర్ నుండి నివారించడానికి వాడతారని తెలిపారు. హెచ్ పి వి అనే వైరస్ వల్ల వచ్చే ఇతర క్యాన్సర్లను తగ్గిస్తుందని తెలిపారు.ముఖ్యంగా మహిళలు ఆరోగ్యాన్ని రక్షిస్తుందని,9 నుండి 14 సంవత్సరాల బాలికలకు అత్యంత మంచిదని తెలిపారు.ఈ టీకా పూర్తిగా సురక్షితమైనదని,ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదించినదని,జిల్లా వైద్యం,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉందని తల్లిదండ్రులు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో జరుగుతున్న ప్రసూతి సేవలు,ప్రసవానంతర సేవలు సంపూర్ణంగా అందిస్తున్నామని,జిల్లాలో మాతృ మరణాలు సంఖ్య గణనీయంగా తగ్గిందని,హెచ్ పి వి హ్యూమన్ పాపిలోమా వైరస్ అనే వ్యాక్సిన్ రంగారెడ్డి జిల్లాలో 22 సెంటర్లలో ప్రారంభించినట్లు జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి రంగారెడ్డి జిల్లా డాక్టర్ లలితా దేవి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదమ్, పిడి డి ఆర్ డిఓ,సీడీపీఓ శ్రీలత,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రాధిక డాక్టర్ పూనం,డిప్యూటీ డిఎంహె చ్ ఓ డాక్టర్ లక్ష్మీప్రసన్న,వైద్యాధికారులు డాక్టర్ మోహన్ డాక్టర్ రాజలక్ష్మి డాక్టర్ సంతోషి డెమో శ్రీనివాసులు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సోయాబీన్ పంట పరిశోధనలు,సాగుపై వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రారంభమైన మూడు రోజుల వార్షిక సమావేశాలు

### 2047 కల్లా సోయాబీన్ లో 40 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధించాలనే లక్ష్యం. సోయాబీన్ ఉత్పాదకతలో అగ్రస్థానంలో తెలంగాణ.




రాజేంద్రనగర్, ఏప్రిల్08( నేటి శుభోదయ): సోయాబీన్ పంట పై 56వ అఖిలభారత సమన్వయ పరిశోధన పథకం వార్షిక సమావేశాలు హైదరాబాదులో నిర్వహిస్తున్నారు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం,ఇండోర్ లోని జాతీయ సోయాబీన్ పరిశోధనా సంస్థ సంయుక్తంగా ఈ సమావేశాలను నిర్వహిస్తోంది. ఈ సమావేశాల రెండవ రోజున రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని, అలాగే సోయాబీన్ పంట విస్తీర్ణం పెంపునకు కూడా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని వివరించారు పంటల మార్పిడిలో భాగంగా ప్రత్యామ్నాయ పంటగా సోయాబీన్ సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. సోయాబీన్ పంట ఉత్పాదకతలో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉన్నప్పటికీ,పంట విస్తీర్ణంలో కొంత వెనుకబడి ఉందని,2047 కల్లా సోయాబీన్ విస్తీర్ణం కూడా గణనీయంగా పెంచేందుకు తగిన కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. సోయాబీన్ పంటలో అధిక దిగుబడి,ఉత్పాదకత నిచ్చే వంగడాల రూపకల్పన జరగాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.తద్వారా రైతులకు ఆదాయం పెరగడానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు. అలాగే వాతావరణ మార్పులను తట్టుకునే వంగడాల అభివృద్ధి ఎంతో అవసరమని,అధిక నీటి ఒత్తిడిని తట్టుకునే రకాల రూపకల్పన కూడా సోయాబీన్ లో అవసరం ఉందని ఆయన వివరించారు.ఈ మూడు రోజుల సమావేశాల్లో వచ్చే సూచనలను రాష్ట్ర ప్రభుత్వం స్వీకరిస్తుందని చెప్పారు.సోయాబీన్ అఖిల భారత సమన్వయ పథకం ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ కే హెచ్ సింగ్,ప్రాజెక్ట్ పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రపంచంలో సోయాబీన్ విస్తీర్ణం ఉత్పత్తిలో భారతదేశం ఐదవ స్థానంలో ఉందని,అయితే, ఉత్పాదకతలో మాత్రం వెనకబడి ఉందని తెలిపారు. సోయాబీన్ పంట సాగులో 1999 వ సంవత్సరం గోల్డెన్ పీరియడ్ అని చెప్పవచ్చని,ఆ ఏడాది ఎంతో పురోగతిని సాధించినట్లు వివరించారు.సోయాబీన్ సాగులో అనేక ఒడిదుడుకులు ఉన్నాయని,ఒక స్థిరత్వాన్ని చేరుకోలేకపోతున్నట్లు తెలియజేశారు. సోయాబీన్ ఉప ఉత్పత్తులను కేవలం పశుదానాగా మాత్రమే వాడుతున్నారని, అయితే ఇది ప్రోటీన్ రూపంలో ఆహారంగా పొందడానికి అనుకూలమని,ఇందులో ఎన్నో పోషకాలు ఉన్నాయని ఆయన తెలిపారు.సోయాబీన్ పంట సాగు వల్ల భూసారం పెరగడమే కాకుండా,ప్రకృతి వైపరీత్యం తట్టుకునే సహజత్వాన్ని కలిగిన గుణం ఉందని వివరించారు.పంట విస్తీర్ణం పరంగా తెలంగాణ వెనుక బడి ఉన్నప్పటికీ, ఉత్పాదకతలో మాత్రం ముందంజలో ఉందని వివరించారు.2047 సంవత్సరాని కల్లా దేశంలో40 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించడమే కాకుండా,30 క్వింటాళ్ల ఉత్పాదకతను సాధించేందుకు లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు ఆయన తెలియజేశారు. సోయాబీన్ పంటపై జరుగుతున్న ఈ మూడు రోజుల సమీక్ష సమావేశాలకు సంబంధించిన వివరాలను విశ్వవిద్యాలయం పరిశోధనా సంచాలకులు డాక్టర్ బలరాం వివరించారు. ఈ కార్యక్రమంలో భారతనూనె గింజల పరిశోధన సంస్థ సంచాలకులు డాక్టర్ ఆర్కే మాతూర్, మాజీ ఉపకులపతి ఎస్ కె రావు తదితరులు పాల్గొన్నారు.దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన శాస్త్రవేత్తలు ఈ సమన్వయ పథకం వార్షిక సమావేశంలో పాల్గొంటున్నారు.ఈ సమావేశాలు రేపటితో ముగుస్తున్నాయి.



## యాప్రాల్ డివిజన్‌లో రూ.33 లక్షల సీసీ రోడ్ల ప్రారంభం



నేరెడ్‌మెట్, ఏప్రిల్ 8:నేరెడ్‌మెట్ పరిధిలోని యాప్రాల్ డివిజన్‌లో రామ హౌసింగ్ కాలనీలో రూ.33 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను బుధవారం ప్రారంభించారు.ఎంపీ ఈటల రాజేందర్, మాజీ కార్పొరేటర్ కోతపల్లి మీనా ఉపేందర్ రెడ్డి పాల్గొని రోడ్లను ప్రారంభించారు.కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి సంబంధించి జోనల్ కమిషనర్, కమిషనర్‌లకు వినతి పత్రాలు సమర్పించి అనుమతులు పొందినట్లు తెలిపారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ పనులు పూర్తవడంతో కాలనీ ప్రజలు ఉపశమనం పొందారు. గతంలో రహదారి దుస్థితి కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు పేర్కొన్నారు.ఈ పనులు పూర్తయ్యేలా నిరంతర ఫాలోఅప్ చేసి సాధించడంలో ఎంపీ ఈటల రాజేందర్, మాజీ కార్పొరేటర్ కోతపల్లి మీనా ఉపేందర్ రెడ్డి కీలక పాత్ర పోషించారని కాలనీ వాసులు అభినందించారు. వారి కృషికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి బీజేపీ సీనియర్ నాయకుడు కోతపల్లి ఉపేందర్ రెడ్డి, సత్యనారాయణ, భాస్కర్ గౌడ్, లడ్డూ, శ్యామ్, పరాస్ జైన్, ఆకారం సాయి, అభినవ్ గుప్తా, సుధర్శిణి, ధనలక్ష్మి, శుభ మెనన్, మరియో తదితర కాలనీ సభ్యులు పాల్గొన్నారు.



### బికొడుకు మిస్సింగ్.. తండ్రి ఆత్మహత్య..

# బావిలో ఇద్దరి మృతదేహాలు




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 08:కుమారుడు కనిపించడం లేదని మనస్థాపానికి గురైన ఓ తండ్రి వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కుమారుడు కనిపించడం లేదని మనస్థాపానికి గురైన ఓ తండ్రి వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని శవాన్ని తీసేందుకు బావిలోకి దిగిన అగ్నిమాపక సిబ్బందికి తండ్రి శవంతో పాటు కుమారుని శవం సైతం లభించింది. ఈ దురదృష్టకరమైన సంఘటన కేశంపేట మండలం సంతాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. కేశంపేట సీఐ నరహరి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన తూర్పాటి యాదయ్య (40) ఉపాధి నిమిత్తం కుటుంబంతో కలిసి గత రెండు నెలల క్రితం సంతాపూర్ గ్రామానికి చెందిన రఫిఖ్ వ్యవసాయ క్షేత్రంలో పని చేసేందుకు వెళ్లాడు.ఈనెల 4వ తేదీన యాదయ్య పెద్ద కుమారుడు కన్నయ్య (11) కనిపించకుండా పోయాడు. కుమారుడు కనిపించడం లేదని ఈనెల 5వ తేదీన కేశంపేట పోలీస్ స్టేషన్ వంం ఫిర్యాదు చేశారు.కుమారుడు తప్పిపోయాడని మనస్థాపానికి గురైన యాదయ్య సోమవారం మధ్యాహ్నం తాను పనిచేస్తున్న వ్యవసాయ క్షేత్రంలోని బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయాన్ని స్థానికులు పోలీసులకు తెలియజేయడంతో అగ్నిమాపక సిబ్బందితో కలిసి పోలీసులు బావిలో గాలింపు నిర్వహించగా మృతుడు యాదయ్యతో పాటు బాలుడు కన్నయ్య మృతదేహం సైతం బావిలో లభించాయి. ప్రాథమిక విచారణలో కన్నయ్య ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడని, కొడుకు కనిపించడం లేదని మనస్థాపానికి గురైన తండ్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడని సీఐ తెలిపారు. జరిగిన సంఘటన పై కేశంపేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఐలాపూర్ భూముల్లో హైడ్రాకు

### అడుగుపెట్టే హక్కు లేదు

### ..న్యాయవాది ముఖిమ్ ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశము . పాల్గొన్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



అమీన్ పూర్ : ఏప్రిల్ 8 (నేటి శుభోదయ):బడుగు బలహీనవర్గాల భూములపై కన్నేసిన రేవంత్ సర్కార్ హైడ్రా పేరుతో దోపిడీకి పాల్పడుతుందనిన్యాయవాది ముఖిమ్ అన్నారు. హైడ్రాపై ధ్వజమెత్తిన న్యాయవాది ముఖీమ్ మాకు అనుకూలమైన డిక్రీ ఉందని రెవెన్యూ అధికారులు,హైడ్రా అధికారులు ఐలాపూర్ భూములలో ప్రవేశించే హక్కు లేదన్నారు. ఐలాపూర్ భూముల్లో హైడ్రా అధికారులు తమ వాహనాలతో నిత్యం తిరుగుతూ గ్రామస్తులను ఆ భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్న రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ముఖీమ్ ఆరోపించారు. కోర్టు పరిధిలో ఉన్న ఐలపూర్ భూములపై డ్రోన్ల ద్వారా నిఘా పెట్టిన అమీన్ పూర్ రెవెన్యూ అధికారుల చర్యలను ఖండిస్తున్నామని తెలిపారు. సంవత్సరం క్రితం ఐలాపూర్ రాజగోపాల్ నగర్ పేరుతో నూతనంగా ఏర్పడిన సొసైటీ హైడ్రా అధికారి రంగనాథ్ తో కలిసి ఐలాపూర్ భూములలో భారీ భూకుంభకోణానికి తెరలేపినట్లు తమకు విశ్వసనీయ సమాచారం ఉందని త్వరలోనే ఆ గుట్టు రట్టు చేస్తామని ముఖీమ్ అన్నారు. ఐలాపూర్ భూముల వ్యవహారంలో రిట్ అప్పీల్ పెండింగ్ ఉందని రిట్ అప్పీల్ ద్వారా హైడ్రా అధికారులు ఐలపూర్ భూముల్లోకి ప్రవేశించకూడదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ హైడ్రా అధికారి రంగనాథ్ జోక్యం తగదని హైడ్రా తన నిబంధనలకు లోబడి పనిచేయాలని సూచించారు. గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎవరూ హైడ్రాకు భయపడవద్దని న్యాయస్థానాలు మనకు రక్షణ కవచంలా ఉన్నాయని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఐలాపూర్ భూముల రైతుల పక్షాన గళం వినిపించేందుకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ ఐలాపూర్ భూముల వ్యవహారంలో హైడ్రా, రెవెన్యూ అధికారులు నిబంధనలకు అనుగుణంగా సంయమనంతో పనిచేసే విధంగా ఆయా శాఖలను కట్టడి చేయాలని గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేయకుండా కేసులు తుది తీర్పు వచ్చేంతవరకు రైతులను ఇబ్బంది పెట్టకుండా వ్యవహరించే విధంగా ఆదేశాలు ఇవ్వాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించారు. కోర్టు పరిధిలో లేని వివాదాస్పదం కాని భూముల వ్యవహారంలోకి హైడ్రా, రెవెన్యూ, రాష్ట్ర ప్రభుత్వం కలుగజేసుకోవద్దని ఎమ్మార్పీఎస్ తరఫున విజ్ఞప్తి, సూచన చేశారు. రైతులకు ఉండే చట్టబద్ధమైన హక్కులను హైడ్రా కాలరాయొద్దని ఆ భూములలో వ్యవసాయం, నిర్మాణాలు చేసుకునే హక్కులు వారికి ఉంటాయని ప్రభుత్వాన్ని ఉద్దేశించి రైతుల తరఫున హితవు పలికారు. హైడ్రా పరిధిని ప్రశ్నిస్తూ నిబంధనలకు అనుగుణంగా ఈ సంస్థ పని చేస్తుందా లేదా అనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష చేయాలని కోరారు. హైడ్రా తన పరిధి మించి వ్యవహరిస్తుందని ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో దానిని అరికట్టే బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిధిలో ఉన్నదని అన్నారు. హైడ్రా తన పరిధిని విస్మరించి వ్యవహరించదానికి రాష్ట్ర ప్రభుత్వం వెన్నంటి ఉన్నదని వినిపిస్తున్న ఆరోపణలకు అవకాశం ఇవ్వకుండా పారదర్శకతను నిరూపించుకునే అవసరం ఎంతైనా ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి మందకృష్ణ మాదిగ అన్నారు. ఈ కార్యక్రమంలో ఐలాపూర్ రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక ఆరోగ్య వారోత్సవాల కార్యక్రమం

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ -08,నేటి శుభోదయ:పెద్దపల్లి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఆరోగ్య వారోత్సవాల యందు పి.సి.పి.యన్.డి.టి. అడ్వైజరి కమిటి సమావేశంను డా. కె.ప్రమోద్ కుమార్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 33 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ అయినాయి అన్నారు. వీటిలో ప్రతి నెల 5 నుండి10 కేంద్రాలను తనిఖీ చేస్తూ, అన్నీ కేంద్రాలు తనిఖీ అయ్యేలా చూస్తున్నాము అని అన్నారు. ఈ నెల కూడా తనిఖీ నిర్వహించాము అని అన్నారు. గర్భస్థ శిశు వు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం -1994 (పి. సి. పి. ఎన్.డి.టి.) ప్రకారం పుట్ట బోయే బిడ్డ అడ, మగ అని చెప్పడం నేరం. లింగ నిర్ధారణ చేసిన వారికి, చేయుమని అడిగిన వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.10,000/-ల జరిమానా విదించడం జరుగుతుందని అన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం ను పకడ్బందిగా అమలు చేయుచున్నాము అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో గర్భిణులకు చేసే స్కానింగ్ వివరాలను కూడా ఫారం ఎఫ్ నింపడం ద్వారా వారి వివరాలను పొందుపరిచాలని కమిటీ సభ్యులు అన్నారు.ఈ సమావేశంలో డాక్టర్ వి వాణిశ్రీ ప్రోగ్రాం అధికారి (ఎం ఎచ్ ఎన్) డాక్టర్ బి శ్రీరాములు డిప్యూటీ డి.ఎం.ఎచ్.ఓ, డా . బి కిరణ్ ప్రోగ్రాం అధికారి, డా.యం.అనూష రెడ్డి, పిల్లల వైద్య నిపుణులు, శ్రీ కె. రాజగోపాల్, రెడ్ క్రాస్ సోసైటి, అద్యక్షులు, స్వప్న జిల్లా సమైక్య అధ్యక్షురాలు, ఎస్.వెంకటేశ్వర్లు , జిల్లా మాస్ మీడియా ఉప అధికారి పాల్గోన్నారు.

## మంథని మండల బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు



మంథని , ఏప్రిల్ 08,నేటి శుభోదయ: పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశాల మేరకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం మరియు జిల్లా మహిళా సాధికారత కేంద్రం సౌజన్యంతో మంథని మండల బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు కోసం సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా బాలల సంక్షేమం, రక్షణకు సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ముఖ్యంగా బాల్య వివాహాలు, బాల కార్మికులు , బడి మానేసిన పిల్లలు, అనాథ పిల్లలు, బాలల అక్రమ రవాణా, బాలలపై జరిగే వేధింపులను పూర్తిగా అరికట్టేందుకు కమిటీ చురుకైన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ప్రతి గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా బాలల హక్కులను పరిరక్షించాలని సూచించారు.అదేవిధంగా మంథని మండలంలో బాలలహక్కులను పరిరక్షించడం లొ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, బాలల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించబడింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇన్‌చార్జ్ సబ్బీర్ పాషా ,మంథని ప్రాజెక్ట్ సీడీపీఓ పుష్పలత , ప్రొటెక్షన్ ఆఫీసర్ కనకరాజు , మండల వైద్యాధికారి డా. సిహెచ్ . మాదవి , మండల విద్యాధికారి డి . లక్ష్మి , లేబర్ డిపార్ట్మెంట్ నుండి రాము , మండల గ్రామాల సర్పంచ్‌లు, డీసీపీయూ యూనిట్‌కు చెందిన శ్యామల, హరీష్ గారు, శ్రావణ్ మండల సమైక్య అధ్యక్షురాలు కె. శ్రీమతి పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

### పెంజర్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: సర్పంచ్ ఎర్రోళ్ల జగన్

### పేదల సంక్షేమమే లక్ష్యం - మాజీ జెడ్పీటీసీ మామిడి శ్యామ్ సుందర్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం మీరు శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 08: గ్రామస్తుల సంక్షేమం మరియు అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చడమే తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని పెంజర్ల గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ పేర్కొన్నారు. బుధవారం పెంజర్ల గ్రామంలో లబ్ధిదారులు కమ్మరి కృష్ణ - పుష్పలత దంపతుల నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ మరియు మాజీ జెడ్పీటీసీ మామిడి శ్యామ్ సుందర్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ... గ్రామంలో అర్హులైన వారందరికీ ప్రభుత్వ



పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. నిరుపేదల సొంత ఇంటి కల నిజమవ్వడం సంతోషదాయకమని, గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తూ ముందుకు సాగుతామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శాంతన్ రెడ్డి, కార్యదర్శి గౌస్ వార్డు సభ్యులు మంద మాధవి, కావలి రమాదేవి, డి. శారద, ఆర్. రాములు, అర్బాస్ ,కుమ్మరి రమేష్, సిద్ధార్థ రెడ్డి, కుమ్మరి పోచయ్య, ఎం. రాజేందర్ రెడ్డి, ఎం. ప్రవీణ్ రెడ్డి, మంద కుమార్, ఎలుక శ్రీకాంత్ రెడ్డి, డీ. బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.నాయకులు మరియు గ్రామస్తుల సమక్షంలో జరిగిన ఈ వేడుకతో పెంజర్ల గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. తమకు అండగా నిలుస్తున్న సర్పంచ్ జగన్ గారికి మరియు ఇతర నాయకులకు లబ్ధిదారులు కృష్ణ - పుష్పలత కృతజ్ఞతలు తెలిపారు.

## ఖమ్మంభద్రాద్రి కొత్తగూడెం గ్యాస్

# పైపులైన్ పనులు వేగవంతం చేయాలి

### కలెక్టర్ అంకిత్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 08,( నేటి శుభోదయ),ఖమ్మం నుండి భద్రాద్రి కొత్తగూడెం వరకు సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ( సీ జి డి ) పైపులైన్ విస్తరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. ఈ మేరకు ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం సంబంధిత శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్, మెగా డిస్ట్రిబ్యూటరీ సంస్థ క్వాలిటీ ఇంచార్జ్ రామకృష్ణతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి పైపులైన్ రూట్ మ్యాప్, ప్రస్తుత పనుల పురోగతి, ఎదురయ్యే సవాళ్లు, తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర సమాచారం తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ అమలులో ఉన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.పైపులైన్ నిర్మాణంలో ఎటువంటి ఆటంకాలు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూసేకరణ, అనుమతుల మంజూరు, రోడ్ల తవ్వకాలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాల్లో జాప్యం లేకుండా వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పించిన సింగిల్ విండో విధానం ద్వారా 24 గంటల్లో అనుమతులు పొందే విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, డిగ్ అండ్ రీస్టోర్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరతను నివారించడానికి పీఎన్‌జీ సరఫరాను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొంటూ, మెగా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యత గల అంశంగా పరిగణించాలని తెలిపారు.పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు.ఈ ప్రాజెక్ట్‌కు నోడల్ అధికారిగా జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్‌ను నియమించినట్లు తెలిపారు. శాఖల మధ్య సమన్వయం కోసం పరిశ్రమల శాఖను బాధ్యతలు అప్పగించినట్లు వెల్లడించారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీ జి డి) జిల్లా స్థాయి కమిటీ సభ్యులు పీఎన్‌జీ సరఫరా లక్ష్య సాధనకు కృషి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈ నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్లు, విద్యుత్ శాఖ ఎస్పీ మహేందర్, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, పంచాయతీ అధికారి సుధీర్, సంబంధిత శాఖల అధికారులు, సీ జి డి కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

## వేసవి కాలం(రాగి అంబలి)పంపిణీ చేసిన అనిల్ గౌడ్

### -వెల్జాల్ చలివేంద్రం దగ్గర రాగి అంబలి పంపిణి




నేటిశుభోదయ: తలకొండపల్లి (ఏప్రిల్:8)రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం దగ్గర తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ అనిల్ గౌడ్ వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా అనిల్ గౌడ్ మాట్లాడుతూ వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహర్తిని తీర్చడానికి మంచి ఆలోచనతో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు, మాజీగా, అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు.గ్రామంలో గెలిచిన ఓడిన ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమణి రాఘవేందర్ గౌడ్,శ్రీశైలం గౌడ్,విజయ్ యాదవ్,ఆరిఫ్,పృధ్వి,గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ రైలు ఘటనపై క్లారిటీ

### కూలీలు కోపంతో రైలుబండి పై దాడి...


షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 08 : తిమ్మాపూర్ రైల్వే స్టేషన్‌లో రైలుపై జరిగిన దాడి ఘటనపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారానికి తెర పడింది. ఇది రైలు దొంగల పని కాదని, ప్లాట్‌ఫారమ్ ఖాళీ చేయించినందుకు ఆగ్రహంతో వలస కూలీలు చేసిన దాడి అని తెలుస్తుంది.అసలేం జరిగిందంటే:ఉత్తరాదికి చెందిన వలస కూలీలు గత మూడు రోజులుగా తిమ్మాపూర్ స్టేషన్ ప్లాట్‌ఫారమ్‌పైనే నివాసం ఉంటూ వంటలు చేసుకుంటున్నారు. ప్రయాణికులకు ఇబ్బందిగా మారడంతో స్టేషన్ సిబ్బంది వారిని ఖాళీ చేయమని కోరగా, కూలీలు సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించారు. దీంతో రైల్వే పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని అక్కడి నుండి పంపించివేశారు.పోలీసుల చర్యను మనసులో పెట్టుకున్న కొందరు కూలీలు, రాత్రి సమయంలో మద్యం సేవించి పట్టాల వద్దకు చేరుకున్నారు. కాచిగూడ నుండి చిత్తూరు వెళ్తున్న వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ అక్కడికి రాగానే ఒక్కసారిగా రాళ్లతో దాడి చేశారు.ఈ దాడిలో ఒక ఏసీ బోగీ గ్లాస్ పూర్తిగా పగిలిపోయింది.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే గాలింపు చేపట్టారు.నందిగామ శివారులోని జియో పెట్రోల్ పంప్ సమీపంలో రైలు పట్టాలపై నడుచుకుంటూ వెళ్తున్న కూలీల కుటుంబ సభ్యులను అదుపులోకి తీసుకుని షాద్‌నగర్ స్టేషన్‌కు తరలించారు.దాడి చేసిన నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## సాయి మహాలక్ష్మి రైస్ మిల్

## కాలుష్యం కోళ్ల పడకల్ గ్రామంలో ప్రజల ఆగ్రహం



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 08:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం కేంద్రంలో కోళ్ల పడకల్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సాయి మహాలక్ష్మి రైస్ మిల్ నుంచి వెలువడుతున్న దట్టమైన పొగ మరియు విషవాయువుల వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ పొగ కారణంగా గ్రామంలో శ్వాసకోశ సమస్యలు పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా,రైస్ మిల్ నుంచి వెలువడుతున్న కాలుష్యంతో సమీప పంట పొలాల్లో పంటలు నాశనమయ్యే ప్రమాదం ఉందని రైతులు పేర్కొన్నారు.పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో త్రాగునీరు కూడా కలుషితం అయ్యే అవకాశం ఉందని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.ఈ నేపథ్యంలో సాయి మహాలక్ష్మి రైస్ మిల్‌పై పర్యావరణ పరిరక్షణ చట్టాలు మరియు గాలి కాలుష్య నియంత్రణ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తులు సర్పంచ్ చేపంగి ప్రవీణ్ కి సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు.అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని అఖిలపక్ష నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ నాగుల సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోలిపేట అనంత రెడ్డి,సంగెం భాస్కర్ గౌడ్,కుమ్మరిండ్ల శ్రీనివాస్,ఎలుకటి కృష్ణ,చేపంగి జంగయ్య,నందిగామ రవి, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎలుకటి రఘుపతి,టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలుకటి నరసింహ,బీజేపీ పార్టీ వార్డు సభ్యులు ఆవుల తరుణ్,మాజీ వార్డు సభ్యులు బండ బిక్షపతి,లక్ష్మీపతి గౌడ్, పడకంటి శివ తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

### సరైన వైద్య సేవలు పొందాలి సంబంధిత వైద్య అధికారులకు ఆదేశించారు

### జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఏప్రిల్ 8:ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మార్చి 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన వారోత్సవాలలో భాగంగా బుధవారం ఆరోగ్య శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల అధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో ఏర్పాటు చేసిన సురక్షిత మాతృత్వ దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పూర్వకాలంలో శారీరక వ్యాయామం ఉండేదని,కానీ మారుతున్న అలవాట్లకు అనుగుణంగా శారీరక వ్యాయామం తగ్గిందని,దీనికి తోడు మానసిక ఒత్తిడి ప్రతి ఒక్కరిలో పెరగడంతో చిన్న వయస్సులోనే వాధ్యులబారిన పడటం జరుగుచున్నదని అన్నారు. నేటి సమాజంలో సంపద కన్నా ఆరోగ్యమే ముఖ్యమని,ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు.గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు,సరైన పోషకాహారం తీసుకుంటూ ఆశ వర్కర్ల సహాయంతో మెరుగైన వైద్య సేవలు పొందాలని, ప్రభుత్వ ఆసుపత్రిల లో జరుగుతున్న ప్రసవాలు రంగారెడ్డి జిల్లాలో 57% ఉందని తెలిపారు. ఎక్కువ మొత్తంలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, శిశు మరణాల రేటును పూర్తిగా తగ్గించాలని వైద్య అధికారులకు సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఒక మహిళకు గర్బ నిర్ధారణ అయిన నాటి నుండి ప్రసవం అయ్యే వరకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్ర, జిల్లాలోనే కాకుండా గ్రామీణ ప్రాంతాలతో కూడా ప్రబలుతున్న




డ్రగ్స్ సంస్కృతిని గురించి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలకు, ఏఎన్ఎంలకు సూచించారు. అనంతరం ఎలిమినేడు ప్రాథమిక కేంద్రంలో హెచ్ పి వి వ్యాక్సిన్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణ రెడ్డి వాక్సిన్ వేసుకున్న వారికి సర్టిఫికేట్ అందచేశారు.ఈ వ్యాక్సిన్ వల్ల మహిళల్లో సాధారణంగా వచ్చే గర్భాశయ ముఖ క్యాన్సర్ నుండి నివారించడానికి వాడతారని తెలిపారు హెచ్ పి వి అనే వైరస్ వల్ల వచ్చే ఇతర క్యాన్సర్లను తగ్గిస్తుందని తెలిపారు. ముఖ్యంగా మహిళలు ఆరోగ్యాన్ని రక్షిస్తుందని,9 నుండి 14 సంవత్సరాల బాలికలకు అత్యంత మంచిదని తెలిపారు.ఈ టీకా పూర్తిగా సురక్షితమైనదని, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదించినదని, జిల్లా వైద్యం మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉందని తల్లిదండ్రులు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో జరుగుతున్న ప్రసూతి సేవలు మరియు ప్రసవానంతర సేవలు సంపూర్ణంగా అందిస్తున్నామని,జిల్లాలో మాతృ మరణాలు సంఖ్య గణనీయంగా తగ్గిందని , హెచ్ పి వి హ్యూమన్ పాపిలోమా వైరస్ అనే వ్యాక్సిన్ రంగారెడ్డి జిల్లాలో 22 సెంటర్లలో ారంభించినట్లు జిల్లా వైద్యమరియు ఆరోగ్యశాఖ అధికారి రంగారెడ్డి జిల్లా డాక్టర్ లలితా దేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదమ్, పిడి డి ఆర్ డి ఓ మరియు సీడీపీఓ శ్రీలత, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రాధిక డాక్టర్ పూనం, డిప్యూటీ డి ఎం హే చ్ ఓ డాక్టర్ లక్ష్మీప్రసన్న, వైద్యాధికారులు డాక్టర్ మోహన్ డాక్టర్ రాజలక్ష్మి డాక్టర్ సంతోషి డెమో శ్రీనివాసులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకి మంత్రి పదవి ఇవ్వాలి

### నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సునీల్ జాదవ్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 08 నేటి శుభోదయ :బుధవారం నిజామాబాద్ జిల్లా ప్రెస్ క్లబ్ లో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సునీల్ జాదవ్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.సునీల్ జాదవ్ మాట్లాడుతూ.... నిజామాబాద్ జిల్లా అభివృద్ధి వెనుకబడిపోయిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ జిల్లాకి మంత్రి పదవిని ఇవ్వకపోవడం బాధాకరమని ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లా అభివృద్ధిని కాంక్షిస్తే తప్పక మంత్రి పదవిని ఇచ్చి జిల్లా అభివృద్ధికి సహాయ పడాలని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సునీల్ జాదవ్ ప్రభుత్వాన్ని కోరారు.

# ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి పేదవాడికి నీడ

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### తిమ్మాపూర్ లో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే



షాద్నగర్ నియోజకవర్గం మీరు శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 08 :ప్రతి పేద కుటుంబానికి ఇల్లు ఇవ్వడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక కౌన్సిలర్ చంద్రకళ రాజేందర్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు.నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్,కౌన్సిలర్స్ కోస్గి శ్రీనివాస్,మాధవి గోపాల్ గౌడ్, మాజీ సర్పంచ్ ఏనుగు జనార్దన్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్,నాయకులు శివ కుమార్ గౌడ్, పాశం కృష్ణ, చింత సాయి తేజేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

## జలపల్లి మున్సిపల్‌లో కూడా అవినీతి జరిగిందని అనుమానం

### పెరమోని నరేష్ యాదవ్ బిజెపి పార్టీ నాయకుడు, జిహెచ్ఎంసి వార్డ్ నెం 65 జల్పల్లి డివిజన్



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 08:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలోని జెల్ పల్లి మున్సిపాలిటీలో కూడా అవినీతి జరిగిందనే అనుమానాలు స్థానికంగా మరియు రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా బడంగ్‌పేట కుంభకోణం వెలుగులోకి వచ్చిన తర్వాత, పొరుగున ఉన్న జల్పల్లిలో కూడా విచారణ జరపాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి.జల్పల్లి మున్సిపాలిటీకి సంబంధించి ప్రధానంగా వినిపిస్తున్న ఫిర్యాదులు ఇవే: 1.భూ అక్రమాలు మరియు లేఅవుట్లుఅక్రమ నిర్మాణాలు: ఎఫ్.టి.ఎల్ (ఫ్టీూ) పరిధిలో మరియు బఫర్ జోన్లలో నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇవ్వడం లేదా అనుమతులు లేకుండా నిర్మాణాలు సాగడంపై ఆరోపణలు ఉన్నాయి.నకిలీ సర్టిఫికెట్లు: నివాస గృహాలకు సంబంధించి పన్ను మదింపు (ఆస్తి పన్ను మదింపు) చేసేటప్పుడు తక్కువ విస్తీర్ణం చూపించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి. 2. ప్రాథమిక సౌకర్య పనులుడ్రైనేజీ మరియు రోడ్లు: అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు మరియు సిసి రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపించడం, పాత పనులకే కొత్త బిల్లులు మంజూరు చేయాలని విజిలెన్స్ విచారణ జరగాలని స్థానికులు కోరుతున్నారు.వీధి దీపాలు (వీధి దీపాలు): వీధి దీపాల కొనుగోలు మరియు నిర్వహణలో భారీగా నిధులు దుర్వినియోగం అయ్యాయనే అనుమానాలు ఉన్నాయి. 3. నిధుల మళ్లింపు ప్రభుత్వం కేటాయించిన 14వ మరియు 15వ ఆర్థిక సంఘం నిధులను సక్రమంగా వినియోగించకుండా, పనుల పేరుతో దారి మళ్లించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ & సిబిఐ స్పందించి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు

# వేసవి వేడిలో ప్రజలకు ఉపశమనం

### చలివేంద్రం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

### 13 వ వార్డు బీఆర్ఎస్ యువనాయకులు కొండ మల్లేష్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 08 :షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో 13వ వార్డు బీఆర్ఎస్ యువనాయకులు కొండ మల్లేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూడ పెరుగుతున్న వేసవి తీవ్రతలో ప్రజల దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజల సేవే తమ లక్ష్యమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఈ చలివేంద్రం ద్వారా ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి కుటుంబ సభ్యులు, అలాగే ప్రయాణికులు చల్లని తాగునీరు పొందుతూ ఉపశమనం పొందుతారని తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో పట్టణ కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్, వసంత శ్రీనివాస్, జయలక్ష్మి కిషోర్, పిన్నమోని గోపాల్, ఎస్పీ శివ, మాజీ కౌన్సిలర్లు కానుగు అనంతయ్య, చిన్న యాదగిరి, మాజీ పీఎసిఎస్ డైరెక్టర్ నందిగామ శ్రీనివాస్, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, రవి యాదవ్, చెట్ల జంగయ్య, శ్రీనివాస్, జుట్టు బాలరాజ్, పిట్టల నరసింహా, గుండు అశోక్, మంగ శ్రీశైలం, పిట్టల మల్లేష్, సుధాకర్, రాజు, కొండె శివకుమార్, పిల్లి సాయి, వెంకటేష్, మల్లేష్, ముస్తి నరేష్, సందీప్ సింగ్, శ్రీను నాయక్, శీలం శ్రీకాంత్, రాజశేఖర్, నార్ల శ్రీనివాస్, చంటి, వంశీ, కొంకళ్ళ అనిల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గం ఈవీఎం,వివి ప్యాడ్ లు భద్రపరిచే గోదామును పరిశీలించిన

### :కలెక్టర్ సి.నారాయణరెడ్డి.




రాజేంద్రనగర్,ఏప్రిల్08(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ నియోజకవర్గం ఈవీఎం,వివి ప్యాడ్ లు భద్రపరిచే గోదామును ప్రతినెల తనిఖీలు నిర్వహించి పరిశీలించడం జరుగుతుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు.బుధవారం రాజేంద్రనగర్ తాసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎం గోదామును ప్రతి నెల తనిఖీ చేసే పరిశీలించడం జరుగుతున్న దాని క్రమంలో పరిశీలించడం జరిగిందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి,రాజేంద్రనగర్ తహసిల్దార్ బొమ్మ రాములు,పత్యారా నరసింహ,తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం సీనియర్ నాయకులు సంజీవరావు మృతి

### --సంతాపం తెలిపిన సిపిఎం నాయకులు.



ఏన్కూర్. నేటి శుభోదయ:::ఏన్కూరు మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నేత భూరుగుమ్మల సంజీవరావు (70) బుధవారం అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన మరణవార్త విన్న వెంటనే అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బోడ వెంకట్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా బోడ వెంకట్ మాట్లాడుతూ.... రేపల్లెవాడ గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి, పార్టీ నిర్మాణానికి సంజీవరావు చేసిన కృషి ఎనలేనిదని, నిబద్ధత కలిగిన నాయకుడిగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించిన ఆయన మృతి పార్టీకి, అభ్యుదయ శక్తులకు తీరని లోటని పేర్కొంటూ, వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు. సీనియర్ నాయకుడి మృతితో రేపల్లెవాడ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పలువురు రాజకీయ ప్రముఖులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## ముగిసిన ఐ డి ఓ సి ఉద్యోగులకు

# జీవనశైలి వ్యాధుల నిర్ధారణ పరీక్షలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 08 నేటి శుభోదయ :బుధవారం ఐడిఓసి ఉద్యోగులకు జీవన శైలి వ్యాధుల నిర్ధారణ పరీక్షల మూడవ రోజు ఆరోగ్య శిబిరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ ఐడిఓసి లో ఉన్న అన్ని శాఖల ఉద్యోగులు సుమారు 800 అందరూ జీవనశైలి వ్యాధులైన హైపర్ టెన్షన్,గుండె జబ్బులు,మధుమేహం,క్యాన్సర్ మొదలగు వ్యాధులకై నిర్ధారణ పరీక్షలను చేయించుకోవాలని తెలియజేశారు.ప్రతి ఉద్యోగి తన జీవన శైలిలో మార్పులను చేసుకుంటూ గుండె జబ్బులు,మధుమేహం,క్యాన్సర్ లాంటి వ్యాధులకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్యం పై హెల్త్ వీక్ నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగా ఈరోజు ప్రపంచ ఆరోగ్య దినోత్సవంపై అవగాహన సదస్సు నిర్వహించుకోవడం జరిగిశీదన్నారు.దీనికోసం చక్కని పోషకాహారం,సిరి ధాన్యాలు ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను మాత్రమే వాడాలి అన్నారు.ఈ సందర్భంగా ఉద్యోగుల కోసం సిరి ధాన్యాలు,గానుగ నూనెలతో కూడిన మిల్లెట్ మేళాను కూడా నిర్వహించడం జరిగింది.ఇంకా ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహించడమే కాకుండా మొబైల్ హ్యాండిల్ ఎక్స్రే మిషన్ ద్వారా ఎక్స్రే నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఈరోజు నాలుగు వైద్య బృందాల చేత ఉద్యోగుల కోసం జీవన శైలి వ్యాధుల నిర్ధారణ పరీక్షలను 72 మంది ఉద్యోగులకు నిర్వహించడం జరిగిందని,ఇందులో పురుషులు 56,మహిళలు16 మంది ఉద్యోగులు ఉన్నారని అన్నారు.ఈరోజు నిర్వహించిన నిర్ధారణ పరీక్షల్లో కొత్తగా హైపర్ టెన్షన్ 08 మందిలో గుర్తించడం జరిగిందని,మధుమేహాన్ని 0 మందిలో గుర్తించడం జరిగిందన్నారు.వీరిలోఉన్నత వైద్య సేవల కోసం 8 మంది నీ రిఫర్ చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా క్షయ వ్యాధి నిర్ధారణలో భాగంగా 29 మంది ఉద్యోగులకు ఎక్స్రే తీయడమే కాకుండా వారిలో ఎవరిని కూడా కొత్తగా క్షయ వ్యాధి బాధితులుగా గుర్తించడం జరగలేదన్నారు.మూడు రోజుల్లో మొత్తం 451 మంది ఉద్యోగులకు నిర్ధారణ పరీక్షలు చేయగా వారిలో పురుషులు 301,మహిళలు 150 ఉండగా,కొత్తగా 25 మందిలో హైపర్ టెన్షన్ ను,12 మందిలో మధుమేహాన్ని,10 మందినీ నూతన క్షయ వ్యాధి గ్రస్తులుగా గుర్తించడం జరిగింది అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి ఎన్సీడీ డాక్టర్ వెంకన్న,డీఎస్ఓ డాక్టర్ వెంకటేష్,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ లు అశ్విని,సంజీవరెడ్డి,భాస్కర్,అజ్మల్,కావ్య,నవ్య,అవంతి, డిపిసి వెంకటేశం,డిహెచ్ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు,టీబీ కోఆర్డినేటర్స్ రవి గౌడ్,లక్ష్మణ్,నరేష్,ఎం ఎల్ హెచ్ పి లు కవిత,అంకితా కులకర్ణి,నజీబ్,సంతోష్,పర్యవేక్షణ అధికారులు మధుకర్,రవీందర్,శ్యామల ఏఎన్ఎంలు,ఆశాలు పాల్గొన్నారు.

## ధర్పల్లి ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను

# త్వరితగతిన పూర్తి చేయించాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం క్షేత్రస్థాయిలో పనుల పురోగతి పరిశీలన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 08 నేటి శుభోదయ :ధర్పల్లి మండల కేంద్రంలో నూతనంగా నెలకొల్పుతున్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేయించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.ధర్పల్లిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను అట పడకల స్థాయి నుండి 100 పడకలకు పెంచుతూ ఏరియా ఆసుపత్రిగా ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసింది.అన్ని వసతులతో నూతన భవన నిర్మాణం కోసం రూ.33.15 కోట్ల రూపాయలను వెచ్చిస్తున్నారు.ఈ నేపథ్యంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ధర్పల్లి ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఇప్పటివరకు పూర్తయిన పనుల నాణ్యతను పరిశీలించి,ఇంకనూ చేపట్టాల్సి ఉన్న పెండింగ్ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు.పనులు మందకొడిగా కొనసాగుతుండడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.ఎంతమంది కార్మికులు రోజువారీగా పనుల్లో పాల్గొంటున్నారని ఆరా తీశారు.పనులను వేగంగా జరిపించాలని,వచ్చే సెప్టెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయించాలని గడువు విధించారు.వర్షాకాలం సీజన్ ప్రారంభం అయితే పనులకు ఆటంకం కలిగే అవకాశాలు ఉన్నందున యుద్ధప్రతపదికన పనులు జరిగేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని అన్నారు.భవన నిర్మాణం పూర్తి చేయడంతో పాటు ఆసుపత్రికి అవసరమైన అన్ని వైద్య పరికరాలు,మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నిర్మాణ పనులలో నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని,పనితీరులో మార్పు కనిపించకపోతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.ప్రజారోగ్యంతో కూడుకుని ఉన్నందున ఏరియా ఆసుపత్రి నిర్మాణం పనులను వేగవంతంగా జరిపించాలని,అదే



సమయంలో నాణ్యతతో పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.ఇసుక కొరత వంటి సాకులు చెప్పవద్దని,టీజీఎండీసీ ద్వారా అనుమతులు తీసుకుని నిర్మాణాలకు సరిపడా ఇసుక నిల్వలను సమకూర్చుకోవాలని సూచించారు.ఉదయం వేళలోనే ఇసుక రవాణా జరిగేలా చర్యలు తీసుకోవాలని,ఎట్టి పరిస్థితుల్లోనూ రాత్రి సమయాలలో ఇసుక వాహనాలు తిరుగకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రధాన రహదారి నుండి ఏరియా ఆసుపత్రి వరకు అప్రోచ్ రోడ్డును సైతం నిర్మించాలని సూచించారు.కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ శాంత,టీజీఎంఐడీసీ ఏ.ఈ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## కలెక్టర్ చే రూరల్ తహశీల్ కార్యాలయం ప్రారంభోత్సవం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 08 నేటి శుభోదయ :నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ లో నూతనంగా నెలకొల్పిన నిజామాబాద్ రూరల్ తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ప్రారంభోత్సవం చేశారు.కార్యాలయంలోని ఆయా విభాగాలను సందర్శించి వసతులను పరిశీలించారు.సందర్శకుల కోసం అందుబాటులో ఉన్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు పూర్తి పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్,ఇంచార్జి రూరల్ తహసీల్దార్ వినయ్ సాగర్,రెవెన్యూ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు రమణ్ రెడ్డి,శ్రీనివాస్ రావు,విజయ్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.




## సమ్మె సైరన్ మోగించిన విద్యుత్ అర్టిసన్ ఉద్యోగులు

### విధులను బహిష్కరించి ఆందోళన బాట పట్టిన సిబ్బంది:టీవీ ఏఈ రాజేంద్రనగర్ సర్కిల్ జేఏసీ చైర్మన్ కే రాజు.




రాజేంద్రనగర్,ఏప్రిల్ 8(నేటి శుభోదయ):విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న అర్టిసన్ ఉద్యోగులు తమకు సమాన పనికి సమాన వేతనం కావాలంటూ ఆందోళన వ్యక్తం చేయడం జరిగిందని టీవీ ఏఈ రాజేంద్రనగర్ సర్కిల్ జేఏసీ చైర్మన్ కే రాజు తెలిపారు.బుధవారం రాజేంద్ర నగర్,శంషాబాద్,గగన్ పహాడ్,శివరాం పల్లి,కాటెడాన్,షాపూర్,హిమాయత్ సాగర్,పిష్ బిల్డింగ్ లలో తెలంగాణ రాష్ట్రం విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిసన్ ఉద్యోగులు ఆరు ప్రధాన డిమాండ్లతో ఆందోళన బాట పట్టారు.విధులను బహిష్కరించి సమ్మెకు దిగడం జరిగిందన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..ఆర్టీసన్ ఉద్యోగులలో విద్యార్హతలను బట్టి ఉద్యోగుల కన్వర్షన్ చేయాలి.ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ఏపీఎస్ఇబి సర్వీస్ రూల్స్ అంటే ప్రస్తుతం ఉన్న ఓ అండ్ ఎం సర్వీస్ రూల్స్ ను అమలు చేయాలన్నారు.2016 డిసెంబర్ కన్నా ముందు నుండి విద్యుత్ సంస్థలో పనిచేస్తూ నేటికి అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న వారిని ఆర్టీసన్ ఉద్యోగులుగా గుర్తించాలని తెలిపారు.విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న పీస్ రేట్ కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని తెలిపారు.2026 పిఆర్ సి వేతన సవరణ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఆరు ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం యాజమాన్యం తక్షణమే అమలు చేయాలంటూ 10 యూనియన్లు జాయింట్ యాక్షన్ కమిటీగా తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీవిఎజెఏసి) గా ఏర్పడి ఆందోళన బాటపట్టాడడం జరిగిందన్నారు.ఒకే సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు రెండు విధానాలు ఎందుకు అంటూ వారు ప్రశ్నించారు.రెగ్యులర్ ఉద్యోగులు చేస్తున్న ప్రతిపని ఆర్టిసన్ గా తాము కూడా చేస్తున్నామని అని పని ఒకటే అయినప్పుడు విధానాలు రెండు ఎందుకు అంటూ ప్రశ్నిస్తున్నారు.ఆర్టిసన్ వ్యవస్థ ఏర్పడినప్పుడు 2016 డిసెంబర్ కటాఫ్ తేదీగా ప్రభుత్వం నిర్ణయించింది.ఏదైనా కారణాల వల్ల అంతకంటే ముందుగా అవుట్సోర్సింగ్ కాంట్రాక్టర్ కార్మికులుగా పనిచేస్తున్న వారు ఆర్టిసన్ గా నమోదు చేయించుకోలేకపోయారని,కానీ వారిని కూడా ఆర్టిసన్ గా గుర్తించాలని డిమాండ్ చేశారు.గతంతో పోలిస్తే నేడు వినియోగదారులకు విద్యుత్ సరఫరా ఎంతో మెరుగుపడిందని,అది ఆర్టిసన్ ఉద్యోగుల పనికి నిదర్శనంగా పేర్కొన్నారు.ఎవరిని ఇబ్బంది పెట్టాలని తమ ప్రధాన ఉద్దేశం కాదని,ప్రతి వినియోగదారుడు మాకు ఆప్తమిత్రుడు అని తెలిపారు.విద్యుత్ సంస్థ యాజమాన్యం మొండివైఖరి,ప్రభుత్వం మొండి వైఖరి వల్లనే తాము ఆందోళన బాట పట్టాల్సి వచ్చిందన్నారు.తమ డిమాండ్లను యాజమాన్యం,ప్రభుత్వం ఆమోదం తెలిపేంతవరకు ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేశారు.ప్రభుత్వం యాజమాన్యం మొండి వైఖరి అవలంబిస్తే రాష్ట్రం అంధకారంలోకి పోతుందంటూ ఆర్టిసన్స్ ఈ సందర్భంగా అర్టిసన్ జేఏసీ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్వామి,ఉదయ్ కుమార్,సాదిక్,సీతారాం నాయక్,జేఏసీ సభ్యులు,కార్మికులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## నిర్ణీత షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు పూర్తి చేయాలి

### : ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### – అత్యాధునిక వసతులతో పోనేకల్లు లో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం



ఖమ్మం, నేటి శుభోదయ ::: పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.బుధవారం పాలేరు నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఖమ్మం రూరల్ మండలం పోనేకల్ లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. నిర్మాణ ప్రాంతాలను తిరుగుతూ పనుల నాణ్యతను, క్షేత్రస్థాయిలో భవనాల నమూనా మ్యాప్ లను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల వద్ద లింక్, అంతర్గత రోడ్డు, విద్యుత్ సరఫరా ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గం ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే విద్యా వ్యవస్థలో ప్రపంచానికి పోటీ పడే విధంగా మన విద్యార్థులను తయారు చేసుకునేందుకు అవసరమైన ప్రణాళికలు, మౌళిక వసతులు ఏర్పాటు చేసుకోవాలని , భవిష్యత్తులో ఉత్తమమైన చదువు అందించే ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించేందుకు సమీకృత విద్యా సంస్థలను ఏర్పాటు చేసే సంకల్పానికి అధికారులు సమన్వయంతో పని చేసి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఖమ్మం జిల్లా పరిధిలో ఐదు యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు అయి నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తాయని, పేద పిల్లల బంగారు భవిష్యత్తుకు నాణ్యమైన నిర్మాణ పనులతో పూర్తి చేసి సకాలంలో అందించేలాగ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేసి పిల్లలకు అందుబాటులో తీసుకురావాలని, నిర్ణిత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని, పనుల పురోగతి వివరాలను ఎప్పటి కప్పుడు నివేదికలు అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు యం. వినయేందర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి ఆడబిడ్డ పెళ్లికి కాంగ్రెస్ చేయూత



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండలం తొమ్మిది రేకుల గ్రామంలో మానవత్వాన్ని చాటుతూ కాంగ్రెస్ నాయకులు పేద కుటుంబానికి అండగా నిలిచారు. అంతారం శివలింగం, నరసమ్మ దంపతుల కుమార్తె సౌజన్య వివాహం ఈరోజు జరగనున్న నేపథ్యంలో, కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ నాయకులు సహాయహస్తం చాపారు.మండల సమన్వయ కమిటీ సభ్యులు బీసా కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.13 వేలు నగదు సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి పేద కుటుంబానికి అవసరమైనప్పుడు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఎలాంటి ఇబ్బందులు వచ్చినా సహాయం చేయడానికి సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. పేదల సంక్షేమం కోసం తమ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కందన సంతోష్, నాగిల్ల ప్రేమలత, మాజీ ఉపసర్పంచ్ నరసింహారెడ్డి, చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి, లాలమోని చంద్రయ్య, గుత్తి శేఖర్, భీంరెడ్డి సుధాకర్ రెడ్డి, ఖాజాహలి, పొలమెని శీను, కందిన చంద్రయ్య, రాములు, యాదయ్య, భీమయ్య, బచ్చయ్య శ్రీశైలం తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

## ఏసీబీ వలకు రూ 2 లక్షలు లంచం తీసుకుంటున్న ఇన్ స్పెక్టర్ కనకయ్య,ఎస్సై సిద్దేశ్వర్ చికిన తిమింగలాలు

**:రంగారెడ్డి జిల్లా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్**



రాజేంద్రనగర్,ఏప్రిల్ 8(నేటి శుభోదయ):ఏసీబీ వలకు రూ 2 లక్షలు లంచం తీసుకుంటున్న ఇన్ స్పెక్టర్ కనకయ్య,ఎస్సై సిద్దేశ్వర్ చికిన తిమింగలాలు అని రంగారెడ్డి జిల్లా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపారు.బుధవారం శంషాబాద్ ఎయిర్పోర్ట్ ఔటో పోస్ట్ పోలీస్ స్టేషన్లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు దాడులు నిర్వహించారు.రూ 2 లక్షలు లంచం తీసుకుంటున్న ఇన్ స్పెక్టర్ కనకయ్య,ఎస్సై సిద్దేశ్వర్ను రెడ్యండెడ్గా పట్టుకున్నారు.ఈ దాడులు మంగళవారం సాయంత్రం ప్రారంభమై అర్ధరాత్రి వరకు కొనసాగాయి.రంగారెడ్డి జిల్లా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..కేరళకు చెందిన ఒక వ్యక్తి ఫేక్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ తో ప్రయాణించేందుకు ప్రయత్నిస్తూ ఇటీవల పట్టుబడ్డాడు.శంషాబాద్ ఎయిర్పోర్ట్ ఔట్పోస్ట్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యింది.అతడిని రిమాండ్కు తరలించారు.జైలు నుంచి రిలీజ్ అయ్యాడు.ఈ నేపథ్యంలో అతడు ప్రతి ఆదివారం పోలీస్ స్టేషన్కు హాజరవుతున్నాడు.ఈ కేసులో చార్జ్ షీట్ దాఖలు చేయడానికి ఇన్ స్పెక్టర్ కనకయ్య,ఎస్సై సిద్దేశ్వర్ కలిసి బాధితుని నుంచి రూ.15 లక్షలు లంచంగా డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్న ఏసీబీ అధికారులు.. అదేవిధంగా బాధితుడి కుటుంబ సభ్యులను కూడా చార్జిషీట్లో చేరుస్తామని బెదిరించారు.తాను 15 లక్షలు చెల్లించలేనని తెలిపిన బాధితుడు,చివరకు రూ.5 లక్షలు ఇస్తానని పోలీసులతో ఒప్పందం కుదుర్చుకున్నాడు.అనంతరం విషయం ఏసీబీ అధికారులకు తెలియజేయడంతో వారు పక్కా ప్రణాళికతో ఉచ్చు బిగించారు.మొదటి విడతగా మంగళవారం సాయంత్రం బాధితుడు రూ.2 లక్షలు నగదు తీసుకుని శంషాబాద్ ఎయిర్పోర్ట్ ఔట్పోస్ట్ పోలీస్ స్టేషన్కు వెళ్లగా,ఆ మొత్తాన్ని స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు దాడి చేసి ఇన్ స్పెక్టర్,ఎస్సైలను రెడ్యండెడ్గా పట్టుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.పూర్తిస్థాయిలో విచారణ చేయనున్నట్లు తెలిపారు.

## జెల్ పల్లి శ్రీరాం కాలనీలో మహిళ, బాలిక అదృశ్యం పోలీసులకు ఫిర్యాదు



నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 08:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం జెల్ పల్లి పరిధిలోని శ్రీరాం కాలనీలో నివసిస్తున్న రాథ్లావత్ లక్ష్మణ్ (43),వృత్తి: మేస్త్రీ, తన భార్య మరియు కుమార్తె అదృశ్యమైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు ప్రకారం,లక్ష్మణ్కు ఇద్దరు భార్యలు ఉండగా,వారు సహోదరీలు. ఇద్దరూ పక్కపక్కనే ఉన్న ఇళ్లలో తమ పిల్లలతో వేరువేరుగా నివసిస్తున్నారు.లక్ష్మణ్ నెలనెలా ఒక్కో భార్య వద్ద నివసిస్తూ వస్తున్నారు.ప్రస్తుతం పెద్ద భార్య పార్వతి వద్ద ఉంటున్నారు.ఈ నెల 5వ తేదీ సాయంత్రం 5 గంటల సమయంలో పనివేళ ముగించుకుని ఇంటికి వచ్చిన లక్ష్మణ్,తన చిన్న భార్య ఇంటి తలుపు తెరిచి ఉండటాన్ని గమనించారు.ఇంట్లోకి వెళ్లి చూడగా చిన్న భార్య రాథ్లావత్ రాణి (30),వృత్తి:కూలి కనిపించకపోవడంతో పాటు ఇంటి సామాను కూడా లేకపోవడం గమనించారు.ఈ విషయంపై పొరుగువారిని అడగగా,రాణి తన కుమార్తె రిషిత (10)తో కలిసి ఇంటి సామాను సర్దుకుని ఆటోలో వెళ్లిపోయినట్లు తెలిపారు.తరువాత లక్ష్మణ్ తన భార్య మొబైల్కు సంప్రదించగా స్విచ్ ఆఫ్లో ఉండటంతో,పరిసర ప్రాంతాలు మరియు బంధువుల వద్ద వెతికినా వారి గురించి సమాచారం లభించలేదు.అదృశ్యుల వివరాలు:రాథ్లావత్ రాణి వయస్సు 30 సంవత్సరాలు, ఎత్తు 5.2 అడుగులు, వర్ణం తెలుపు, ముఖం అండాకారం, భాషలు: తెలుగు, హిందీ, లంబాడి.రిషిత వయస్సు 10 సంవత్సరాలు, ఎత్తు 4 అడుగులు, వర్ణం తెలుపు, భాషలు: తెలుగు, లంబాడి.దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించి,తన భార్య మరియు కుమార్తెను గుర్తించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో వెల్జాల్ లో తై బజారు వేలం



నేటిశుభోదయ:తలకొండపల్లి రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో తై బజార్ సర్పంచ్ వానరాశి రాములమ్మ ఆధ్వర్యంలో వేలంపాట వెయ్యడం జరిగింది.202627 ఆర్థిక సంవత్సరానికి గాను తైబజార్ (కూరగాయల సంత/వ్యాపార పన్ను వసూలు)చేసుకోవచ్చును.ఈ వేలం పాటలో తై బజార్ దక్కించుకోవడానికి చాలా మంది పోటీ పడ్డారు చివరికి తుపాకుల వెంకటయ్య 2,04,000 (రెండు లక్షల నాలుగువేల రూపాయలకు) తైబజార్ కొనుగోలు చెయ్యడం జరిగింది.యువ నాయకుడు వానరాసి వెంకటేష్ మాట్లాడుతు తై బజారు 2,04,000 రూపాయలకు తుపాకుల వెంకటయ్య వేలం పడడం జరిగింది.గ్రామపంచాయతీ పాలకవర్గం తరఫున అభినందనలు తెలుపుతూ నిబంధనలకు అనుకూలంగా తై బజార్ నగదు వసూలు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి శరత్ వార్డు సభ్యులు శేఖర్ యాదవ్,దూళ్ల శ్రీశైలం,సుభాన్,విజయ్ కుమార్,మాస్క్ వెంకటయ్య కరోబార్ రవి, చంద్రకళ,నాయకులు యాదగిరి, రాజు,యుగేందర్,శేఖర్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**: సీతా దయాకర్ రెడ్డి**

**- బాల్య వివాహ రహిత మండలంగా రఘునాథపాలెం : వేల్పుల విజేత**

**-- పోలియో రహిత జిల్లాగా ఖమ్మం : జిల్లా ఆరోగ్యశాఖ అధికారి రామారావు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో బాల్య వివాహల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి అన్నారు. బుధవారం రఘునాథపాలెం మండలంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేల్పుల విజేత అధ్యక్షతన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు,అంగన్వాడి టీచర్లు, ఇతర శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీలతో బాలల సమస్యలను వెంటనే గుర్తించి తక్షణమే చర్యలు తీసుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. బాలల హక్కుల పరిరక్షణ, బాల్యవివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పిల్లల విద్య హక్కు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేల్పుల విజేత మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి ఆధ్వర్యంలో బాల్య వివాహల నివారణకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, త్వరలోనే రఘునాథపాలెం మండలాన్ని బాల్య వివాహ రహిత మండలం గా అభివృద్ధి చేస్తామని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. పోలియో రహిత జిల్లాగా ఖమ్మం జిల్లా ఉందని, ఆరోగ్యమైన బాలలను తయారు చేయడంలో వైద్య ఆరోగ్య శాఖ పనిచేస్తుందని జిల్లా ఆరోగ్యశాఖ అధికారి రామారావు తెలిపారు.

# జీవితాన్ని తీర్చిదిద్దేది స్వయంకృషి...స్వీయ ప్రతిభ..

**పుట్ట మధు పరిచయం కాకముందే ఆయన పేరుతో పరిచయముంది**

**- క్రీడాకారులు పుట్ట మధు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి**

**- శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసుధనాచారి**



మంథని/ మల్హర్, ఏప్రిల్-08, నేటి శుభోదయ:జీవితాన్ని తీర్చిదిద్దే ప్రధాన అంశాల్లో స్వయంకృషి..స్వీయ ప్రతిభ ముఖ్యమని, జీవితాన్ని అర్థం చేసుకుంటే అర్థం అవుతుందని తెలంగాణ తొలి శాసనసభాపతి, శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూధనాచారి అన్నారు. మల్హర్ మండలం కొయ్యూరులో స్వర్గీయ పుట్ట లింగమ్మ స్మారకార్థం పుట్ట మధన్న ఫ్రెండ్లీ యూత్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గ స్థాయి పుట్ట మధన్న ప్రీమియర్ లీగ్ సీజన్ -1 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ , భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్లతో కలిసి ఆయన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనకు పుట్ట మధూకర్తో 12ఏండ్ల నుంచే పరిచయం ఉందని, కానీ అంతముందు పదేండ్ల క్రితమే ఆయన పేరుతో పరిచయం ఉందన్నారు. పుట్ట మధూకర్ అనే వ్యక్తి నిర్విరామమైన ప్లేయర్ అని అభివర్ణించారు. పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు తరపున అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఒక పరమపవిత్రమైన కార్యక్రమాలని ఆయన అన్నారు. రాజకీయ నాయకుల వ్యక్తిగతమైన జీవితఅనుభవాలు పరిశీలిస్తే రకరకాల మనస్థత్వం కలవారు ఉంటారని, కానీ రాజకీయాన్ని సేవగా గెలుపు ఓటమిలకు అతీతంగా ప్రజల మధ్య ఉంటూ నా ప్రజలు అన్ని రంగాల్లో ముందుండాలని తపించే వాడే నిజమైన నాయకుడని, ఆ కోవకు చెందిన నాయకుడే పుట్ట మధూకర్ అన్నారు. క్రీడా రాజకీయ రంగాల్లో ఒకస్థాయికి ఎదిగిన వారు ఎవరి దయాదాక్షన్యాల మీద వచ్చిన వారు కాదని, స్వయంకృషి స్వీయ ప్రతిభతోనే ఎదిగిరాన్నది పుట్ట మధూ ఒక నిదర్శనమన్నారు. తల్లిలేని బిడ్డగా పుట్టుకతోనే ఆ బంధం తెగిపోయిన వాళ్లు ఎన్ని రకాల క్షోభలను అనుభవించి తనను తాను చెక్కిన శిల్పంలా తయారు అవుతారని, అలాంటి శిల్పమే పుట్ట మధూకర్ అన్నారు. ప్రతి క్రీడాకారులు పుట్ట మధూకర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన ఈసందర్భంగా పిలుపునిచ్చారు. ప్రతి క్రీడాకారులు తల్లిదండ్రులను గౌరవించడం నేర్చుకోవాలని, నీతి స్ఫూర్తి జీవితం అంటే ఏమిటనేది కొన్ని సందర్భాల్లో మాత్రమే నేర్చుకునే అవకాశం వస్తుందని, ఆ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నవారే నిజమైన వ్యక్తులుగా నిలుస్తారన్నారు. 20ఏండ్లుగా ఈ ప్రాంతంలో పుట్ట మధు పాత్రలేని రాజకీయం ఉందా అని ప్రశ్నించారు ఒక్క వ్యక్తి సమాజాన్ని ఎంత గొప్పగా ప్రబావితం చేయవచ్చు అనేదానికి పుట్ట మధు నిదర్శనమన్నారు. అనేక ఏండ్ల క్రితం మనిషికి ఎంత టాలెంట్ ఉన్నా అద్భుతంగా ఎదగడానికి అనుకూలమైన వాతావరణం లేకుండెనని, కానీ ఈనాడు టాలెంట్ ఉంటే ప్రపంచ స్థాయిని శాసించే అవకాశాలు ఉన్నాయని, క్రీడాకారులు ఆ దిశగా ఎదుగాలని ఆయన ఆకాంక్షించారు.

ఐపీఎల్కు ధీటుగా ప్రీమియర్ లీగ్ నిర్వహించిండ్లు.....పుట్ట మధూకర్, మాజీ ఎమ్మెల్యే మంథని

పదిహేడు రోజుల పాటు 12 టీంలతో పుట్ట లింగమ్మ స్మారకంగా అందరి సహకారంతో ఐపీఎల్కు ధీటుగా ఇక్కడ ప్రీమియర్ లీగ్ను నిర్వహించారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మల్హర్ మండలం కొయ్యూరులో స్వర్గీయ పుట్ట లింగమ్మ స్మారకార్థం పుట్ట మధన్న ఫ్రెండ్లీ యూత్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గ స్థాయి పుట్ట మధన్న ప్రీమియర్ లీగ్ సీజన్ -1 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తన తల్లి పేరున ఇంత గొప్పగా టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని, ఈ టోర్నమెంట్ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. క్రీడల్లో గెలిచిన వారు ప్రైజ్లు తీసుకువెళ్తే ఓడిన వారు మాత్రం మనసులు గెలుచుకుంటారని, వారి ఓటమి రేపటి గెలుపుకు నాంది అనేది గమనించాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

టీం వర్క్ ఉంటేనే గెలుపు సాధ్యం...జక్కు శ్రీహర్షిణీ రాకేష్, మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్, భూపాలపల్లి

ఎక్కడైనా టీం వర్క్ ఉంటేనే గెలుపు సాధ్యమవుతుందని క్రికెట్ నేర్పిస్తుందని భూపాలపల్లి మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షినీ రాకేష్ అన్నారు.మల్హర్ మండలం కొయ్యూరులో స్వర్గీయ పుట్ట లింగమ్మ స్మారకార్థం పుట్ట మధన్న ఫ్రెండ్లీ యూత్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గ స్థాయి పుట్ట మధన్న ప్రీమియర్ లీగ్ సీజన్ -1 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆమె సభాధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రీమియర్ లీగ్ అనేక కుట్రలను ఎదురించి పోరాడి ఫైనల్ మ్యాచ్ను పూర్తి చేసుకున్నామన్నారు. ఈ పోరాటం అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఫైనల్ మ్యాచ్లో గెలిచిన పుట్ట మధన్న వారియర్స్ ప్రథమ, ఎంఎస్సార్ లియోస్ ద్వితీయ, రెబల్స్ టీం తృతీయ స్థానాల్లో నిలువగా వారికి బహుమతులను ముఖ్య అథితుల చేతులమీదుగా పంపిణీ చేశారు.

# సురక్షిత మాతృత్వమే సమాజ అభివృద్ధికి పునాది

**: ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- సురక్షిత మాతృత్వ దినోత్సవం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆరోగ్యకరమైన తల్లి తోనే ఆరోగ్యవంతమైన కుటుంబం, బలమైన సమాజానికి పునాది అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాలలో మూడో రోజు సందర్భంగా జిల్లా స్థాయి సురక్షిత మాతృత్వ దినోత్సవం అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తల్లి ఆరోగ్యం అనేది ఒక కుటుంబానికే కాకుండా మొత్తం సమాజ ఆరోగ్య స్థితిని ప్రతిబింబించే కీలక సూచిక అని అన్నారు. తల్లి ఆరోగ్యం మెరుగుపడితేనే శిశువుల ఆరోగ్యం, కుటుంబ స్థిరత్వం, సమాజ అభివృద్ధి సాధ్యమవుతాయని స్పష్టం చేశారు.మాతా-శిశు మరణాల తగ్గింపులో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టి మంచి ఫలితాలు సాధించినప్పటికీ, ఇంకా మరింత మెరుగుదల అవసరమని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.జిల్లాలో మాతా-శిశు ఆరోగ్య సేవలను బలోపేతం చేయడంలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని అన్నారు. హైరిస్క్ గర్భిణీలను తొందరగా గుర్తించడం, సమయానికి సరైన వైద్య సేవలు అందించడం ద్వారా మాతృ మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ప్రతి గర్భిణీని తొలి దశలోనే నమోదు చేయడం, క్రమం తప్పకుండా గర్భధారణ పరీక్షలు నిర్వహించడం, హీమోగ్లోబిన్, రక్తపోటు పరీక్షలు, అవసరమైన పోషకాహార సూచనలు ఇవ్వడం, ఐరన్ మరియు ఫోలిక్ ఆమ్ల మాత్రలు సమయానికి అందించడం తప్పనిసరి అని సూచించారు. రక్తహీనత, రక్తపోటు, గర్భకాల మధుమేహం వంటి సమస్యలను సబ్ సెంటర్, పీహెచ్సీ, సీహెచ్సీ స్థాయిలలో సమర్థంగా గుర్తించి చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో తల్లి-శిశు సేవలను విస్తరించి సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గర్భధారణ ప్రారంభ దశ నుంచి ప్రసవానంతర కాలం వరకు నిరంతర వైద్య సేవలు అందించడం అత్యంత కీలకమని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం, శిశు పోషణ, కుటుంబ నియంత్రణపై అవగాహన పెంపొందించడం ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరచవచ్చని తెలిపారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంపై చైతన్యం కలిగి ఉండాలని, ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వాటిని విశ్వసించి వినియోగించుకోవాలని కలెక్టర్ అన్నారు. ప్రతి గర్భిణీ సురక్షిత ప్రసవం పొందేలా వైద్య సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో సాధారణ ప్రసవాల శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఈ ఏడాది చివరి నాటికి మాతృ మరణాలు, శిశు మరణాలను సున్నాకి చేరేలా కృషి చేయాలని వైద్య అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. హై రిస్క్ కేసులను ముందుగానే గుర్తించి, క్రమం తప్పకుండా ఫాలో అప్ చేస్తూ సమన్వయంతో పనిచేస్తే లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, అడిషనల్ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. బి. చందు నాయక్, డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. వేణు మాధవ రావు, ప్రోగ్రాం అధికారిణి డా. బిందు శ్రీ, గైనకాలజిస్ట్ డా. యామిని, సైకియాట్రిస్ట్ ఎం.డి.



డా. సోహైల్, డా. చేతన్, పిల్లల వైద్యుడు, డా. షమా ఫిర్దౌస్, ఎం.డి. మెడిసిన్, డెమో సుబ్రమణ్యం, హెల్త్ ఎడ్యుకేటర్ అన్వర్, ఖాదర్ బీ, దుర్గ, ఎన్.హెచ్.ఎం. డి.పి.ఎం. తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు పూర్తి చేయాలి

**: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- అత్యాధునిక వసతులతో పోనేకల్లు లో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం పాలేరు నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఖమ్మం రూరల్ మండలం పోనేకల్ లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. నిర్మాణ ప్రాంతాలను తిరుగుతూ పనుల నాణ్యతను, క్షేత్రస్థాయిలో భవనాల నమూనా మ్యాప్ లను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల వద్ద లింక్, అంతర్గత రోడ్డు, విద్యుత్ సరఫరా ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గం ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే విద్యా వ్యవస్థలో ప్రపంచానికి పోటీ పడే విధంగా మన విద్యార్థులను తయారు చేసుకునేందుకు



అవసరమైన ప్రణాళికలు, మౌళిక వసతులు ఏర్పాటు చేసుకోవాలని , భవిష్యత్తులో ఉత్తమమైన చదువు అందించే ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించేందుకు సమీకృత విద్యా సంస్థలను ఏర్పాటు చేసే సంకల్పానికి అధికారులు సమన్వయంతో పని చేసి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఖమ్మం జిల్లా పరిధిలో ఐదు యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు అయి నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తాయని, పేద పిల్లల బంగారు భవిష్యత్తుకు నాణ్యమైన నిర్మాణ పనులతో పూర్తి చేసి సకాలంలో అందించేలాగ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేసి పిల్లలకు అందుబాటులో తీసుకురావాలని, నిర్ణిత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని, పనుల పురోగతి వివరాలను ఎప్పటి కప్పుడు నివేదికలు అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు యం. వినయేందర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రక్తసిక్తం అవుతున్న రోడ్లు

ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు ఎన్నడూ లేని విధంగా నిత్య కృత్యమవుతున్నాయి. ముఖ్యంగా ప్రధాన రహదారులలో అనునిత్యం ఎక్కడో ఒకచోట భారీ ప్రమాదాలు సంభవిస్తున్నాయి.

ఇటీవల కాలంలో టిప్పర్ ,లారీల వల్ల ఈ ప్రమాదాలు కారణం అవుతున్నాయి. ఈ నెల మొదటి వారంలో కారు ప్రమాదంలో భార్యాభర్తలు మరణించిన సంఘటనలు ఉన్నాయి. రెండు లారీలు వెనుక ముందు నుంచి కారు ఢీకొనటం వల్ల కుటుంబం మొత్తం ప్రమాదానికి లోనైపోయాయి.

మరో సంఘటనలో రోజువారీగా ఊరురా తిరిగి దుస్తులు, ఇతర వస్తువులు అమ్ముకొని జీవించే ఇద్దరు సోదరులను లారీ రూపంలో వచ్చి వారి మరణానికి కారణమయ్యాయి.

లారీలు వేగానికి మించి అడ్డదిడ్డంగా నడపటం వల్ల ఆర్టీసీ బస్సులను ఢీకొని ప్రయాణికులకు తీవ్ర గాయాలే కావటం కాకుండా మనం సైతం దెబ్బ తిన్న సంఘటన కూడా ఉన్నాయి.

ఇటీవల స్కూల్ బస్సులను ఢీకొన సంఘటనలో విద్యార్థులకు స్వల్ప గాయాలతో బయటపడ్డ అదృష్టం చోటు చేసుకుంది. ఎస్ఎస్సి పరీక్షలు రాసి వస్తున్న సమయంలో ఈ సంఘటన సంభవించడం జరిగింది పెద్ద ప్రమాదమే సంభవించకపోవడంతో స్వల్ప గాయాలతో బయటపడటంతో అది చదువు ఆటంకం కలగకుండా ఉండటం అదృష్టంగా చెప్పవచ్చు. ముఖ్యంగా ఈ ప్రమాద బారిన పడే వారు ఎక్కువగా ద్విచక్ర వాహనదారులు చెప్పవచ్చు. వేగానికి మించి రాంగ్ సైడ్ లో వచ్చి ఎదురెదురుగా గుద్దుకొని మరణించిన సంఘటనలు కూడా ఉన్నాయి.

ట్రాలీ ఆటోలు అతివేగం వల్ల కూడా అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయి వీరి వల్ల ఎందరో ప్రమాదంలో భారిన పడి ఆసుపత్రి పాలైన సంఘటనలు ఉన్నాయి. వీరి వేగాన్ని నియంత్రించాలి.

ముఖ్యంగా యువత ఇష్టానుసారంగా చుట్టుపక్కల చూడకుండా ఇతరులకు ప్రమాదాలు కలిగిస్తున్నారు. మరికొందరు ట్రాఫిక్ సిగ్నల్ పడకముందే అతివేగంగా వెళ్ళటం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయి చాలామంది రూల్స్ పాటించకుండా అడ్డదిడ్డంగా అతివేగంగా రావటం వల్ల ప్రమాదాలు ఆస్కారం ఏర్పడుతుంది.

మరి కొన్నిచోట్ల గ్రానైట్ రాళ్లతో వెళ్లే లారీలకు రక్షణ ఉండటంవల్ల భయాందోళన గురు చెందుతున్నారు. ఆటోలు సైతం ప్రయాణికుల ఎక్కించే దశలో ఇష్టానుసారంగా రోడ్లపై ఆపడం సడన్ బ్రేక్ వేయడం. నిలిపివేయటం.

కొన్ని ప్రధాన రహదారులలో బ్యాంకుల వద్ద ఇష్టానుసారంగా ఆటో నిలిపివేయడం వల్ల ప్రజలతో ఎదుర్కొంటున్నారు. ఏది ఏమైనా జాతీయ రహదారులలో రోడ్డు ప్రమాదాలు ప్రజల ప్రాణాలను అరించి వేస్తున్నాయి.

రోడ్డు సైతం సాఫీగా లేకుండా గుంటలతో అతుకుల బ్యాచ్లతో దిబ్బలతో గుంటలతో నిండి ఉంటున్నాయి. ఇది కూడా ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి.

రోడ్డు ప్రమాదాలను నివారించేందుకుగాను స్పీడ్ బ్రేకర్లు జీబ్రా లైన్స్ ఇటీవల కాలంలో వేయటం వల్ల కొంతవరకు నివారించినవారవుతున్నారు.

ముఖ్యంగా కొన్ని ప్రధాన కూడల్లులలో తప్పనిసరిగా అనునిత్యం ట్రాఫిక్ పోలీసులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి.

అందులో భాగంగానే ప్రధాన కూడలులలో ట్రాఫిక్ సిగ్నల్ లేని చోట ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

# ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘమైన మావోయిస్టు తిరుగుబాటుకు భారత్ ముగింపు పలికింది

**కంచన్ లక్ష్మణ్, జాతీయ భద్రతా విశ్లేషకుడు**

హైదరాబాద్, నేటి శుభోదయ ::: మార్చి 31, 2026తో కేంద్ర గృహ మంత్రి అమిత్ షా నిర్దేశించిన మావోయిస్టు తిరుగుబాటును ముగించే గడువు పూర్తి అయ్యింది. ఈ నేపథ్యంలో, భారత్ ఒక చారిత్రాత్మక మలుపు వద్ద నిలిచింది ఇది కేవలం భద్రతా మైలురాయి మాత్రమే కాదు, దేశ హృదయభూభాగంలో స్థిరత్వం, అభివృద్ధిని ఆకృతీకరించే కీలక క్షణం కూడా.ఏప్రిల్ 6, 2010న, స్వాతంత్ర్యం తర్వాత భారత భద్రతా దళాలపై జరిగిన అత్యంత ప్రాణాంతక దాడిలో, ఛత్తీస్గఢ్ లోని దంతేవాడలో మావోయిస్టుల అంబుష్లో 76 మంది కేంద్ర రిజర్వు పోలీసు దళ సిబ్బంది వీరమరణం పొందారు. ఆ దాడి తర్వాత, అప్పటి ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మావోయిస్టు ఉద్యమాన్ని "మన దేశానికి ఎదురైన అతిపెద్ద అంతర్గత భద్రతా ముప్పు"గా పేర్కొన్నారు. పదహారు సంవత్సరాల తరువాత, మార్చి 31, 2026న, తరతరాలుగా కొనసాగిన తిరుగుబాటును ఎదుర్కొన్న దేశాలు సాధించడం అరుదైన ఒక విషయాన్ని భారత్ ప్రకటించబోతోంది: సాయుధ శత్రుత్వానికి నిర్మాణాత్మక ముగింపు.ఇది కాల్పుల విరమణ కాదు. చర్చల ద్వారా సాధించిన ఒప్పందం కూడా కాదు. ఇది ఒక ఉద్యమాన్ని కార్యాచరణ స్థాయిలో కూల్చివేయడం- ఒకప్పుడు పది రాష్ట్రాల్లో 200కు పైగా జిల్లాలను ప్రభావితం చేసి, బీహార్ నుండి దండకారణ్యం (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్గఢ్, ఒడిశా) వరకు అడవి ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ పరిపాలన నడిపి, తన సిద్ధాంతానికి మావోయిస్టు చైనా నుంచి ప్రేరణ పొందిన ఉద్యమం. ఈ ప్రకటన ఒక స్పష్టమైన విశ్లేషణను కోరుతోంది ఈ విజయాన్ని ఎలా సాధించారు, ఇంకా ఏ సవాళ్లు మిగిలాయి, శాంతిని నిలబెట్టుకోవడానికి ఏమి అవసరం.

**- "చారిత్రాత్మకం" అనడం అతిశయోక్తి కాదు**

భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్టు) ఒక తాత్కాలిక తిరుగుబాటు కాదు. ఇది ప్రపంచంలోనే అత్యంత కాలం కొనసాగిన సాయుధ మావోయిస్టు ఉద్యమం-1967లో ప్రారంభమైన నక్సల్బారి రైతు తిరుగుబాటులో మూలాలు కలిగిన ఐదు దశాబ్దాల సిద్ధాంతపరమైన హింస. పోలిక కోసం: నేపాల్ మావోయిస్టులు పార్లమెంటరీ రాజకీయాల్లోకి వచ్చారు, పెరూ దేశంలోని సైనింగ్ పాత్ ఉద్యమం తన అత్యున్నత స్థాయి తర్వాత ఒక దశాబ్దంలోనే బలహీనపడింది. భారత మావోయిస్టు తిరుగుబాటు శీతల యుద్ధాన్ని తట్టుకుంది, సోవియట్ యూనియన్ పతనాన్ని దాటింది, చైనా విప్లవ ఎగుమతి విధానం నుంచి వెనక్కి తగ్గినప్పటికీ నిలిచింది, భారతదేశం యొక్క అసమగ్ర, అసంపూర్ణ ప్రతిఘటన చర్యలను ఎదుర్కొంది. ఇప్పుడు అది కేవలం కొన్ని వందల మంది కార్యకర్తలకు పరిమితమై, మూడు రాష్ట్రాలకు మాత్రమే కుదించబడిందిఇది తాత్కాలిక పరాజయం కాదు, నిర్మాణాత్మక క్షీణత.

**--- తిరుగుబాటును నిజంగా ఏమి కూల్చింది**

2014 తర్వాత జరిగిన నాలుగు కీలక మార్పులు ప్రభావవంతంగా నిలిచాయి.

మొదటిది, రాజకీయ సంకల్పం: నక్సలిజాన్ని దీర్ఘకాల సమస్యగా కాకుండా ఒక గడువు ఉన్న లక్ష్యంగా

చూడటం ప్రభుత్వ పనితీరును పూర్తిగా మార్చింది. ప్రధాన మంత్రి, గృహ మంత్రిత్వ శాఖ నాయకత్వం దీనికి బలమైంది. అమిత్ షా నిర్దేశించిన గడువు మాటలకే పరిమితం కాలేదు; అది రాష్ట్రాలు, గూఢచారి సంస్థలు, భద్రతా దళాల మధ్య సమన్వయాన్ని పెంచిన ప్రేరణగా మారింది. రెండవది, ఖచ్చితమైన దాడులు: సీనియర్ మావోయిస్టు నాయకులను కేంద్ర కమిటీ సభ్యులు, పొలిట్బ్యూరో సభ్యులు, ప్రాంతీయ కమాండర్లు వ్యవస్థాత్మకంగా లక్ష్యంగా చేసుకుని నిర్మూలించడం ద్వారా సంస్థ నిర్మాణాన్ని బలహీనపరిచింది. మూడవది, భౌగోళిక సంకుచితం: అడవి ఆశ్రయాలను కోల్పోవడంతో పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీకి ఉన్న భౌగోళిక ఆధారం తెగిపోయింది. "విముక్త ప్రాంతాలు" లేకపోవడంతో జనతనా సర్కార్ అనే ప్రత్యామ్నాయ పరిపాలన వ్యవస్థ కూలిపోయింది. నాలుగవది, అభివృద్ధి పాత్ర: రహదారులు, మొబైల్ నెట్వర్క్లు, బ్యాంకింగ్ సేవలు మావోయిస్టు,ప్రాంతాల్లోకి విస్తరించడం ద్వారా "రెడ్ కారిడార్" కేవలం ఆయుధాలతోనే కాకుండా అభివృద్ధి ద్వారా కూడా కూలిపోయింది, తిరుగుబాటుకు మద్దతుగా ఉన్న అసంతృప్తి తగ్గింది.

**- సాధించిన విజయాన్ని నిలబెట్టుకోవడం, లోపాలను ఎదుర్కోవడం**

ఈ ప్రకటనతో పాటు ఇంకా పరిష్కరించాల్సిన అంశాలను గుర్తించాలి. సుమారు 675 మంది సాయుధ మావోయిస్టులు ఇంకా చురుకుగా ఉన్నారు, వీరిలో 400కు పైగా ఛత్తీస్గఢ్ ఉన్నారు. భద్రతా దళాలపై చిన్నపాటి ఐఈడి దాడులు, పోలీసు సమాచారదారులుగా అనుమానించిన వారి హత్యలు, బస్తర్, సరండా ప్రాంతాల్లో అప్పుడప్పుడు జరిగే అంబుష్లు ఇంకా కొనసాగుతున్నాయి. ఇంకా ముఖ్యంగా, మావోయిస్టు ప్రభావం పట్టణ నెట్వర్క్లు, ఫ్రంట్ సంస్థలు, మరియు డిజిటల్ వేదికల వైపు మారుతోంది. ఇది మరింత సున్నితమైన, గుర్తించడం కష్టమైన ముప్పు.

మార్చి 31తో సాయుధ తిరుగుబాటు కార్యాచరణపరంగా ముగిసినప్పటికీ, సిద్ధాంతపరంగా పూర్తిగా అంతరించిపోలేదు.

**- తిరుగుబాటు తర్వాతి సవాలు : విజయాన్ని స్థిరపరచడం**

ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు, పరిపాలనా లోపాలను సరిచేయడం అనే రెండు స్తంభాలపై ఆధారపడిన విధానాన్ని రూపొందించనుంది. ఇవి అవసరమైనవే కానీ, ఒక్కటే సరిపోవు. మావోయిస్టు ఉద్యమం కేవలం సిద్ధాంతం వల్ల కాకుండా గిరిజనుల స్థలచలనం, అటవీ హక్కుల లేమి, పరిపాలనా లోపాలు, మరియు స్థానిక దోపిడీ వ్యవస్థల వల్ల కూడా పెరిగింది. కాబట్టి భూమి హక్కులు లేదా బాధ్యతను పరిగణించకుండా కేవలం రహదారులు నిర్మించడం భవిష్యత్తులో తిరిగి మావోయిస్టు పునరుద్ధరణకు దారి తీసే ప్రమాదం ఉంది.

ఆఫ్ఘనిస్తాన్ పునర్నిర్మాణం, శ్రీలంకలో యుద్ధానంతర ఉత్తర ప్రాంతం, కొలంబియాలో ఫార్క్ తర్వాత పరిస్థితులు చూపిస్తున్నాయి- యుద్ధం గెలవడం కంటే శాంతిని నిలబెట్టుకోవడం కష్టం. భారతదేశానికి ఇప్పుడు ఉన్న సవాలు ఏమిటంటే, భద్రతా విజయాల తర్వాత కూడా పరిపాలనా దృష్టిని నిలబెట్టుకోవడం.

**- ముందున్న పరిస్థితి**

తక్షణ కాలంలో, బస్తర్-గడ్చిరోలి, సరండా ప్రాంతాల్లో మిగిలిన మావోయిస్టులు లొంగిపోవచ్చు, విడిపోయి చిన్న గుంపులుగా మారవచ్చు. లేదా నిర్మూలించబడవచ్చు. మధ్యకాలంలో ప్రధాన సవాలు పట్టణ మావోయిస్టు వ్యవస్థ-బహిరంగ సంస్థలు, చట్టపరమైన వేదికలు, మరియు డిజిటల్ ప్రదేశాల నెట్వర్క్దీనిని ఎదుర్కోవడానికి భద్రతా వ్యవస్థకు భిన్నమైన చట్టపరమైన, గూఢచారి, కార్యాచరణ పద్ధతులు అవసరం.

భారత్ మావోయిస్టు తిరుగుబాటును శక్తి, రాజకీయ సంకల్పంతో కూల్చింది. కానీ దాన్ని శాశ్వతంగా నిలిపివేయడానికి మరింత కఠినమైన పని అవసరం- ఒకప్పుడు ఎర్ర జెండా ఆధీనంలో ఉన్న ప్రాంతాల్లో నిరంతర, న్యాయమైన పరిపాలన. ఆ పని ఏప్రిల్ 1 నుండి ప్రారంభ మయ్యింది.

# తలసేమియా రహిత తెలంగాణే మా లక్ష్యం

- సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ
- సేవే లక్ష్యం చిన్నారుల కోసం ముందుకొచ్చిన దాతలు
- ఖమ్మంలో రక్తదాన శిబిరం ప్రారంభం




ఖమ్మం, నేటి శుభోదయ ::: తలసేమియా రహిత తెలంగాణే మా లక్ష్యమని, వ్యాధి రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ బాధ్యులు పిలుపునిచ్చారు. మే 8న ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని పురస్కరించుకొని, నెల రోజుల పాటు నిర్వహించ తలపెట్టిన అవగాహన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం ఖమ్మంలోని రీతన్య ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. తలసేమియా బాధిత చిన్నారులకు ప్రాణాధారమైన రక్తాన్ని అందించేందుకు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ప్రారంభమైంది. ఈ శిబిరాన్ని సీఎస్బీ ఏసీపీ టి. మహేష్, ఏఆర్ ఏసీపీ నరసయ్య, సీసీఎస్ ఏసిపి సర్వర్, సీఎస్బీ సీఐ రాజిరెడ్డి ప్రారంభించారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల తల్లిదండ్రులు, బంధువులతో పాటు ఎస్సీ సంక్షేమ శాఖ వసతి గృహ విద్యార్థులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సీఎస్బీ ఏసీపీ టి. మహేష్ మాట్లాడుతూ తలసేమియా చిన్నారుల కోసం రక్తదాతలు ముందుకొచ్చి రక్తదానం చేయడం అభినందనీయం అన్నారు. సమాజంలో తోటి వారికి సేవ చేయాలనే సంకల్పం ప్రతి ఒక్కరిలో రావాలని కోరారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగస్వాములం కావడం ఆనందంగా ఉందని, చిన్నారులకు అవసరమైన సమయాల్లో తాము రక్తదానం చేస్తామని తెలిపారు. అనంతరం ప్రముఖ వైద్యులు డాక్టర్ డి.నారాయణ మూర్తి, సంస్థ బాధ్యులు ప్రొద్దుటూరి రవిచందర్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఏప్రిల్ 8 నుండి మే 8 వరకు తలసేమియా వ్యాధి నిర్మూలనకు, ప్రజల్లో చైతన్యం కల్పించడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది కూడా నెల రోజుల పాటు వ్యాదిపై అవగాహన కార్యక్రమాలతో పాటు చిన్నారులకు అవసరమైన వైద్య పరీక్షలు, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా వేసవి కాలంలో తలసేమియా చిన్నారులకు రక్తం దొరకడం కష్టతరమవుతోందని, ఈ ఇబ్బందులను అధిగమించేందుకు ముందస్తుగా ఈ ప్రచార కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ఈ ఏడాది 'తలసేమియా రహిత తెలంగాణ నిర్మాణం' అనే నినాదంతో గ్రామ గ్రామాన అవగాహన కల్పిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. సీఎస్బీ ఏసీపీ టి. మహేష్, సీఎస్బీ సీఐ రాజిరెడ్డి లు తలసేమియా చిన్నారుల వైద్య సహాయం కోసం చెరో రూ.10 వేలు ఆర్థిక సహాయం సంస్థకు అందజేశారు.

## దిశాకమిటీ జిల్లాస్థాయి సమా వేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె




అశ్వరావుపేట ఏప్రిల్ 8 (నేటి శుభోదయ):భద్రాద్రి కొత్తగూడెం అశ్వరావుపేట నియోజకవర్గం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధ వారంజిల్లా స్థాయి దిశాకమిటీ స మావేశం జరిగింది ఈ సమావేశాని కి జిల్లా దిశాకమిటీ అధ్యక్షులు ఉ మ్మడి ఖమ్మం పార్లమెంట్ సభ్య లు రామసహాయం రఘురాం రెడ్డి అధ్యక్షత వహించారు కేంద్ర ప్రభు త్వం ప్రవేశపెట్టిన పథకాల అమ లు విధానం వాటి ప్రగతి పై సమగ్ర సమీక్ష నిర్వహించారు ఈ సమావే శంలో ఎమ్మెల్యేజారెఆదినారాయ ణ పాల్గొన్నారు ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలు అభివృ ద్ధి అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అమలవుతున్న కేంద్ర పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారు లకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు అలాగే నియోజకవ ర్గంలో రహదారులు తాగునీరు గృ హనిర్మాణం, విద్య ,వైద్య సదుపా యాల అభివృద్ధి పై ప్రత్యేకంగా దృ ష్టి పెట్టాలని అధికారులను కోరారు ఏజెన్సీ గ్రామాలలో పోడు భూము ల సమస్యలు విద్యుత్ సమస్యల పరిష్కారం ఆరోగ్యం తదితర అం శాలను ప్రస్తావించారు ప్రజలకు ఉ పయోగపడే ప్రతి పథకం పారదర్శ కంగావేగంగాఅమలుచేసేందుకు అ ధికారులనుసహకరించాలనికోరరు

## బండారు మహేష్ ను పరామ ర్శించినకాంగ్రెస్ పార్టీనాయకులు



అశ్వరావుపేట ఏప్రిల్ 8 (నేటి శుభోదయ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం గత కొన్ని రోజులుగా గుండె సమం దిత వ్యాధితో బాధపడుతు ఆసు పత్రిలో చికిత్స పొంది ప్రస్తుత తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటు న్న క్రమంలో అశ్వరావుపేట మండ లం తిరుమలకుంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జుజ్జురి దు ర్గారావు తిరుమలకుంట సర్పంచ్ కోర్స రాజేష్ ఉప సర్పంచ్ పాను గంటి శ్రీనుబొడ్డు సత్తిబాబు గడ్డం యేసు లు బుధవారం మహేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు వైద్యుల సూచనలు జాగ్రత్తలు త ప్ప కుండ పాటించాలి అని త్వరగా కోలుకుని తిరిగి మళ్ళీ ప్రజాక్షేత్రం లోకి రావాలని ఆకాంక్షిశీచ్చారు. త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థించారు.

# ఖమ్మం రూరల్ కేజీబీవీ పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన

**రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ సభ్యులు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో పర్యటిస్తున్న తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఖమ్మం రూరల్ కేజీబీవి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థినులతో విడివిడిగా మాట్లాడి, వారికి అందుతున్న సౌకర్యాలు, విద్యా స్థాయి, వారి సమస్యల గురించి తెలుసుకున్నారు. పిల్లలకు బాలల హక్కులు, రక్షణ చట్టాలపై అవగాహన కల్పిస్తూ, వారి పరిజ్ఞానాన్ని కూడా పరిశీలించారు.తరగతి గదులు, వసతి గృహాన్ని సందర్శించిన కమిషన్ సభ్యులు, విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

**- 'చిన్నారి' కార్యక్రమంపై ప్రశంసలు**

స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా శక్తి కేంద్రాలు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వారా అమలు చేస్తున్న 'చిన్నారి' కార్యక్రమంపై కమిషన్ సభ్యులు వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాలలు, కళాశాలల్లోని బాలికలకు లైంగిక దుర్వినియోగాలపై అవగాహన కల్పించడం, రక్షణ చర్యలను తెలియజేయడం వంటి చర్యలను అభినందించారు.ఈ వినూత్న కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నందుకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అడిషనల్ కలెక్టర్ కుమారి శ్రీజ జిల్లా యంత్రాంగాన్ని కమిషన్ సభ్యులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ సభ్యులు చందన, సరిత, జిల్లా సంక్షేమ అధికారిని వేల్పుల విజేత, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రామరావు , జిల్లా విద్యా శాఖ అధికారి చైతన్య జైని, జిల్లా బాలల సంరక్షణ అధికారి విష్ణు వందన, జిల్లా హబ్ కోఆర్డినేటర్ సమ్రీన్, రఘునాథపాలెం ఎంపిడిఓ ఆషిక్ కుమార్, ఖమ్మం అర్బన్ సిడిపిఓ వీరభద్రమ్మ, ఖమ్మం రూరల్ సిడిపిఓ కమల ప్రియా, జిసిడిఓ రూబీ తదితరులు పాల్గొన్నారు.తదుపరి కమిషన్ సభ్యులు ఎన్ ఎస్ పి గెస్ట్ హౌస్లో ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

# రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే

- ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- ఏప్రిల్ 19న ఖమ్మంలో మినీ ప్లీనరి
- హాజరుకానున్న తన్నీరు హరీష్ రావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాసంలో బుధవారం జరిగింది.ఈ సమావేశంలో పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ దాటికి తట్టుకోలేక అధికార పార్టీ సస్పెండ్ చేసే స్థాయికి దిగజారిందని ఏద్దేవా చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన 6గ్యారంటీలు హామీలు నెరవేర్చలేక బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులను తమ పనులుగా చూపించుకుంటూ ప్రజలను మభ్య పెడుతున్నారు.గత ఎన్నికల్లో వ్యక్తిత్వ హననం చేసి రెండు మూడు రోజులు ముందుగా వచ్చి అధికారం లోకి వచ్చారు.కేసీఆర్ మీద నా మీద చెడు ప్రచారం చేసి పబ్బం గడుపుకున్నారు నిజం నవాబ్ కాలంలో ఖాసీం రిజ్వి లాగా పాలించారు అన్నారు.ఇప్పుడు వెలుగుమట్లను గాజాగా చేశారని దుయ్యబట్టారు. మట్టి గుట్టలు అమ్ముకున్నాడని ఎన్నో నిందలు వేశారు మరి ఇప్పటి వరకు ఏమి నిరూపించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత గుట్టలన్ని మాయం అయ్యాయి దానికి ఏమి సమాధానం చెపుతారు అని డిమాండ్ చేసారు. మన రాష్ట్రంలో చేసింది ఏమి లేదు కేరళ వెళ్ళి నేను మీకు అండగా ఉంటా అన్న రేవంత్ రెడ్డికి కేరళ సీఎం పినరయి విజయన్ గట్టి బుద్ధి చెప్పారు. మన ఖమ్మం వెలుగుమట్ల ఇళ్ళు కూల్చడం దారుణం అని విజయన్ ట్విట్టర్ లో కూడా పోస్ట్ చేశారు.1/70 లో ఉన్న భూములు కూడా మంత్రులు ఎలా కొనుకొన్నారు.హైదరాబాద్ చుట్టూ భూములు ఆక్రమించుకుంటూ పేదలను పెద్దవారిని ఎవరిని వదలకుండా రౌడీలతో బెదిరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర ఏళ్ళు అయింది వచ్చి ఒరగబెట్టింది ఏమి ప్రజలకు అర్ధం అయింది. వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే అని కార్యకర్తలకు దైర్యం చెప్పారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జే సి కృష్ణ, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, టేకులపల్లి మాజీ సొసైటీ అధ్యక్షుడు బీరెడ్డి నాగచంద్రారెడ్డి, కార్పొరేటర్ మక్బుల్,దండా జ్యోతిరెడ్డి,పల్లా రోజ్లీనా,కూరాకుల వలరాజు,బుర్రి వెంకటేశ్వర్లు, మాటేటి నాగేశ్వరరావు, శీలంశెట్టి వీరభద్రం,మండల అధ్యక్షుడు వీరు నాయక్,మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిన్ని కోటేశ్వరరావు, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి,పోట్ల శ్రీకాంత్,సిరిపురపు సుదర్శన్,ఎర్రా అప్పారావు,కోప్పర నరసింహారావు,వల్లభనేని రామారావు,నగర మైనారిటీ అధ్యక్షుడు షంసుద్దీన్, ఎస్ టి సెల్ అధ్యక్షుడు సురేష్,ప్రచార కార్యదర్శి షకీనా,సర్పంచ్ కొంటెముక్కల వెంకటేశ్వర్లు, పెంట్యా,మూర్తి,మాటేటి కిరణ్,ధనలక్ష్మి, మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపిటిసిలు నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కేరళ ప్రజలను చూసి చాలా నేర్చుకోవాలి

- అక్కడ ఎన్నికల ఖర్చు చాలా తక్కువ
- కేరళ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలి
- యు డి ఎఫ్ విజయం ఖాయం
- ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ బాజీ బాబా

ఖమ్మం, నేటి శుభోదయ ::: కేరళ అసెంబ్లీ ఎన్నికలలో యు.డి.ఎఫ్ కూటమి విజయం సాధిస్తుందని, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ బాజీ బాబా పేర్కొన్నారు. కేరళ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల నియోజకవర్గాలలో ప్రచారాన్ని నిర్వహించారు.

ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు అడ్వకేట్ మహమ్మద్ షకీల్, రాష్ట్ర కమిటీ నాయకులు కేరళ ప్రచారంలో జాతీయ కమిటీ పిలుపుమేరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇండియన్ యూనియన్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా మాట్లాడుతూ కేరళ ఎన్నికలు అక్కడి ప్రజల విధానాలు అక్కడి ప్రజల ఆచారాలు చాలా నేర్చుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మలప్పురం ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి, కేరళ శాసనసభాపక్ష ఉప నేత కునాల్ కుట్టి నీ ఆయన స్వగృహం మలపురంలో కలిసి తెలంగాణ రాష్ట్రంలో ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ బలోపేతం మరియు పార్టీ కార్యక్రమాలను వివరించారు. అనంతరం ఆయనతో కలిసి తెలంగాణ నేతలు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.అక్కడ ప్రచారానికి అతి తక్కువ ఖర్చుతో వారు ప్రచారం చేసుకుంటున్నారని, ఎన్నికలలో ఏ ఒక్కరికి కూడా ఒక రూపాయి ఓటు కొనుగోలు చేయటం గాని లేదా డబ్బులు ఇవ్వడం కానీ మద్యాన్ని పంచటం గాని, విపరీతమైన ఫ్లెక్సీలు కానీ ప్రచార ఆర్భాటం గాని ఏవి కేరళ ప్రజల సంస్కృతిలో కనపడలేదని ఆయన అన్నారు.ఎన్నికలలో ఇలాంటి సంస్కృతి చూసి మనం కూడా నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. విద్యాభివృద్ధిలో దేశంలోనే ముందున్న కేరళ రాష్ట్రం అక్కడ ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడంలో కూడా మంచి పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. కేవలం అక్కడ విద్యావంతులుగా యువత, ప్రజలు ఉండటం వల్లనే ఎన్నికలు సజావుగా జరుగుతూ అతి తక్కువ ఖర్చుతో హంగు ఆర్భాటం లేకుండా జరుగుతున్నాయని, అక్కడి ప్రజలలో, యువతలో చైతన్యమే దీనికి కారణమని ఆయన అన్నారు.కేరళలో ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ 25 అసెంబ్లీ స్థానాలలో పోటీ చేస్తుందని,కాంగ్రెస్ పార్టీ తో తమ పార్టీకి స్వాతంత్రం వచ్చిన నాటి నుండే పొత్తు లో తన పార్టీ ప్రయాణం చేస్తుందని, కేరళలో తమ పార్టీ అతిపెద్ద పార్టీ అని ఆయన వివరించారు.ప్రస్తుతం ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ 25 స్థానాలలో ఎమ్మెల్యే అభ్యర్థులను బరిలో నిలిపిందని, యువతకు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే అభ్యర్థులుగా అవకాశం కల్పించిన పార్టీ ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ అన్నారు. ముస్లిం స్టూడెంట్ ఫెడరేషన్ ఎం ఎస్ ఎఫ్, ముస్లిం యూత్ ఫెడరేషన్ ఎం వైఎఫ్ , మహిళా నేతలకు పెద్ద ఎత్తున అసెంబ్లీ అభ్యర్థులుగా పార్టీ ప్రకటించిందని ఆయన అన్నారు.

**- యుడిఎఫ్ విజయం ఖాయం**

కేరళ అసెంబ్లీ ఎన్నికలలో యూడిఎఫ్ కూటమి పెద్ద ఎత్తున విజయం సాధించబోతుందని ఆయన అన్నారు, తమ పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్యే అభ్యర్థులుగా నిలబడిన నియోజకవర్గాలు అయిన కోజికోడ్, వయనాడ్, కన్నూర్ , కసరాగోడ్ , కొల్లం, మలపురం, కొట్టాయం, పెరంబ్రా, మంజీరీ, మంకడా, వెంగరా, పొన్నానీ, నియోజకవర్గాలలో ప్రచారంలో పాల్గొన్నామని, అక్కడ ప్రజలలో మంచి స్పందన ఉందని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆయన అన్నారు, అతి తక్కువ ఖర్చుతో ఎన్నికల నిర్వహణ అక్కడ ప్రజాప్రతినిధుల ప్రచార శైలి చాలా భిన్నంగా ఉందని, అక్కడ ఎన్నికల ప్రచార నియమావళి అదేవిధంగా అక్కడి పద్ధతులు ఇక్కడ రాష్ట్రంలో కూడా అదే విధంగా జరిగితే ఎన్నికలలో ఖర్చు చాలా తగ్గుతుందని, ఓటు కొనుగోలు జరగదని, మద్యం పంపకాలు లాంటివి కేరళలో ఎక్కడ లేవని, అక్కడ ప్రజలు నిజాయితీగా ఓటును వినియోగించుకునే స్థితిలో ఉన్నారని, నిజంగా కేరళ రాష్ట్రాన్ని కేరళ ప్రజలను ఆదర్శవంతంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికలలో పెద్ద ఎత్తున విజయంతో యుడిఎఫ్ కూటమి విజయం ఖాయమని ఆయన అన్నారు.

# సీతమ్మ ఎగ్జిట్ తో యామీ గౌతమ్ సీన్లోకి!



బాలీవుడ్ డైరెక్టర్ ఆనంద్ ఎల్ . రాయ్ ధనుష్, కృతి సనన్ జంటగా 'తేరే ఇష్క్ మే' చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇదొక రొమాంటిక్ లవ్ స్టోరీ. ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. - ఆత్రాంగిరే - తర్వాత ధనుష్ తో ఆనంద్ తెరక్కిస్తోన్న మరో చిత్రం కావడంతో? ఈరేంజ్ బజ్ క్రియేట్ అవుతోంది. - గుడ్ లక్ జెర్రీ -, -% రక్షాబంధన్ - లాంటి సినిమాల వైఫల్యం తర్వాత ఆనంద్ ఎల్ . రాయ్ నుంచి రిలీజ్ అవుతోన్న చిత్రమిది. దీంతో ఈ సినిమాతో ఎలాగైనా కంబ్యాక్ అవ్వాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకు తగ్గట్టే మార్కెట్లో బజ్ నెలకొంది. కాగా ఈ సినిమా సెట్స్ ఉండగానే ఆనంద్ మరో ప్రాజెక్ట్ కూడా సెట్ చేస్తున్నారు. - నయి నవేలీ - అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు బాలీవుడ్ మీడియాలో జోరుగా చర్చ సాగుతోంది. భారతీయ జానపద కథలతో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన హారర్ కామెడీ కథగా తెలుస్తోంది. ఇందులో హీరోయిన్ గా కృతిసనన్ ఎంపికైంది. తేరే ఇష్క్ మే%-%లో కృతి పెర్ఫార్మెన్స్ చూసి మరోసారి హీరోయిన్ ఛాన్స్ తనకే ఇచ్చాడు ఆనంద్. అయితే ఇప్పుడా ప్రాజెక్ట్ నుంచి కృతిసనన్ అనూహ్యంగా తప్పుకుంది. ఆమె ఎందుకు ఎగ్జిట్ అయిందన్నది తెలియదు గానీ ..మరో ఆలోచన లేకుండా రాయ్ అదే పాత్రకు యామీ గౌతమ్ ని ఎంపిక చేసారు. కృతి కంటే ఇప్పుడా పాత్రకు యామీ పర్ఫెక్ట్ గా సూటవుతుందని చిత్ర వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దీంతో కృతిసనన్-ఆనంద్ ఎల్ రాయ్ మధ్య క్రియేటివ్ డిఫరెన్సెస్ ఏవైనా తలెత్తాయా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మరి అసలు కారణం ఏంటి? అన్నది తెలియాలి. ఈ ఏడాది చివరి నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టాలని రాయ్ టీమ్ ప్లాన్ చేస్తోంది. ఇంతలోనే కృతి సనన్ తప్పుకోవడం..ఆమె స్థానంలోకి యామీ గౌతమ్ రావడం అంతా వేగంగా జరిగిపోయాయి. ప్రస్తుతం యామీ సక్సెస్ పరంగా మంచి స్వింగ్ లో ఉంది. %-%ఆర్టికల్ 370%-, -%ఓఎమ్ జీ 2%-% లాంటి శక్తివంతమైన కథలతో ప్రేక్షకుల్ని అలరిం చింది. త్వరలో - హక్ - అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇంతలోనే ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వంలో నటించే అరుదైన అవకాశం ఒడిసి పట్టుకుంది.

# పూరీ 'స్లమ్ డాగ్'.. రిలీజ్ కు ఇబ్బందులు తప్పవా?




స్టార్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రం ప్రస్తుతం టాలీవుడ్ లో చర్చనీయాంశంగా మారింది. కోలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ సేతుపతి హీరోగా నటిస్తున్న ఆ సినిమాలో సంయుక్త మీనన్ హీరోయిన్ గా కనిపించనున్నారు. కీలక పాత్రల్లో టబు, దునియా విజయ్ కుమార్ నటిస్తున్నారు. రీసెంట్ గా ఆ మూవీకి స్లమ్ డాగ్ 33 టెంపుల్ రోడ్ అనే టైటిల్ ను ఫిక్స్ చేసిన విషయం తెలిసిందే. జనవరిలో విజయ్ సేతుపతి పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ టైటిల్ ను రివీల్ చేస్తూ.. విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై ఆసక్తి పెంచింది. పోస్టర్ లో ఆయన బిచ్చగాడి గెటప్ లో కనిపిస్తూ.. చేతిలో రక్తంతో తడిసిన కత్తి పట్టుకుని పవర్ ఫుల్ లుక్ లో మెప్పించారు. చుట్టూ చెల్లాచెదురుగా పడి ఉన్న డబ్బు కట్టలు కథలోని ఇంటెన్సిటీ సూచిస్తున్నాయి. సినిమాను పూరీ కనెక్ట్స్ బ్యానర్ పై పూరీ జగన్నాథ్ తో కలిసి చార్మీ కౌర్ నిర్మిస్తున్నారు. జేబీ మోషన్ పిక్చర్స్ తరఫున జేబీ నారాయణరావు నిర్మాణంలో భాగమయ్యారు. సంగీతాన్ని హర్షవర్ధన్ రామేశ్వర్ అందిస్తున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో చిత్రాన్ని విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. ప్రత్యేకంగా చెప్పాల్సిన విషయం ఏమిటంటే.. షూటింగ్ ను కేవలం ఐదు నెలల్లో పూర్తి చేశారు. అయితే సినిమా విడుదలకు ముందు కొన్ని ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందనే వార్తలు



వినిపిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం పూరీ జగన్నాథ్ దర్శకత్వం వహించిన గత చిత్రం లైగర్ చుట్టూ ఉన్న ఆర్థిక వివాదాలే. ఆ సినిమా వల్ల కొంతమంది డిస్ట్రిబ్యూటర్లకు నష్టాలు వచ్చాయని, వారికి చెల్లించాల్సిన బకాయిలు ఇంకా పెండింగ్ లో ఉన్నాయని టాక్ ఉంది. ఇక తర్వాత వచ్చిన డబుల్ ఐస్మార్ట్ సినిమా సమయంలో, బకాయిల్లో కొంత మొత్తం చెల్లించి, మిగిలిన దాన్ని సినిమా విడుదల తర్వాత చెల్లిస్తానని పూరీ మాటిచ్చారని సమాచారం. అయితే ఆ హామీ పూర్తిగా నిలబెట్టుకోలేదని ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది. దీంతో కొందరు పంపిణీదారులు బకాయిలు క్లియర్ అయ్యేవరకు పూరీ జగన్నాథ్ సినిమాలు రిలీజ్ చేయనివ్వకూడదని వారు నిర్ణయించుకున్నారనే టాక్ వినిపిస్తోంది. ఇదే కారణంగా గతంలో విడుదలకు సిద్ధమైన పోకిరి రీ రిలీజ్ నిలిచిపోయిందని సమాచారం. ఇలాంటి పరిస్థితుల్లో స్లమ్ డాగ్ సినిమా విడుదల సమయంలో ఏం జరుగతుందోన్న ప్రశ్న ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. సినిమా షూటింగ్ పూర్తి అయినప్పటికీ, ఫైనాన్షియల్ క్లియరెన్స్ లేకపోతే రిలీజ్ ఆలస్యమయ్యే అవకాశాలు ఉన్నాయని టాక్. ఏదేమైనా కంటెంట్ పరంగా ఆసక్తి రేకెత్తిస్తున్న ఆ సినిమా,, విడుదల సమయంలో ఆర్థిక సమస్యలను ఎలా అధిగమిస్తుందన్నది చూడాల్సి ఉంది. ప్రేక్షకులు మాత్రం విజయ్ సేతుపతి- పూరీ జగన్నాథ్ కాంబినేషన్ పై మంచి అంచనాలు పెట్టుకున్నారు.



# చీరకట్టుతో చెమటలు పట్టిస్తున్న బేబమ్మ.. ఇంత సోయగాన్ని ఎలా మిస్ అయ్యాం?

కన్నడ బ్యూటీగా పేరు సొంతం చేసుకున్న కృతి శెట్టి తొలిసారి.. డైరెక్టర్ సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు సన దర్శకుడిగా మారి తొలి ప్రయత్నంలో చేసిన 'ఉప్పెన' సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఈ సినిమాలో బేబమ్మ పాత్రలో నటించి తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది కృతి శెట్టి. మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ హీరోగా, కృతి శెట్టి హీరోయిన్గా వచ్చిన ఈ సినిమా అతి తక్కువ సమయంలోనే 100కోట్ల క్లబ్లో చేరి సంచలనం సృష్టించింది. ఇద్దరికీ ఇది తొలి చిత్రమైనా.. తమ నటనతో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకున్నారు. ఈ సినిమా తర్వాత నానితో శ్యామ్ సింగరాయ్, నాగచైతన్యతో బంగార్రాజు వంటి చిత్రాలు చేసి హ్యాట్రిక్ సొంతం చేసుకుంది. ఇండస్ట్రీలోకి వచ్చిన మొదట్లోనే హ్యాట్రిక్ అందుకున్న హీరోయిన్గా కూడా రికార్డు సృష్టించింది కృతి శెట్టి. ఆ తర్వాత పలు సినిమాలలో అవకాశాలు లభించాయి. కానీ వాటిని సద్వినియోగం చేసుకోవడంలో విఫలమయింది. అందులో భాగంగానే వరుస పరాజయాలు తలుపు తట్టడంతో కొంతకాలం ఇండస్ట్రీకి కూడా దూరమైంది ఇప్పుడిప్పుడే మళ్లీ తనను తాను కం బ్యాక్ చేసుకోవాలని చూస్తున్న కృతి శెట్టి.. ఇటు సోషల్ మీడియాలో గ్లామర్ ఫోటోలతో ప్రేక్షకులను అలరిస్తోంది. మొదట్లో పద్ధతిగా కనిపించి, ఆ తర్వాత గ్లామర్ డోస్ పెంచిన ఈమె తన అందాలను హైలెట్ చేస్తూ ఫోటోలకు ఫోజులిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈసారి ఏకంగా చీరకట్టుతోనే చూసే ఆడియన్స్ కు చెమటలు పట్టించేసింది కృతి శెట్టి. తాజాగా ఇన్స్టాగ్రామ్ వేదికగా షేర్ చేసిన ఈ ఫోటోలు చూసి అభిమానులు ఇన్ని రోజులు ఇంత అందాన్ని ఎలా మిస్ అయ్యాం అంటూ కామెంట్లు చేస్తున్నారు. శారీ విషయానికి వస్తే.. ఎంబ్రాయిడరీ నెట్టెడ్ లైట్ ఆరెంజ్ కలర్ తో డిజైన్ చేసిన చీరను కట్టుకొని , అందుకు కాంబినేషన్లో స్లీవ్ లెస్ బ్లౌజ్ ధరించింది. ఫ్రంట్ డీప్ వీ నెక్ తో డిజైన్ చేసిన బ్లౌజ్ లో తన ఎద అందాలను హైలెట్ చేస్తూ ఫోటోలకు ఫోజులిచ్చింది. ముఖ్యంగా జుట్టును వదులుగా వదిలేసి సింపుల్ జువెలరీ తో తన మేకోవర్ ను ఫినిష్ చేసింది. ఇందులో నడుము, ఎద అందాలను హైలెట్ చేస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చిన తీరు, అటు ఫేస్ ఎక్స్ప్రెషన్స్ కి కుర్రకారు ఫిదా అయిపోతున్నారు. పైగా ఈ ఫోటోలకు దేశి గర్ల్ వైబ్స్ అంటూ క్యాప్షన్ కూడా జోడించింది. ముఖ్యంగా ఈమె అందాలను చూసి ఏఐ జనరేటర్ లాగా ఉంది అని



కామెంట్లు చేస్తుంటే.. మరికొంతమంది లవ్, ఫైర్, స్మైల్ ఎమోజీలను షేర్ చేస్తున్నారు. ఇంకొంతమంది నువ్వే నా జాన్ అని కామెంట్లు పెడుతున్నారు. ఇలా ఎవరికి వారు తమ ప్రేమను ఒలకబోస్తూ కృతి శెట్టి ఫోటోలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కృతి శెట్టి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఈ ముద్దుగుమ్మ సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం తమిళంలో ఒక సినిమాలో నటిస్తోంది.





# విద్యార్ధులకు సమంత విలువైన సలహా!

చదువు పేరుతో పిల్లలపై పాఠశాలలు, కళాశాలల ఒత్తిడి ఎక్కువవుతోందన్నది వాస్తవం. ర్యాంకుల కోసం బట్టి పట్టించే తీరు మారాలని ప్రభుత్వాలు హెచ్చరిస్తున్నా? అవి అక్కడికే పరిమితమవుతున్నాయి. ఇళ్ల వద్ద తల్లిదండ్రులు కూడా ఒత్తిడి తెస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో? పలు సూచనలు సలహాలు సైతం ప్రభుత్వాలు జారీ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా నటి సమంత ఈ అంశంపై మాట్లాడింది. జీవితానికి మంచి మార్కులు, గ్రేడులే ముఖ్యం కావని మానవతా విలువలు కూడా అంతే అవసరమన్నారు. చదువుతో పాటు మంచి విలువలు ఉండేలా పిల్లలకు అన్ని రకాల విద్యలు నేర్పించాలన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. సమయం దొరకడం లేదని ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని విద్యార్ధులకు సూచించారు. తాను విద్యార్థిగా ఉండి చాలా కాలమైందని.. కానీ ప్రస్తుతం విద్యార్ధుల పడుతోన్న బాధలు, ఇబ్బందుల గురించి పత్రికల్లో , సోషల్ మీడియాలో వస్తోన్న వార్తలు చూస్తుంటే గుండె తరుక్కు పోతుందన్నారు. పిల్లలు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారనిపిస్తుందన్నారు. తాను స్కూల్ చదువుకుంటోన్న రోజుల్లో అలాంటివి ఏవీ లేవనిస్నేహం, దయ, సానుభూతి, ఇతరుల పట్ల గౌరవం వంటి లక్షణాలే తనకు జీవితంలో ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. మంచి మనిషిగా ఎలా ఉండాలో పాఠశాల నేర్పిస్తుందన్నారు. అప్పుడు నేర్చుకున్నవే జీవితంలో ఎలా ముందుకు వెళ్లాలో సహకరిస్తాయంది. జీవితంలో ఎలాంటి పరిస్థితులు ఎదరైనా నిలబడే ధైర్యాన్ని కూడా పాఠశాల దశ నుంచే పిల్లలు అలవాటు చేసుకోవాలన్నారు. ఇలాంటి అంశాలతో కూడిన పాఠ్యాంశాలను జోడిస్తే బాగుంటుందన్నారు. 2023 లో దేశంలో విద్యార్ధుల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. మహారాష్ట్రలో అత్యధికంగా కేసులు నమోదయ్యాయని గుర్తు చేసారు. సమంత సామాజిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా ఉంటారన్న సంగతి తెలిసిందే. సొంతంగా చారిటీలను కూడా నిర్వహిస్తున్నారు. అనాథశ్రమాలు, పిల్లలను చదివించడం వంటి కార్యక్రమాలు చేస్తున్నారు.ప్రస్తుతం సమంత నటిగా సినిమాలు చేయని సంగతి తెలిసిందే. బాలీవుడ్ లో వెబ్ సిరీస్ లకు పని చేస్తోంది. కొత్త సినిమాలకు సంబంధించి అప్ డేట్స్ త్వరలో వచ్చే అవకాశం ఉంది.

# గ్లామర్ క్వీన్ శోభితడ ఎల్ కవర్పై కొత్త స్టైల్తో సందడి!









గ్లోబల్ బ్యూటీ శోభిత ధూళిపాళ్ల మరోసారి ఇంటర్నేషనల్ ఫ్యాషన్ వేదికపై తన ముద్ర వేసింది. ప్రతిష్టాత్మకమైన 'ఎల్' (జులాజు) మ్యాగజైన్ 'ది ఆర్ట్ ఇష్యూ' కోసం కవర్ స్టార్గా మారి అందరి దృష్టిని ఆకర్షించింది. తనదైన స్టైల్, గ్రేస్ మరియు అదిరిపోయే యాటిట్యూడ్తో శోభిత చేసిన ఈ ఫోటోషూట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కేవలం గ్లామర్ మాత్రమే కాకుండా, తన ఆలోచనలతో కూడా మెప్పిస్తున్న ఈ బ్యూటీ గురించి మరిన్ని విశేషాలు ఇప్పుడు చూద్దాం. మ్యాగజైన్ కవర్పై మెరుపులు: ఫ్యాషన్ ప్రపంచంలో ఎల్ మ్యాగజైన్ కవర్పై కనిపించడం అంటే సామాన్యమైన విషయం కాదు. శోభిత ధూళిపాళ్ల తన అద్భుతమైన పర్సనాలిటీతో ఆ అవకాశాన్ని దక్కించుకుంది. ఈ షూట్‌లో ఆమె ధరించిన అవుట్‌ఫిట్స్, ఆమె ఇచ్చిన పోజులు చాలా ఆర్టిస్టిక్‌గా ఉన్నాయి. కేవలం నటనతోనే కాకుండా, ఫ్యాషన్ సెన్స్‌తో కూడా శోభిత తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకుందని ఈ కవర్ పేజీ చూస్తే అర్థమవుతోంది. ఆమె కళ్లలో ఉన్న తీక్షణత, ధరించిన హై-స్లిట్ డ్రెస్ ఫ్యాషన్ ప్రియులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. ూాశ్రీంశీ =ఘుఐ - ఆ హీరోయిన్ దృష్టిలో తమ్ముడే అత్యుత్తమ నటుడు! నటనలో తనదైన ముద్ర: శోభిత కేవలం గ్లామర్ డాల్‌గా మిగిలిపోవడానికి ఇష్టపడదు. ఆమె ఎంచుకునే పాత్రలు చాలా లోతుగా, ఆలోచింపజేసేలా ఉంటాయి. "మహిళలు విభిన్నమైన మనస్తత్వాలను కలిగి ఉన్నప్పుడే వారు చాలా ఆసక్తికరంగా కనిపిస్తారు" అని ఆమె ఈ ఇంటర్వ్యూలో తెలిపింది.అంటే కేవలం తెరపై కనిపించడం కోసమే కాకుండా, పాత్రలో లీనమై నటించడం తన నైజమని ఆమె చెప్పుకొచ్చింది. 'మేడ్ ఇన్ హెవెన్', 'గూఢచారి', 'మేజర్' వంటి చిత్రాలు ఆమె నటనలోని వైవిధ్యాన్ని ఇప్పటికే చాటిచెప్పాయి. ఈ షూట్ థీమ్ 'ఆర్ట్' కావడంతో, శోభిత తనలోని కళాత్మక కోణాన్ని ఆవిష్కరించింది. తన జీవితంలో క్యూరియాసిటీ అనేది తనను ముందుకు నడిపించే దారి అని ఆమె తెలిపింది. సినిమా అయినా, ఫ్యాషన్ అయినా అందులో కొత్తదనాన్ని వెతకడం ఆమెకు అలవాటు. ఫ్యాషన్ అనేది కేవలం బట్టలు వేసుకోవడం మాత్రమే కాదని, అది ఒక రకమైన భావ వ్యక్తీకరణ అని ఆమె నమ్ముతుంది. అందుకే ఆమె ఫోటోషూట్‌లు ఎప్పుడూ రొటీన్‌కు భిన్నంగా, చాలా స్పెషల్‌గా ఉంటాయి. సోషల్ మీడియాలో వైరల్ ఫోటోలు: శోభిత ఈ ఫోటోలను షేర్ చేసిన కొద్దిసేపటికే అభిమానుల నుంచి భారీ స్పందన లభించింది. ఇక ముఖ్యంగా అక్కినేని నాగచైతన్యతో పెళ్లి తర్వాత ఆమెకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ కోసం నెటిజన్లు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఇలాంటి పవర్‌ఫుల్ ఫోటోషూట్‌తో రావడం ఆమె ఫ్యాన్స్‌కు ఫుల్ ట్రీట్ అని చెప్పాలి. కేవలం మన దేశంలోనే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో శోభిత క్రేజ్ పెరుగుతోందనడానికి ఈ ఎల్ మ్యాగజైన్ కవర్ ఒక నిదర్శనం.